

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-3-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 40 పేజీలు: 12 వెల: 6.50



వచ్చే యేడాది చివరికి సముద్రయాన్: కేంద్రమంత్రి 5లో

ఇసుక కుంభకోణంలో లాలూ సన్నిహితుడి అరెస్టు


# 14 లేదా 15న ఎన్నికల షెడ్యూలు!

## ఇసి కాశ్మీర్ పర్యటన పూర్తికాగానే ప్రకటించే అవకాశం

**న్యూఢిల్లీ, మార్చి 10:** లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ ఈనెల 14,15 తేదీల్లో రావచ్చున్న అంచనాలుపెరిగిపోయాయి. ప్రస్తుతం సిఇసి బృందం కేంద్రపాలితప్రాంతంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో పర్యటిస్తోంది. ఈనెల 11నుంచి మూడు రోజులు పర్యటిస్తున్న తర్వాత అక్కడ ఎన్నికలకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయా తదితర అంశాలను ఎన్నికలసంఘం పరిశీలిస్తుంది. ఈపరిశీలన పూర్తి అయిన వెంటనే 14, లేదా 15న సార్వత్రిక ఎన్నికల షెడ్యూలును విడుదలచేస్తుందని తెలుస్తోంది. సుప్రీం ఆదేశాలతో జమ్ముకాశ్మీర్‌లో ఈ ఏడాది సెప్టెంబరులోగా ఎన్నికలు నిర్వహించాలంటూ 370వ అధికరణం రద్దు సమర్ధన సందర్భంగా ఆదేశించింది. అక్కడ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పరిస్థితులు అనువుగా ఉన్నాయా లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సాధ్యమవుతుందా అన్న అంశాలను పరిశీలించాలని ఇసి ప్యానెల్‌ను కేంద్రం కోరింది. ఈమేరకు జమ్ముకాశ్మీర్ వెళ్లే ఇసి పరిశీలన పూర్తయిన వెంటనే ఎన్నికల తేదీలను ప్రకటిస్తుందని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. మరోపక్క సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు రద్దుచేసిన ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారాన్ని భరాతీయ స్టేట్‌బ్యాంకు అందించేంతవరకూ ఎన్నికలషెడ్యూలు విడుదల చేయవద్దంటూ 79 మంది మాజీ ప్రభుత్వ అధికారులు ఎన్నికల సంఘానికి విజ్ఞప్తిచేసారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈసమాచారం క్రోడీకరించలేమంటూ ఎస్‌బిఐ చేస్తున్న వాదనను చూస్తే బాండ్లద్వారా క్విడ్‌ప్రోకోకు పాల్పడుతున్నదన్న విమర్శలనుంచి ప్రభుత్వాన్ని రక్షించేందుకే ఎస్‌బిఐ తాపత్రయ పడుతోందని కాన్‌స్టిట్యూషనల్ కండక్ట్‌గ్రూప్ పేరిట సిఇసికి లేఖరాసారు. ఇదిలా ఉంటే కేంద్ర ఎన్నికల సంఘంలోప్రస్తుతం సిఇసి రాజీవ్‌కుమార్ మినహా మరెవ్వరూ లేరు. దీనితో భర్తీచేయాల్సిన ఇద్దరు కమిషనర్ పోస్టులను భర్తీచేసేందుకు కేంద్రం కసరత్తులుచేస్తోంది. ఈ వారంలోనే ఎంపిక కమిటీ సమావేశం అవుతుందని తెలుస్తోంది. మార్చి 15లోగా ఇద్దరు కమిషనర్లను నియమించేందుకు కమిటీ భేటీ అవుతోంది. ప్రధానిమోడీ అధ్యక్షతన ఉన్న సెలక్షన్ కమిటీ ఈలోపే సమావేశం అయి పేర్లను ఖరారుచేస్తారని అంచనా.






బాపట్లజిల్లా మేదరమెట్లలో ఆదివారం 'సిద్ధం' బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, హాజరైన అసంఖ్యాక జనసందోహం

# ప్రజలు మెచ్చిన పాలనకు మళ్లీ 'సిద్ధం'

**ఒంగోలు, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు మెచ్చిన పాలన అందించేందుకు 'జగన్ అనే నేను సిద్ధం' అంటూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, సిఎం జగన్ ప్రకటించారు. అధికారమటే నాకు వ్యామోహం లేదని, అధికారం పోతుందనే భయం లేదన్నారు. చేసేదే చెప్తాం, చెప్పామంటే చేస్తానని పేర్కొన్నారు. హిస్టరీ బుక్‌లో మీ బిడ్డపేరు ఉండాలన్నదే కోరిక అని సిఎం ఉద్ఘాటించారు. మీ అన్న మట ఇస్తే తగ్గేదేలే .. మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశామని తెలిపారు. 2024 తర్వాతకూడ మనం చేస్తున్న మంచి కొనసాగాలని, దేవుడి మీద తప్ప మీ అన్న పొత్తులు, జిత్తులు నమ్ముకోలేదని అన్నారు. 2019కి ముందు మీకు మంచి భవిష్యత్ అందిస్తానని మాటిచ్చానని, 99శాతం హామీలు అమలు చేశామన్నారు. మన సంక్షేమ పథకాల్ని చూసి తట్టుకోలేక శ్రీలంక అయిపోతుందని ప్రచారం చేస్తున్నారని తప్పు బట్టారు. ఆదివారం సాయంత్రం బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం పరిధిలో మేదరమెట్ల 'సిద్ధం' సభలో జగన్ ప్రసంగించారు.
తనపై అరడజను పార్టీలు బాణాలు ఎక్కుపెట్టాయని, బాబుకు ఓటేయటమంటే, చంద్రముఖిని ఇంటికి తెచ్చుకోవటమే అని అన్నారు. 175కు 175 అసెంబ్లీ సీట్లు, 25 లోక్‌సభ సీట్లకు, 25 సీట్లు తెచ్చుకోవటమే మన టార్గెట్ అన్నారు మన నేతలు ఇంటిఇంటికి వెళ్లి జరిగిన మంచి చెబుతున్నారని, వాళ్లు మాత్రం పసుపు మీడియా, ఢిల్లీ గడపలు తొక్కుతున్నారని అన్నారు. పేదల భవిష్యత్ బాగుండాలంటే సిఎంగా జగన్‌నే తెచ్చుకోవాలని మీరంతా చెప్పండి అని అన్నారు. మీ అన్న వస్తేనే పథకాలన్నీ అందుతాయని చెప్పండి..అంటూ సిఎం జగన్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మరి కొన్ని రోజుల్లో జరగబోతున్న మహా సంగ్రామానికి, పేదవాడి భవిష్యత్‌ను కాపాడేందుకు,ఆ పేదవాడికి అండగా, తోడుగా నిలిచేందుకు >>2

చేసేది చెప్తాం, చెప్పినవన్నీ చేస్తాం

మరో ఐదేళ్లపాలనకు మద్దతు ఇస్తున్న ప్రజలకు సెల్యూట్

కృష్ణుడి పాత్రలో ప్రజలు, అర్జునుడి పాత్రలో నేను

వైఎస్సార్సీపీతో తలపడే దమ్ములేకనే ఢిల్లీలో చంద్రబాబు పొత్తులు

పార్టీ మేనిఫెస్టో త్వరలోనే విడుదల

మేదరమెట్ల 'సిద్ధం' సభలో సిఎం జగన్

## బిటిపి-కుందుర్పి కెనాల్

# పనులు పూర్తి చేయిస్తా



ఆదివారం ఎన్నికల శంఖారావం సభలో ప్రసంగిస్తున్న నారా లోకేష్

అధికారంలోకి రాగానే అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి

ఎన్నికల శంఖారావంలో లోకేష్

**కళ్యాణదుర్గం, మార్చి 10 ప్రభాతవార్త:** కరువుకు కాణాచి అయిన కళ్యాణదుర్గం ప్రాంతంలో పండక రైతులు, ఉపాధి, ఉదో్యగలు లేక యువత, పనులు లేక కూలీలు వలసలు వెళుతున్నారని, గత ప్రభుత్వం కాలువల నిర్మాణం కోసం రైతుల ఇచ్చిన భూములకు ఇప్పటివరకూ నష్టపరిహారం కూడా చెల్లించలేదని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిటిపి, కుందుర్పి బ్రాంచ్ కెనాలు పనులను పూర్తి చేసే బాధ్యత మీ లోకేష్ తీసుకుంటారని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అనంతపురం జిల్లా అంటే తనకెంతో ఇష్టమని, రాళ్లు ఇస్తే రతనాలు సృష్టించే సమర్థత ఉందని, నమి ్మతే ప్రాణాలు సైతం ఇచ్చే ధీరోదాత్తులని ప్రశంసించారు.తెలుగుదేశం పార్టీకి ఈ జిల్లాలో కార్యకర్తలే బలమని, వారు సమర్థవంతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేసారు.రానున్న ఎన్నికల్లో ప్రతి గ్రామ, క్లస్టర్ చైర్మన్లకు ప్రత్యేకంగా ఒక ఎన్నికల కిట్ అందజేస్తామని,అందులో టిడిపి-జనసేన ఉమ్మడి మానిఫెస్టో, సూపర్ సిక్స్ మేని ఫెస్టో అంశాలు, క్యాలండర్, >>2



## 14న ముద్రగడ వైఎస్సార్సీపీలో చేరిక

### ఎటువంటి హామీలు కోరలేదు: పద్మనాభం

**కిర్లంపూడి / గండేపల్లి, మార్చి 10, ప్రభాతవార్త :** కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఈనెల 14వ తేదీన వైఎస్సార్సీలోకి సిఎం జగన్ సమక్షంలో చేరనున్నట్లు తెలిపారు. ఆదివారం కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలంలోని ఆయన నివాసంలో ముద్రగడ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ తేదీన తాను, తన >>2

# మరో 3 వందేభారత్ రైళ్లు

## రేపు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

## దేశవ్యాప్తంగా 10 కొత్త రైళ్లు ప్రారంభం



**గుంతకల్లు రైల్వే, మార్చి 10 ప్రభాతవార్త :** రైల్వే మంత్రిత్వ శాఖ తెలుగు రాష్ట్రాలకు మరో మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మంజూరు చేసింది. ప్రధాన నగరాలకు తక్కువ సమయంలో చేరుకునేలా రైల్వే శాఖ సెమీ హైస్పీడ్ వందేభారత్ రైళ్లను ప్రవేశ పెట్టింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీఈ నెల 12న జరిగే వర్చువల్ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా మరో 10 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రారంభిస్తున్నారు. వీటిలో తెలుగు రాష్ట్రాల్లో మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఉండటం విశేషం.

**పూరి-విశాఖ-పూరి వందేభారత్ :**
పూరి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్20841 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (శనివారం మినహా) వారానికి 06 రోజులు తిరుగుతుంది. ప్రతి రోజు ఉదయం 5:15 గంటలకు పూరి నుంచి బయల్దేరి, విశాఖపట్నంకు 11:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖ పట్టణం నుంచి పూరి వెళ్లే నెంబర్ 20842 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (శనివారంమినహా) మిగిలిన ఆరు రోజుల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 3:40 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి, రాత్రి 09:55 గంటలకు పూరి చేరుకుం టుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ఖుర్దారోడ్, బరంపురం, పలస శ్రీకాకుళం, విజయనగరంలలో నిలుస్తాయి.

**సికింద్రాబాద్- విశాఖ- సికింద్రాబాద్ వందే భారత్ :**ప్రస్తుతం సికింద్రాబాద్- విశాఖపట్నం- సికింద్రాబాద్‌ల మధ్య తిరుగుతున్న వందే భారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి డిమాండ్ >>2






ఆదివారం వారణాసిలోని విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రధాని మోడీ

# పాలనకు మళ్లీ 'సిద్ధం'

>> మీరంతా కూడ సిద్ధమేనా? అని అడుగుతున్నాను అని అన్నారు. పార్టీల పొత్తులతో బాబు, ప్రజలే బలంగా మనం తలబడబోతున్న ఈ మహా సంగ్రామానికి మీరంతా కూడ సిద్ధమేనా?అని అడుగుతున్నానని అన్నారు. జగన్ ఓడిపోవాలని వారు, పేదలను గెలిపించాలని మనం చేయబోతున్న ఈ యుద్ధంలో మరో చారిత్రక విజయాన్ని సొంతం చేసుకునేందుకు మీరంతా కూడ సిద్ధమేనా..అని అన్నారు.

నాకు చంద్రబాబుకు ఉన్నట్టుగా పదిమంది నటించే పొలిటికల్ స్టార్స్ లేరని, చంద్రబాబు మాదిరిగా పత్రికలు, టీవి ఛానల్ లేదన్నారు. అబద్ధాలకు రంగులు పూసే ఎల్లోమీడియా నాకు లేదని అన్నారు. దత్తపుత్రుడు పార్టీలతో మీ బిడ్డకు పొత్తులు లేవన్నారు. ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తున్న నాకు ఉన్నదల్లా నక్షత్రాలు ఎన్నిఉన్నాయో అంత మంది పేదింటి స్టార్ క్యాంపెయినర్లు ప్రతి గడపలోనూ ఉన్నారని అన్నారు. చంద్రబాబు కూటమిలో మూడు పార్టీలు, చంద్రబాబు జేబులో ఉన్న మరో జాతీయ పార్టీ.. వీరంతా కూడ పేదల భవిష్యత్తుపై దాడిచేసేందుకు రెడీగా ఉన్నారని చెప్పారు.

**ప్రజాసంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్సీపి పాలన**

ఈ 58 నెలల్లో 130 సార్లు మీ బిడ్డ జగన్ బటన్ నొక్కాడని, దాదాపుగా రూ. 2.70లక్షలకోట్లు డిబిటి ద్వారా నేరుగా పంపించామని తెలిపారు. దేశ చరిత్రలో ఇదో రికార్డు అన్నారు. ఇది కేవలం వైఎస్సార్సీపికి సాధ్యమైందన్నారు. ఇవన్నీ కొనసాగా లంటే ప్రతి కుటుంబం మనకు స్టార్ క్యాంపెయినర్లుగా బయటకు రావాలన్నారు. వారు ఓటు వేయటమే కాకుండా, వంద మందికి చెప్పి ఓట్లు వేయించాలని అన్నారు. ప్రతి ఇంట్లోనూ చెప్పాలని, పొరపాటు జరిగితే పేదవాడి భవిష్యత్ అంధకారం అవుతుందని వివరించాలన్నారు. మీ కోసం నిలబడిన మీ అన్న మీద అరడజను పార్టీలు బాణాలు ఎక్కుపెట్టాయని, అయినా పొత్తులను నమ్ముకోలేదన్నారు.

అన్న ఒంటరిగా సింహంలా నిలబడ్డాడని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి అంటూ పార్టీశ్రేణులకు సూచించారు. జగన్ సిఎం అయి తేనే ప్రతి నెలా 1వ తేదీన మన ఇంటికి రూ.3వేల పెన్షన్ తీసుకు వచ్చి ఇస్తారని చెప్పండి..అంటూ పేర్కొ న్నారు. జగన్ వస్తేనే అమ్మఒడి, చేయూత పథకం కొనసాగుతాయని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు జగన్ సూచించారు..

**పొరపాటున చంద్రబాబుకు ఓటు వేయటం అంటే...**

చంద్రబాబుకు ఓటు వేయటం అంటే మీకు అందే పథకాల రద్దుకు మీరే ఆమోదం తెలిపినట్టు అవుతుందని ప్రజలకు వివరించాలని నేతలు, కార్యకర్తలను ఆదేశించారు.. మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయని, లంచాలు, అవినీతి వస్తుందని, మళ్లీ రైతులు, అవ్వా, తాతలు క్యూలో నిలబడాల్సి వస్తుందని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి అని అన్నారు. టిడిపికి ఈసారి ఓటువేస్తే .. పింఛన్ ఇచ్చే వలంటీర్ వ్యవస్థ రద్దుకు మీరే ఆమోదం తెలిపినట్లు అవుతుందని ప్రజలకు వివరించాలని కోరారు. మనం చేసిన మంచి పనులుచెప్పి ఓట్లు అడుగుతామని, అయితే చంద్ర బాబు మాత్రం మాయచేసి ఓట్లు అడుగుతున్నారని అన్నారు. ప్రతి ఇంటికీ , ప్రతి ఊరికి మంచిచేశాం కాబట్టే 2019 కి మించిన మెజారిటీని 175కు 175, 25 ఎంపీలకు 25 ఎంపీలు గెలవాటానికి మనమంతా కూడ సిద్ధమేనా?అని అన్నారు.

**త్వరలో మేనిఫెస్టో విడుదల**

వైఎస్సార్సీపి మేనిఫెస్టోను త్వరలోనే విడుదల చేస్తామని జగన్ తెలిపారు. చెయ్యగలిగిందే చెబుతామని, చేసేదే చెబుతామని అన్నారు. అందులో చెప్పిన ప్రతి ఒక్కటి చేస్తామని అన్నారు. జగన్ మాటిచ్చాడంటే తగ్గేదేలేదు అని అన్నారు.

# పనులు పూర్తి చేయిస్తా

>> ఎండలో పనిచేయడానికి వీలుగా టోపీలు కల్పించుటాయని బూత్ కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ మానిఫెస్టో అంశాలను ప్రతి ఇంటివారికి వివరించాలని, అలాగే తన కానుకగా క్యాలెండర్ అందజేయాలని సూచించారు. సమర్థవంతంగా పనిచేసిన వారికి ఉత్తమ బూత్, కస్టర్ కన్వీనర్లుగా అవార్డులు ఇస్తామని ఉత్సాహపరిచారు. అంతేకాకుండా కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వడంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు రానున్న ఎన్నికల్లో కష్టపడి పనిచేసి పార్టీ విజయం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున వేలాదిగా కార్యకర్తలు, జనం తరలి వచ్చారు. తమ అభిమాన యువనాయకుడు నారా లోకేష్‌తో ఫోటో తీయించుకునేందుకు పోటీ పడ్డారు. ఎన్నికల శంఖారావం బహిరంగ సభ ప్రారంభానికి ముందు పార్టీ వ్యవస్థాపక అధినేత దివంగత ఎన్.టి.రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, రాయదుర్గం అభ్యర్థి కాలువ శ్రీనివాసులు, జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్‌కుమార్. నియోజకవర్గ కన్వీనర్ బాల్యం రాజేష్, జిల్లా వ్యాప్తంగానే కాకుండా, నియోజకవర్గవ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెప్పినవన్నీ చేస్తా

## యుపి ఆజమ్‌ఘర్ సభలో ప్రధానిమోడీ

లక్నో, మార్చి 10: ఎన్నికల సమయంలో ఓటర్లను నమ్మించేందుకు గత ప్రభుత్వాలు తప్పుడు హామీలు ఇచ్చి ఆతర్వాత కనిపించకుండా పోయేవని ప్రధానిమోడీ అన్నారు. తాను మాత్రం అలాంటిలాంటి నాయకుడిని కాదని అన్నారు. ఒక హామీ ఇస్తే అది పూర్తయ్యేంత వరకూ విశ్రమించే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. యుపిలో సుమారు 42 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనుల కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ తర్వాత ఏర్పాటుచేసిన బహిరంగసభలో ప్రసంగించారు. 35 ఏళ్లక్రితంచేసిన వాగ్దానాలను నేటికీ నెరవేర్చలేకపోయారని, గత ప్రభుత్వాల్లో కొందరు నాయకులు ప్రజలను మోసం చేసేందుకు మాత్రమే హామీలిచానయచరని, ఫలితాల తర్వాత వారితోపాటు మామీలు కూడా అదృశ్యం అయ్యాయన్నారు. అలాంటి జాబితాలో తనను కూడా చేర్చేందుకుప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మోడీ అన్నారు.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:10/03/24

**DAY - SINGAM SERIES Dr No:229**
1st Prize Rs.100000/- 677691
2nd Prize Rs.7000/- 81863
3rd Prize Rs.3500/-
07768 08820 41524 41966 43471
44705 48182 69595 70093 76167
4th Prize Rs.200/-
0176 1441 1562 2477 2504 2724 2740
3435 5224 5965
5th Prize Rs.100/-
1095 1652 2377 3511 3695 4485 5442
5473 6867 9223
6th Prize Rs.50/-
0121 1972 3669 5247 6227 7660 8638
0146 2072 3678 5285 6370 7759 8642
0194 2152 3975 5291 6453 7797 8868
0651 2223 4021 5394 6702 7823 8884
0965 2241 4123 5429 7021 7875 9145
1048 2410 4300 5476 7054 7920 9251
1148 2951 4387 5553 7151 7940 9366
1368 2991 4392 5759 7233 8154 9375
1382 3130 4535 5767 7316 8192 9783
1434 3217 4697 5771 7455 8216 9857
1505 3324 4982 5772 7463 8252
1522 3473 5029 5958 7502 8487
1792 3557 5048 5962 7505 8537
1801 3577 5097 5976 7589 8538
1970 3619 5177 6101 7608 8570

**DAY - KUIL SERIES Dr No:229**
1st Prize Rs.100000/- 849432
2nd Prize Rs.7000/- 97038
3rd Prize Rs.3500/-
13718 24093 29241 36702 59830
60307 73168 76372 78781 91795
4th Prize Rs.200/-
0252 0257 0834 1175 4664 5471 5660
6918 8877 9831
5th Prize Rs.100/-
0523 1361 2161 3091 3723 5788 6050
7549 7830 8467
6th Prize Rs.50/-
0039 1008 2106 3782 5440 6689 9105
0325 1018 2302 3860 5508 7164 9167
0374 1028 2667 3899 5596 7219 9300
0427 1051 2779 3983 5733 7703 9349
0505 1058 2838 4145 5766 7795 9512
0528 1160 2943 4151 5772 7983 9549
0597 1333 2961 4283 5905 7994 9561
0614 1335 2996 4399 5915 8032 9617
0681 1511 3155 4525 6130 8035 9742
0733 1575 3239 4667 6152 8510 9957
0773 1724 3350 4807 6256 8614
0826 1726 3603 4966 6327 8714
0850 1734 3639 5131 6331 8834
0901 1933 3721 5241 6558 8995
0913 2073 3774 5258 6655 9047

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:10/03/24

**DAY - ROSA SERIES Dr No:229**
1st Prize Rs.100000/- 175141
2nd Prize Rs.7000/- 36769
3rd Prize Rs.3500/-
00070 15901 31100 32379 33886
37587 46841 50558 80583 85336
4th Prize Rs.200/-
0239 1867 2077 3605 4253 5147 5667
6057 6320 8126
5th Prize Rs.100/-
0114 0749 1196 4536 5638 8261 8399
8861 9124 9205
6th Prize Rs.50/-
0057 1641 3126 4364 5914 7342 8700
0106 1657 3245 4541 5965 7392 8793
0176 1770 3294 4655 6033 7551 8819
0202 1924 3611 4696 6080 7660 8876
0329 1958 3675 5103 6108 7703 8887
0575 2017 3709 5154 6214 7764 9050
0993 2037 3731 5308 6423 7937 9069
1004 2095 3809 5416 6428 7987 9335
1142 2348 3842 5505 6435 8109 9515
1161 2698 3872 5581 6552 8137 9567
1169 2722 3996 5606 6791 8143
1190 2857 4065 5649 6864 8236
1319 3016 4217 5711 6916 8297
1420 3113 4255 5761 7277 8365
1609 3124 4353 5848 7279 8495

**DAY - DEAR SERIES Dr No:229**
1st Prize Rs.100000/- 485753
2nd Prize Rs.7000/- 30906
3rd Prize Rs.3500/-
22359 23852 24010 32860 33073
40458 47482 74000 89629 96036
4th Prize Rs.200/-
0745 2591 3263 4339 4604 5882 6061
7006 7184 8984
5th Prize Rs.100/-
3223 4175 4351 4775 5494 8103 8385
8694 9195 9946
6th Prize Rs.50/-
0011 1578 2598 4259 5621 7117 8478
0107 1643 2772 4385 5654 7176 8842
0358 1666 2795 4444 5745 7188 8919
0426 1812 2989 4518 5826 7202 9338
0442 1820 3066 4587 5848 7483 9556
0451 1844 3075 4591 5917 7508 9564
0484 2000 3145 4670 5960 7531 9607
0493 2100 3169 4769 6114 7646 9701
0551 2178 3454 4836 6278 7668 9711
0843 2190 3499 4925 6359 7814 9885
1066 2210 3527 4935 6430 7958
1078 2339 3949 4976 6553 8056
1234 2375 4021 5082 6558 8108
1259 2402 4153 5107 6632 8353
1347 2590 4255 5603 6848 8414

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:10/03/24

**DAY - THANGAM SERIES Dr No:229**
1st Prize Rs.100000/- 694251
2nd Prize Rs.7000/- 75240
3rd Prize Rs.3500/-
05765 07343 08019 30644 31631
38050 44160 63167 68302 75265
4th Prize Rs.200/-
4020 4637 4876 5898 7778 7856 7888
8011 8449 8654
5th Prize Rs.100/-
0208 0635 1543 2155 5079 5484 5910
6824 7517 8512
6th Prize Rs.50/-
0454 2286 3440 5007 5986 7402 9086
0559 2403 3539 5066 6043 7508 9197
0809 2457 3773 5229 6125 7570 9284
1159 2475 3782 5346 6129 7893 9339
1252 2498 3866 5357 6158 8123 9383
1256 2527 4102 5369 6222 8234 9400
1439 2714 4332 5372 6356 8444 9408
1473 2754 4387 5423 6471 8479 9779
1546 2782 4506 5591 6472 8516 9970
1700 2869 4612 5663 6519 8568 9996
1733 2950 4614 5733 6780 8577
1821 3302 4667 5766 6851 8619
1858 3333 4671 5780 6902 8715
1875 3339 4730 5868 7370 8724
2138 3352 4738 5896 7396 8948

**DAY - VAIRAM SERIES Dr No:88**
1st Prize Rs.50000/- 396440
2nd Prize Rs.7000/- 07055
3rd Prize Rs.3500/-
28757 31755 33089 34970 63052
63522 63830 82082 89130 91255
4th Prize Rs.200/-
0596 0925 2167 3331 3906 5338 7024
8069 8114 9588
5th Prize Rs.100/-
0109 0161 1110 1132 4040 4592 4864
6728 7523 9314
6th Prize Rs.50/-
0006 1191 2713 4599 6144 7677 8843
0103 1396 3000 4721 6215 7852 9120
0485 1564 3023 4815 6400 7919 9158
0519 1640 3146 4965 6504 8012 9174
0602 1823 3276 5213 6887 8015 9199
0762 1889 3368 5328 6913 8151 9233
0774 1910 3427 5353 7052 8381 9479
0826 1932 3462 5478 7082 8415 9797
0828 2053 3590 5487 7191 8683 9808
0882 2378 3708 5526 7316 8697 9899
0946 2410 3915 5887 7340 8736
0967 2462 4014 5917 7355 8779
0999 2526 4417 6036 7413 8780
1068 2543 4546 6064 7496 8822
1101 2591 4584 6140 7643 8834

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:10/03/24

**DAY - NALLANERAM SERIES Dr No:229**
1st Prize Rs.50000/- 261394
2nd Prize Rs.7000/- 66481
3rd Prize Rs.3500/-
06643 26051 32638 37207 40093
50470 52801 63830 73202 96227
4th Prize Rs.200/-
0603 0912 3652 4165 4919 8385 9041
9214 9313 9606
5th Prize Rs.100/-
0838 1139 1410 1544 2480 3710 4052
8004 8578 9666
6th Prize Rs.50/-
0094 1980 3861 4975 6494 7517 8647
0144 2209 3892 5024 6500 7531 8881
0188 2222 3942 5076 6538 7619 8978
0237 2308 3948 5111 6734 7730 9111
0465 2353 4092 5251 6755 7898 9281
0651 2369 4107 5400 6786 7938 9431
0730 2540 4238 5405 6840 8137 9498
0813 2746 4286 5423 6898 8197 9576
1209 3003 4426 5492 6914 8254 9843
1420 3151 4487 5562 6929 8261 9895
1437 3526 4510 5643 6959 8303
1578 3538 4646 5773 6997 8373
1592 3563 4723 6040 7042 8419
1847 3758 4773 6059 7093 8479
1912 3769 4953 6287 7418 8612

**DAY - MANI SERIES Dr No:88**
1st Prize Rs.50000/- 574506
2nd Prize Rs.7000/- 05289
3rd Prize Rs.3500/-
06812 09300 22736 44922 54293
58343 73664 95739 96498 98346
4th Prize Rs.200/-
0726 0864 1323 1339 4393 5513 6066
6439 8281 9654
5th Prize Rs.100/-
0149 0163 0542 0711 3091 3916 5504
7227 7737 9881
6th Prize Rs.50/-
0024 2088 3849 4815 6310 7532 8581
0196 2219 3936 4838 6662 7555 8757
0501 2469 4040 4992 6798 7569 8776
0514 2528 4072 5063 6880 7815 9338
0649 2540 4135 5189 7036 7905 9485
0871 2690 4141 5261 7081 7951 9588
1016 2830 4256 5384 7090 8063 9695
1094 2912 4335 5606 7114 8074 9829
1454 2913 4381 5746 7148 8149 9885
1456 2919 4396 5758 7178 8249 9892
1637 3031 4565 5877 7274 8405
1655 3230 4642 5928 7379 8462
1669 3298 4662 6045 7380 8523
1764 3536 4723 6053 7446 8537
1866 3807 4800 6304 7464 8552

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:10/03/24

**DAY - KUMARAN SERIES Dr No:229**
1st Prize Rs.50000/- 427109
2nd Prize Rs.7000/- 58809
3rd Prize Rs.3500/-
21143 26994 30319 31120 37023
37660 58388 70130 74222 96901
4th Prize Rs.200/-
0101 2030 2493 3592 4161 4729 6119
7184 7256 7747
5th Prize Rs.100/-
2000 2004 2350 2858 2952 4078 4693
5541 5756 7798
6th Prize Rs.50/-
0182 1820 3418 4940 6481 7935 8967
0201 1896 3475 5180 6545 8021 9249
0244 1931 3480 5194 6656 8039 9342
0375 1955 3560 5342 6735 8181 9441
0545 1967 3578 5356 6753 8192 9536
0597 2292 3660 5371 7249 8210 9686
0605 2329 3674 5892 7259 8287 9806
0698 2398 3708 5952 7292 8314 9944
0820 2570 3711 6148 7418 8459 9962
0922 2664 3722 6188 7595 8645 9975
0982 2678 3766 6395 7705 8669
1062 2907 4330 6430 7743 8819
1330 2941 4372 6448 7768 8925
1775 2973 4475 6467 7827 8940
1812 3411 4502 6476 7838 8945

**DAY - VISHNU SERIES Dr No:229**
1st Prize Rs.50000/- 738722
2nd Prize Rs.7000/- 75838
3rd Prize Rs.3500/-
50100 51570 53885 58253 58705
59544 62741 64027 64550 66103
4th Prize Rs.200/-
0847 3153 3681 3996 4386 5013 5438
5916 7315 8748
5th Prize Rs.100/-
0000 1147 3433 3474 3901 5567 7225
8205 8880 9618
6th Prize Rs.50/-
0333 1743 3281 4655 6862 7700 8798
0590 1791 3568 4741 6907 8010 8807
0662 2069 3596 4752 6969 8050 8824
0808 2263 3882 4898 6975 8143 8939
0974 2363 3906 5003 7001 8223 8977
1011 2518 3936 5058 7122 8291 8988
1113 2524 3959 5228 7226 8292 9249
1239 2636 4032 5461 7269 8420 9328
1311 2680 4119 5798 7275 8431 9470
1474 2839 4215 5834 7280 8546 9521
1481 2965 4227 6119 7355 8589
1500 2972 4291 6204 7453 8702
1602 3027 4519 6406 7456 8709
1635 3160 4521 6529 7494 8718
1652 3257 4626 6729 7690 8765

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:10/03/24

**SWARNALAXMI SERIES Dr No:229**
1st Prize Rs.50000/- 697544
2nd Prize Rs.7000/- 75303
3rd Prize Rs.3500/-
18151 18830 29351 29769 31161
42573 53391 53955 64425 86634
4th Prize Rs.200/-
0463 0804 1734 5649 6090 6850 7666
8990 9294 9427
5th Prize Rs.100/-
1181 1381 2791 6492 7418 8035 8144
8246 8342 8744
6th Prize Rs.50/-
0122 2187 4028 5609 6613 8152 9303
0493 2295 4125 5641 6703 8288 9415
0700 2409 4137 5656 6733 8348 9565
0795 2564 4312 5657 6876 8350 9590
0859 2724 4351 5735 6967 8478 9593
0989 2867 4412 5775 7192 8559 9641
1014 2891 4431 5947 7408 8635 9647
1020 2962 4628 5952 7436 8641 9692
1144 3311 4640 6233 7573 8743 9697
1169 3412 4974 6269 7576 9045 9962
1280 3436 5019 6301 7713 9097
1411 3477 5055 6303 7750 9159
1672 3590 5211 6331 8000 9191
1835 3719 5364 6357 8034 9248
1966 3984 5559 6568 8059 9284

**DAY - LION SERIES Dr No:88**
1st Prize Rs.50000/- 241240
2nd Prize Rs.7000/- 28361
3rd Prize Rs.3500/-
17205 28810 39296 39790 41747
52170 63709 74332 85439 96165
4th Prize Rs.200/-
0248 2469 3453 3483 3581 3997 4367
5581 9394 9847
5th Prize Rs.100/-
2587 3163 4582 5446 6144 7157 8433
8526 8551 9577
6th Prize Rs.50/-
0084 1410 3545 4591 5607 6680 9100
0153 1426 3553 4675 5611 6751 9141
0223 1739 3562 4739 5627 6827 9185
0246 2058 3599 4744 5695 6955 9471
0341 2194 3642 4749 5741 7097 9526
0549 2322 3644 4788 5768 7415 9621
0622 2338 3729 4828 5865 7558 9734
0721 2611 3864 4907 5910 7886 9791
0948 2658 3877 4916 5912 8169 9805
0966 2828 3910 5122 5954 8215 9955
0986 2997 4196 5331 6124 8714
1002 3059 4296 5394 6152 8757
1121 3239 4394 5550 6166 8892
1178 3256 4488 5596 6558 9009
1302 3464 4510 5606 6611 9078



కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ అయిన జనసేన అధినేత పవన్ కల్యాణ్. బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు వైజయంత్ పండా కూడా చిత్రంలో ఉన్నారు.

# ప్రణీత్, ఎస్ఐబి మాజీ అధికారులపై విచారణ

## కాల్‌డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై కేసు నమోదు చేసిన తెలంగాణ పోలీసులు

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై ఎట్టకేలకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐబిలో వెలుగు చూసిన అక్రమాలపై నిఘా వర్గాల అధికారులు అందించిన ప్రాథమిక సమాచారం ఆధారంగా ఈ వ్యవహారంపై కేసు నమోదుకు సర్కారు ఆదేశించిన వెంటనే రంగంలో దిగిన సిటీ పోలీసు విభాగం దీనిపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఆదివారం నాడు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసింది. ఇందులో ఎస్ఐబిలో అప్పట్లో డి ఎస్‌పిగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్ రావు అలియాస్ ప్రణీత్ కుమార్ సహా మరికొందరు వున్నారు. కాగా ఈ ఘటనకు సంబంధించి ప్రణీత్ రావు సహా ఎస్ఐబి మాజీ అధికారులను పంజాగుట్ట పోలీసులు ఒకటి రెండు రోజుల్లో విచారించే వీలుంది.

రాష్ట్రంలో గత ఏడాది డిసెంబర్ మూడవ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి, ఏడవ తేదీన కొత్త సర్కారు కొలువు తీరిన తరువాత ఎస్ఐబిలో జరిగిన అక్ర మాల దందాపై పోలీసు శాఖ కొరడా ఝుళిపించింది. ఎస్ఐబిలో ఎస్ఓటి విభాగం డిఎస్‌పిగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్ రావు అప్పట్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు చూసేవారు. మావోయిస్టులు, పౌర హక్కులు, ఇతర అనుమానితుల ఫోన్‌ల ట్యాపింగ్ కోసం వున్న ఈ యూనిట్ ప్రణీత్ రావు ఆధ్వర్యంలో పనిచేసేది. ఈయన ఇక్కడ పనిచేసిన సమయంలోనే ఎస్ఐబిపై అప్పట్లో ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ సహా పలు పార్టీలు తీవ్ర ఆరోపణలు చేశాయి. తమ ఫోన్‌లను ఎస్ఐబి అధికారులు ట్యాపింగ్ చేస్తున్నారని, ఇదంతా ఎస్ఐబి ఓఎస్‌డి డాక్టర్ ప్రభాకర్ రావు నేతృత్వంలో సాగుతోందని అప్పట్లో ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపించారు. అయితే దీనిని అప్పట్లో ప్రభు త్వంతో పాటు పోలీసు అధికారులు ఖండించారు. దీని తరువాత డిసెంబర్ తొమ్మిదవ తేదీన ఎస్ఐబి కార్యాల యంలో ఫోన్ ట్యాపింగ్ విభాగం ఎస్ఓటిలో హార్డ్ డిస్క్‌లతో పాటు కాల్ డేటా సహా మరికొన్ని వస్తువులు, ఉపకరణాలు ధ్వంసం అయినట్లు అనంతరం అక్కడ విధుల్లో చేరిన అధికారులు ఇటీవలే గుర్తించడం విదితమే. ఈ విధ్వంసం జరిగాక కూడా డిఎస్‌పి ప్రణీత్‌రావు దాదాపు మూడు నెలల పాటు ఇక్కడే వుండగా పది రోజుల క్రితం జరిగిన బదిలీలలో ఆయనను సిరిసిల్లా జిల్లాకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో వచ్చిన మరో అధికారి ఈ విధ్వంసాన్ని గుర్తించి ఉన్నతాధికారులకు తెలియచేయడంతో విషయం బహిర్గతమయ్యింది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ఉన్నతాధికారులు ప్రణీత్ రావుపై వెంటనే సస్పెన్షన్ వేటు వేసి విచారణకు ఆదేశించారు. ప్రణీత్ రావును సస్పెండ్ చేసిన తరువాత దీనిపై నిఘా విభాగం ఉన్నతాధికారులు నాటి ఘటనపై అంతర్గతంగా విచారణ పూర్తిచేసి సర్కారుకు ప్రాథమిక నివేదికను అందించారు. ఇందులో ప్రణీత్ రావు అక్రమాలకు పాల్పడిన మాట నిజమేనని తేల్చారు. ఇతను ఇలా చేయడం వెనుక నాటి బాస్‌ల ప్రోత్బలం వుందని ఆనివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. వారి ఆదేశాలతోనే ప్రణీత్ రావు ఈఅక్ర మాలకు పాల్పడినట్లు నిఘా విభాగం అధికారులు తేల్చారు. దీనిపై మరింత లోతుగా విచారించాల్సిన అవసరం వుందని, దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తే అన్ని విషయాలు వెలుగు చూస్తాయని నిఘా విభాగం ఉన్నతాధికారులు సర్కారుకు నివేదించారు. ఈ నివేదిక ఆధారంగా ఎస్ఐబిలో జరిగిన విధ్వంసంపై కేసు నమోదు చేయాలని సిటీ పోలీసు విభాగాన్ని సర్కారు ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఎస్ఐబి నాటి డిఎస్‌పి ప్రణీత్ రావు సహా మరికొందరిపై ఐపిసి 409, 427, 201, 120 (బి), పిడిపిపి, ఐటి యాక్ట్‌ల కింద కేసు నమోదయ్యింది.

# వైఎస్సార్సీలో చేరిక

>> కుమారుడు, తన అనుచరులతో తాడేపల్లి వెళ్లి సాయంత్రం 6గంటల ప్రాంతంలో పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. సిఎం జగన్ తరుపున ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తానన్నారు. తాను ఎటువంటి పదవి కాంక్ష కోరుకోవడం లేదన్నారు. స్వచ్ఛందంగా పార్టీలో సేవ చేసేందుకే కేవలం పార్టీ తరుపున ప్రచారం చేయడానికి మాత్రమే వెళుతున్నానన్నారు. ఎటువంటి హామీలు పదవులు కోరలేదని రేపు పార్టీ అధికారంలోకి వస్తే వాళ్లు ఏ పదవి ఇచ్చినా స్వీకరిస్తానన్నారు. తనను అభిమానించే ప్రతీ ఒక్కరూ తనతో ప్రయాణించాలని కోరుకునేవారు 14వ తేదీ ఉదయం కిర్లంపూడి తన స్వగృహం వద్దకు తరలి రావాలని ముద్రగడ పిలుపు నిచ్చారు.

# శ్రీహరికోట నుంచి ఈ నెలలోనే అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగం

**ఇది ప్రైవేటుకు చెందిన 3డి ప్రింటెడ్ సబ్ ఆర్బిటల్ రాకెట్**

**శ్రీహరికోట (తడ), మార్చి 10 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఈ నెల 22, 28 తేదీల మధ్యలో అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్‌కు చెందిన అగ్నిబాణ్ రాకెట్‌ను ప్రయోగించనున్నారు. శ్రీహరికోటలోనే ఈ ప్రైవేటు సంస్థ ఒక మినీ రాకెట్ ప్రయోగ వేదికను నిర్మించుకొని ఉంది. భారతీయ తొలి ప్రైవేటు రాకెట్ స్క్రైరూట్‌ను షార్ నుంచి ప్రయోగించిన కొన్ని రోజులకే ఈ అగ్నికుల్ వారి ప్రయోగం జరగాల్సి ఉంది. అయితే కొంత ఆలస్యం తర్వాత ప్రస్తుతం సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లోని తన ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచి ముందుగా అనుకున్న ప్రకారమే ఈ 3డి ప్రింటెడ్ సబ్ ఆర్బిటల్ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. అగ్నికుల్ సంస్థ ఇటీవల ఎక్స్‌లో ఈ మేరకు ప్రకటించింది. ఇది ప్రైవేటు వారి రెండవ రాకెట్ ప్రయోగం. చెన్నై ఐఐటి ఇంకుబేట్ స్టార్టప్ ఈ రాకెట్‌ను రూపొందించింది. అగ్నిబాణ్ గురితప్పకుండా అంతరిక్షంలోకి వెళ్లి భూమికి తక్కువ దూరం నుంచి పరిశోధనలు చేసేలా దీన్ని తయారు చేశారు. ఈ అగ్ని బాణ్ ప్రయోగం తర్వాత ఇస్రో ఆధ్వర్యంలో మరిన్ని ప్రైవేటు స్టార్టప్‌లకుచెందిన బుల్లి రాకెట్లు శ్రీహరి కోట నుంచి ప్రయోగించే అవకాశం ఉంది.

# మరో 3 వందేభారత్ రైళ్లు

>>తీవ్రంగా ఉండటంతో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ మార్గంలో అదనంగా మరోజత వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. సికింద్రాబాద్ నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 20707 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (గురు వారం మినహా) ప్రతిరోజు ఉదయం 5:05 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మధ్యాహ్నం 1:50 గంటలకు విశాఖ చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో విశాఖ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20708 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (గురువారం మినహా) మిగిలిన ఆరు రోజుల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 2:35 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి, సికింద్రాబాద్‌కు రాత్రి 11:20 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో వరంగల్లు, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే రాయలసీమ జిల్లాల మీదుగా కర్ణాటకలోని కాలబురగీ (గుల్బర్గా)- బెంగుళూరు- కాలబురగీ (గుల్బర్గా)ల మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును సైతం ప్రధాన ప్రారంభింస్తున్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22231 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (శుక్రవారం మినహా) మిగిలిన ఆరు రోజుల్లో ప్రతి రోజు ఉదయం 5:15 గంటలకు గుల్బర్గా నుంచి బయల్దేరి, రాయచూరు 06:53/54, మంత్రాలయం రోడ్ 07:08/10, గుంతకల్లు 08:25/30, అనంతపురం 09:28/30, యాలహంక 12:45/47, బెంగుళూరుకు మధ్యాహ్నం 2:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 22232 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (గురువారం మినహా) మిగిలిన ఆరు రోజుల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 2:40 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి, యలహంక 03:08/10, అనంతపురం సాయంత్రం 05:58/6:00, గుంతకల్లు 07:00/05, మంత్రాలయం రోడ్ 08:15/16, రాయచూరు 08:45/47, గుల్బర్గాకు రాత్రి 11:30 గంటలకు చేరుకుంటుంది.

## వారం - వర్జ్యం

తేది: 11-03-2024,సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
పాడ్యమి ఉ 10:46, ఉత్తరాభాద్ర రా11:02
వ, ఉ 10:22 -11:46,
దు:మ 12:50 - 01:38,2)మ 3:13-4:01
శుభసమయం ఉ.9:15-9:50,
రాహుకాలం - ఉ . 07:30-9:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:పనులలో విజయం సాధిస్తారు.సంతానమునకు నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**వృషభ**:వస్త్రాలు, వస్తువులు కొనుగోలు చేస్తారు. నూతనవ్యాపారాలు బాగుంటాయి .

**మిథునం**:సంతానమునకు నూతన విదేశి విద్యావకాశాలు కలిసి వస్తాయి. ఉద్యోగంలో బదిలీ.

**కర్కాటకం**: క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి.

**సింహం**: ఆర్థిక పరిస్థితి సంతృప్తికరం. అతిథులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కన్య**: ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది.

**తుల** : సోదరుల సలహాతో నూతన వ్యాపారాలుప్రారంభిస్తారు.శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**వృశ్చికం**:స్థిరాస్తి వివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**ధనుస్సు**: సోదరులతో ఏర్పడిన వివాదాలుపరిష్కరించుకుంటారు. ప్రయాణాలలో అసౌకర్యం.

**మకరం** :కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కుంభం**:క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**మీనం** :స్థిరాస్తి వివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల్, హైదరాబాద్

# వికసిత్‌భారత్‌తో దేశం మరింత అభివృద్ధి

## మధ్యప్రదేశ్ అన్ని విధాలా ముందుకు నడవాలి: మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్



**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం అన్ని విధాలా అభివృద్ధిచెందడానికి దేశప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మంచి పథకాలు అమలవుతున్నాయని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ తెలిపారు. విశ్వశాంతి జరగాలని, మోదీ చేపడుతున్న పథకాలు, కార్య క్రమాలు ఇందుకు దోహదపడుతు న్నాయన్నారు. దేశం మొత్తం వికసిత్‌భారత్‌తో మరింత అభివృద్ధిచెందుతోందన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం కూడా నిరంతరం అభివృద్ధిచెందాలని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆయనతోపాటు బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

## కిడ్నాపైన బాలుడు దొరికాడు!

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొం డల వాడి దర్శనానికి వచ్చిన మూడేళ్ళబాలుడు ఆదివారం సాయంత్రం అపహరణకు గురవగా, రాత్రికి పోలీసులు ఛేజ్ చేసి పట్టుకోగలిగారు. బాలుడు అపహరణ కథను తిరుపతి పోలీసులు సకాలంలో స్పందించడంతో సుఖాంతం చేశారు. వివరాలిలావున్నాయి. ముక్కోటి దేవతలకు కొలువైన తిరుమలకు వచ్చిన తెలంగాణారాష్ట్రం గద్వాల్‌కు చెందిన నగేశ్ కుటుంబం ఇద్దరు చిన్నపిల్లలతో కలసి తిరుపతి అలిపిరి మార్గంలో కాలినడకన ఆదివారం మధ్యాహ్నం తిరుమలకు వచ్చారు. ఆర్టీసి బస్టాండుకు సమీపంలోని పిఎసి 2 వద్ద కొంతసమయం నగేశ్ కుటుంబం ఇద్దరు పిల్లలతో కలసి విశ్రాంతి తీసుకున్నారు. పిఎసి వద్ద పిల్లలతో కలసి నిద్రించిన నగేశ్ కుటుంబంలో మూడేళ్ళ అభినయ్‌ను ఓ మహిళ మాయమా టలతో అక్కడ నుండి తీసుకెళ్ళింది. ఈ అపహ రణకు గురైన బాలుడు, మహిళ దృశ్యాలను సిసి టివిఫుటేజీల్లో గమనించారు. సిసి ఫుటేజీ ఆధారంగా బాలుడ్ని తీసుకుని మహిళ కాలినడక మార్గంలో వెళ్ళినట్లు గుర్తించారు. తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందడంతో వెంటనే అప్రమత్తమైన తిరుమల 2టౌన్ సిఐ సత్యనారా యణ తమ సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రత్యేక బృందాలుగా విడిపోయి బాలుడి కోసం దర్యాప్తు ప్రా రంభించారు. కాగా బాలుడ్ని ఎత్తుకెళ్ళిన మహిళ ఆ ప్రాం తానికి చెందిన మహిళ, తెలు గుప్రాంతానికి చెందిన మహిళగాను అనుమాని స్తున్నారు. దీనిపై బాలుడ్ని పట్టుకునేందుకు తిరు మల పోలీసులు తిరుపతి పోలీసుల సహకారంతో ముమ్మురం చేశారు.రాత్రి తిరుపతి పెద్దకాపు లేఔట్లో ఉండగా గుర్తించడంతో బాలుడ్ని స్వాధీ నం చేసుకున్నారు.పిల్లలు లేరనే నెపంతో నింది తురాలైన మహిళ ఎత్తుకెళ్ళినట్లు పోలీసుల విచా రణలో తేలింది. ఆదివారం రాత్రి తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ బాలుని తల్లిదండ్రులకు చేర్చారు. తిరుపతి,తిరుమల పోలీసుల సమ యస్పూర్తిని, పనితీరును అభినందించారు.

# మంత్రి అంబటికి పెరుగుతున్న అసమ్మతి సెగ

## ఎగతాళి మాటలే కొంప ముంచుతున్నాయా?



**సచివాలయం, మార్చి 10, ప్రభాతవార్త:** మం త్రి అంబటి రాంబాబుకి టిక్కెట్ ఇవ్వొద్దని ఉమ్మడి గుంటూరుజిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో రోజు రోజుకి అసమ్మతి గళం పెరిగిపోతోంది. మంత్రి అంబటికి టికెట్ ఇస్తే గెలిచే అవకాశాలు లేవని, అం బటికి కాకుండా స్దానికులకే టికెట్ ఇవ్వాలని, లేని పక్షంలో మరొకరికి టిక్కెట్ ఇవ్వాలని వైసీపీ ద్వితియ శ్రేణి నాయకులు అధిష్టానానికి ఫిర్యాదు చేస్తున్నట్లు సమా చారం. నియోజకర్గపనుల కోసం మంత్రి దగ్గరకి వచ్చే నాయకులు, కార్యకర్తలతో ఎగతాళిగా, దురుసుగా మాట్లాడటం, పనులు చేయకపోవడం, అందరిని కలుపుకొని పోవటంలో మంత్రి పూర్తిగా విఫలమయ్యారని, దీంతో వైసీపీ కేడర్ పార్టీకి దూరమవు తున్నారని ఆ పార్టీ నాయకులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ స్దాపించిన రోజు నుండి పార్టీని, పార్టీ అధినేత జగన్‌నే నమ్ముకొని, ముఖ్యమంత్రి అయ్యే వరకు అహ ర్నిశలు కష్టపడి, పోరాటం చేసిన నాయకులకు, పార్టీ అధికారంలోకి వచ్చిన తరు వాత తగిన గుర్తింపు లభించకపోవడంతో పాటు తీవ్ర అన్యాయం జరుగుతుందని సొం తపార్టీ నాయ కులే విమర్శిస్తున్నారు. 2014లో సత్తెనపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా అంబటి పోటీ చేసి టీడీపీ అభ్యర్ధి కోడెల శివప్రసాదరావు చేతిలో ఓటమిపాలైనయిన తరువాత, మరలా 2019లో జరిగిన ఎన్నికల్లో సత్తెనపల్లి నుండి అంబటి పోటి చేసి కోడెలను ఓడించి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత, ప్రస్తుతం మంత్రి అయిన తరువాత అంబటిలో విభిన్న మార్పులు చూశామంటున్నారు ఆ పార్టీనాయకులు. రోజు రోజుకి మంత్రి అం బటిలో స్వార్ధంతో పాటు కుళ్ళ రాజకీయాలు బాగా పెరిగిపోవడం, నియోజ కవర్గ ద్వితియ శ్రేణి నాయకులను ఎదగనీయకపోవడంతో పార్టీని నమ్ముకున్న ఒక్కొక్క కీలక నేత వైసీపీకి దూరంగా జరుగుతున్నారని, ఇది రానున్న ఎన్నికల్లో పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉందని వైసీపీ నాయకులు తీవ్ర ఆవేదన వ్యకం చేస్తున్నారు. అయితే మంత్రి అం బటి అనుకూల వర్గం మాత్రం సీఎం జగన్ అందించిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలే రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి దోహదపడతా యంటున్నారు. వైసీపీకి, సీఎం జగన్‌కి వీరాభీ మాని మంత్రి అంబటనే విషయం ప్రజలందరికి తెలిసిందే అంటున్నారు ఆ పార్టీ నాయకులు. అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్ల కాలంలో మంత్రి అంబటి ఎవరి మీద ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్ప డలేదని, ప్రజలు, నియోకవర్గ నాయకులందరితో సక్యతగానే ఉంటూ నియోజక వర్గ అభివృద్దికి ఎంతో కృషి చేశారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసిన రానున్న ఎన్నికల్లో అంబటి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని అంబటి అనుకూల వర్గం నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే మంత్రి అంబటి మాత్రం ఇవేమి పట్టించుకోకుండా వైసీసీ ప్రభుత్వం, సీఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతిపక్షాలపై పదునైన విమర్శలను సందిస్తూ నియోజ కవర్గం లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

# జులై లోపు తిరుపతి రాజధాని

## రాయలసీమప్రజలు అన్నివిధాలా నష్టపోయారు మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్



**తిరుమల,మార్చి10ప్రభాతవార్తప్రతినిధి:** విభజన ఆంధ్రప్రదేశ్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ రాయ లసీమప్రాంతం అన్ని విధాలా నష్టపోయిందని, రాయలసీమ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, మాజీకేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ ఆవే దన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత పాలకులు, ప్రస్తుత పాలకులు రాయలసీమను రాజధానిగా చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఢిల్లీ పెద్దలతో కలసి వ్యక్తిగతంగా తాను చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని,రానున్న జులైలోపు తిరుపతిని రాజధానిగా చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. తిరుపతి రాజధాని కావాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నా నన్నారు. కరువు,కష్టాలు తొలగిపోవాలని, సామాజికంగా ,ఆర్థికంగా ప్రజలు మెరుగైన జీవనం సాగించే పరిస్థితులు రావాలన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి తప్ప పదేళ్ళలో రాష్ట్రం అన్ని విధాలా వెనుకంజవేసిందన్నారు. తిరుపతి రాజధాని అయితే రాయలసీమకు న్యాయం జరుగుతుం దని డాక్టర్ చింతా అన్నారు. ఆదివారం ఉద యం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శిం చుకున్నారు. ఆలయం అధికారులు ఆయనకు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో రాజకీయాలు గురించి వ్యాఖ్యానించబోనని స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం



## భక్తిసాగరంలో ముంచెత్తిన అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యా ణం కోసం సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాద నీరాజనం వేదికపై ఆదివారం ఉదయం జరిగిన 8వ విడత అయోధ్యఅఖండపారాయణం 156 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పఠిం చారు. ఉదయం 7గంటలనుండి 9గంటల వరకు సాగిన ఈ అఖండపారాయణంలో 26వ సర్గ నుండి 30వసర్గ వరకు 156 శ్లోకాలు, యోగవా శిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు ఆద్యంతం భక్తిభావాన్ని చాటింది. వేదపండితులు అఖండపారాయణం చేయగా పలువురు భక్తులు భక్తితో వారిని అనుసరించి శ్లోక పారాయణంతో తిరుమల మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడింది. తిరుమలగిరులు ఆదివారం ఉదయం రామనా మంతో ప్రతిధ్వనించాయి. ధర్మగిరివేద విజ్ఞానపీ ఠం పండితుడు కె.రామానుజాచార్యులు, అనంత గోపాలకృష్ణ, మారుతి శ్లోక పారాయణం చేశారు.





## ప్రజలకు శుభాలుకలగాలి శ్రీవారి సేవలో న్యాయమూర్తులు

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటే శ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్‌రామ కృష్ణ, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరేంద్ర తెలిపారు. స్వామివారి దయతో అంతా మంచి జరుగుతుందని ఆకాంక్షించారు. ఆదివారం ఉద యం ఇద్దరు న్యాయమూర్తులు కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. వీరికి టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ స్వాగతం పలికి విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో వెంకన్న దర్శ నం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆరోగ్యం ఎలా ఉందంటూ ఎన్టీఆర్ రాజును పలకరించిన నందమూరి కుటుంబం

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు, ఆయన కుటుంబానికి అత్యంత సన్నిహితుడు తిరుమల ఎన్టీఆర్‌రాజును ఆది వారం నందమూరి కుటుంబం పరామర్శించింది. చిత్తూరుజిల్లాలో తిరుమలలో ఎన్టీఆర్‌రాజు కుటుం బంతో నందమూరి కుటుంబానికి మంచి సాన్ని హిత్యం ఉంది. తిరుమలకు వచ్చిన ప్రతి దఫా ఎన్టీఆర్ రాజును పరామర్శించడం పరిపాటి. ఆదివారం నందమూరి మోహన్ కృష్ణ కుటుంబంతో వచ్చి ఎన్టీఆర్‌రాజును కలసి, ఆయన ఆరో గ్యంపై ఆరాతీశారు. కాగా టిడిపికి ఈ కుటుంబంతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి.



# మరలా అధికారం మాదే

## బాబుతో పొత్తులు పెట్టుకున్న వారు పశ్చాత్తాప పడక తప్పదు: మంత్రి పెద్దిరెడ్డి



ఆదివారం కుప్పంలో మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**కుప్పం, మార్చి 10 ప్రభాతవార్త :** ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు రాజకీయ వికలాంగుడని రాష్ట్ర అటవీ,గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి నూతన మున్సిపల్ కార్యా లయం, రాజన్న క్యాంటీన్, పిఏసిఎస్ కార్యాల యాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు పొత్తులు లేకుండా ఎన్నికల బరిలో దిగరని విమ ర్శించారు. అందుకే ఆయన కర్రలతో కలసి నిలు స్తున్నారన్నారు. తాము సింగిల్‌గానే పోటీ చేస్తా మని మరలా అధికారం తమదేనని పేర్కొన్నారు. ప్రజలు కూడా సిఎం జగన్ పట్ల సానుకూలంగా మరోమారు బలపరచాలని ఉన్నారన్నారు. 2019లో ఇచ్చిన హామీలను తు.చ.తప్పక అమలు చేశారన్నారు. అందుకే తమ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతి ఇంటికి వెళ్లి ఓట్లు అడిగే భరోసాను సిఎం జగన్ కల్పించారన్నారు .కానీ చంద్రబాబు తన పార్టీ అభ్యర్థులకు అలాం టి భరోసా ఇవ్వలేదన్నారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీలిచ్చి అధికారంలో వచ్చాక వాటిని అమలు చేయక కాలయాపన చేసి మాట నిలబెట్టుకోలేకపోయారన్నారు. ఎన్నికల వేళ తూతూమంత్రంగా పసుపు కుంకుమతో హడావుడి చేసి మాటనిలబెట్టుకోలేదన్నారు.సిఎం జగన్, చంద్రబాబు మధ్య తేడాను ప్రజలు గుర్తించారన్నారు. చెబితే చేస్తాడు జగన్ అనే నమ్మకం ప్రజల్లో కలిగిందన్నారు. చంద్రబాబు అబద్ధాలు చెప్పేందుకు సెన్సార్ లేదనే రీతిలో పుంఖాలు పుంఖాలుగా దొంగ హామీలిచ్చి ఎన్ని కల్లో పొత్తులతో గెలవాలని చూస్తున్నారన్నారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత చంద్రబాబు తో పొత్తులు పెట్టుకున్న వారు సైతం పశ్చాత్తాపం పడక తప ్పదని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపి రెడ్డెప్ప, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, పరిశీలకుడు రెడ్డెప్ప, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచూకీ దొరకని బెంగళూరు వృద్ధుడు తిరుమల పోలీసులు కేసు నమోదు



**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొం డల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన కర్నాటకరాష్ట్రం నీలమంగల బెంగుళూరు రూరల్ ప్రాంతానికి చెందిన హనుమంత రాయప్ప(64) ఆచూకీ తెలియని ఘటన ఆలస్యంగా ఫిర్యాదు అందింది. జనవరి 29వతేదీ తిరుమలకు వచ్చిన ఆయన కుటుంబం దేవుని దర్శనానికి వైకుంఠం-క్యూకాంప్లెక్స్‌లో ప్రవేశిం చారు. కంపార్టుమెంట్‌లో వేచివున్న సమయంలో ఆయన మూత్రవిసర్జనకు సమీపంలోని బాత రూమ్‌కు వెళ్ళాడు. అదే సమయంలో కంపార్టు మెంట్ గేట్‌తెరచి దర్శనానికి వదలిపెట్టడంతో హనుమంతరాయప్ప కుటుంబం హడావిడిగా క్యూలైన్లో వెళ్ళిపోయారు. స్వామివారిని దర్శనం చేసుకుని తిరిగి వెలుపలకు వచ్చినా ఆయన ఆచూకీ తెలియలేదు. ఆయన కుమారుడు సిద్ద రాజు తిరుమల, తిరు పతితోబాటు బెంగ ళూరు, బంధువుల ఇళ్ళ లో వెదికినా ఫలితం లేక పోయింది. తప్పి పోయిన వృద్ధుని ఆచూకీ కోసం తిరుమలకు చేరు కున్న సిద్ధరాజు తిరు మల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తిరు మల సిఐ విజయ కుమార్ కేసు నమోదు చేశారు.

వృద్ధుని ఆచూకీ తెలిస్తే 0877-2289027, 9440796771 నంబర్లకు సమా చారం అందించాలని కోరారు.



అధికార నందిపై స్వామి, కామధేనుపై అమ్మవారు

## అధికార నంది-కామధేనువు వాహనాలపై స్వామి అమ్మవార్లు

**శ్రీకాళహస్తి-ప్రభాతవార్త**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆది వారం ఉదయం భోళాశంకరుడు అధికార నంది వాహనంపై, అమ్మవారు కామధేను వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాధారణంగా ఉద యం 11గంటలకు ఉత్సవం ప్రారంభం అయ్యిం ది. సుమారు మూడు గంటల పాటు పట్టణంలో ఉత్సవం సాగి భక్తుల పూజలు అందుకుంది. ఆదివారం రాత్రి తెప్పోత్సవం ఘనంగా నిర్వ హించిన అధికారులు ఆదివారం అధికార నంది, కామధేను వాహనాలపై ప్రతిష్టించి ఉత్సవం జరిపారు. త్రినేత్రుని ఎంతో చక్కగా అలంకరిం చారు.శాస్త్రోక్తంగా మేళతాళాలు మంగళవాయి ద్యాలతో శివయ్యగోపురం గుండా స్వామి అమ్మ వార్లను వాహనాల మండపం వద్దకు తెచ్చారు. దివ్యాలంకార భూషితురాలైన అమ్మవారిని కామధేనువాహనంపై ప్రతిష్టించి భక్తులకు దర్శనం కల్పించారు. మండుటెండలో వాహన సేవ సాగింది. అయితే ముందుగా దేవస్థానం ట్యాంకర్‌తో రోడ్లమీద నీటిని చల్లుకుంటూ ముందుకు సాగారు.ఉత్సవాల్లో ఏడవ రోజు స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో రాజేష్ గురుకుల్, సురేష్‌గురుకులు, ఎంతో చక్కగా అలంకరించారు.ఉత్సవానికి ముందు వివిధ సంప్రదాయ నాట్యబృందాలు,కోలాటాలు, గెరిగే, పంచవాయిద్యాలు, బ్యాండుమేళాలు వెళు తుండగా బాణసంచాను కాలుస్తూ ముందుకు సాగించారు.పట్టణంలో తన భక్తుల నుంచి నైవేద్యాలు,హారతులందుకుంటూ కైలాస నాథుడు సాగారు. ఉత్సవ ఉభయదారులు వెంట రాగా ఉత్సవం ముందుకు సాగింది.

ఉత్సవంలో ఎన్నో మెలుకువలతో టెంపుల్ సూపరిటెండెంట్ లోకేష్‌బాబు, టెంపుల్ ఇన్స్పె క్టర్ హరి యాదవ్ దఫేదారు సుబ్బయ్యలు పర్యవేక్షించుకుంటూ సాగించారు. ఉత్సవం తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్ర హారం, నగరివీధి, బజారువీదుల మీదుగా సాగింది.

## నేటి నుంచి రంజాన్ మాసం!

### రేపటి నుంచి ఉపవాసదీక్షలు

**శ్రీకాళహస్తి, మార్చి 10 ప్రభాతవార్త:** రేపటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుంది. నెల వంకను చూసిన వెంటనే తరావీహ్ నమాజ్‌ను ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి రంజాన్ మాసం ప్రారంభం కావచ్చునని భావిస్తున్నారు.ఈ మేరకు ఏర్పాట్లులో నిర్వాహకులు తలమునకలై ఉన్నారు.సోమవారం రాత్రి నుంచి దివ్యఖుర్‌ఆన్‌ను పఠిస్తూ తరావీహ్ నమాజులు మంగళవారం నుంచి ఉపవాసదీక్ష లను చేపట్టనున్నారు. వేసవి కాలంలో వచ్చిన ఈ రంజాన్ ఉపవాసదీక్షల్ని అకుంఠిత దీక్షతో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**పండగల్లో మొదటిది రంజాన్:** ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆచరించే పండుగల్లో మొదటిది రంజాన్.రంజ్ అంటే దహించటమని అరబ్బిలో అర్థం. జాన్ అంటే ప్రాణమంటారు. అంటే మాన వునిలోని చెడును దహింపజేయటమని అర్థం. మానవుడు నిత్యం పాపాల్ని చేస్తూ జీవితాన్ని గడుపుతుంటాడు. అయితే తాను చేసే తప్పుల్ని మన్నించి ఇక మీదట తాను దైవ మార్గాన నడు చుకుంటానని అల్లాహ్ వద్ద దీనవదనంతో, అశ్రునయనాలతో మోకరిల్లి క్షమాబిక్ష అడిగే పవిత్ర మాసం రంజాన్ అంటారు. ఈ నెలలో తాను ఆచరించే ఆధ్యాత్మిక చింతనకు ఒక్కొక్క మంచిపనికి 70రెట్లు ప్రతిఫలం లభిసు ్తంది. మానవుడు ఆచరించాల్సిన ఐదుసూత్రాల్లో నాలుగు ఆచరించే అవకాశం లభించిందని చెప్ప వచ్చు. ఈమాన్ (కలిమా,)నమాజ్,రోజా, జకాత్ ల ఆచరణకు రంజాన్ మాసంలో ఎంతో ప్రాధా న్యత ఉంది. అయితే హజ్ అనేది ఐదో సూత్రం ఇది ధనవంతులు నిర్వహించే అవకాశం ఉంది. కాబట్టి దీనిని బక్రీద్ మాసంలో అవకాశం కల్పిం చబడింది.దీనివల్ల మానవుడు సంపూర్ణ మాన వతా వాదిగా, మానవరూపంలోని దైవదూత గుణసంపన్నుడుగా పరివర్తన చెందాలన్నది లక్ష్యం.అందుకే అల్లాహ్ సృష్టిలో ఏ జీవరాశికి ఇవ్వనటువంటి బుద్ది కుశలత,విచక్షణ మానవునికి ప్రసాదించాడు.

**దివ్య ఖుర్‌ఆన్ అందిన దివ్యమాసం!:** ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే 'దివ్యఖుర్‌ఆన్' మానవాళికి అందిన దివ్యమాసం రంజాన్.ఈ రోజు ప్రాధాన్యతకు సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో సూరాయే ఖదర్‌లో పేర్కొన్నారు. ముస్లింలు పవిత్రంగా భావించే మరో మూడు గ్రంధాలు, ఇంజీల్, తవారత్, జబుర్‌లలో కొన్ని అంశాలను సవరణలు చేసారు.

**తరావీహ్ ప్రాధాన్యత:** రంజాన్ మాసానికి ముందు షాబాన్ మాసం వస్తుంది.ఈ మాసం దైవ ప్రవక్తమహమ్మద్ సొల్లాలాసొల్లం సూచించే మార్గదర్శకాలకు అవకాశం అయితే రంజాన్ మాసం వస్తుందనే ముందు పిలుపుగా చెప్ప వచ్చు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఆచరిం చే నమాజుల్లో రాత్రి వేళల్లో నిర్వహించే తరా వీహ్ నమాజ్ ఎంతో ప్రాముఖ్యత సంతరించు కుంది. ప్రతి ఒక్కరు రాత్రి వేళల్లో దివ్యఖుర్ ఆన్‌లోని 30కాండాల్లో ఒక్కొక్క కాండాన్ని పఠి స్తారు.ఈనమాజ్‌లను ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా ఆచరిస్తారు. ఉత్తర భారత దేశంలో ఒక నెలలో పది సార్లు దివ్యఖుర్ ఆన్‌ను పఠించి తరావీహ్ నమాజుఆచరిస్తారు. కానీ తిరు పతి జిల్లాలోనిమసీదుల్లో రోజుకొక కాండం చొప్పు న పఠిస్తారు.



అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందిస్తున్న టిటిడి ఇఓ ధర్మారెడ్డి

## శివయ్యకు పట్టు వస్త్రాలు

### ఇది పూర్వజన్మ సుకృతం: టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**శ్రీకాళహస్తి,మార్చి 10 ప్రభాతవార్త:** టిటిడి సం ప్రదాయాలకు, సంస్కృతికి,ధార్మికతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని టిటిడి ఇఒ ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన వేదపం డితులు, డెప్యూటీ ఇఒ లోకనాథంతో కలసి శివయ్యకు పట్టు వస్త్రాలు అందించారు. శ్రీకాళహ స్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా టిటిడి కళ్యాణో త్సవానికి సారె అందించే సంప్రదాయం ఉంది. ఈ నేపధ్యంలో ఆదివారం టిటిడి ఇఒ దంపతులు సంప్రదాయ బద్ధంగా పట్టువస్త్రాలను తెచ్చారు. పట్టు వస్త్రాలను బిక్షాల గాలిగోపురం నుంచి ఊరేగింపుగా రంగుల గోపురం, పాతాళవి నాయకుడు ఆలయం నుంచి కంచుగడప నుంచి అలంకార మండపం వద్దకు తీసుకొచ్చారు.అక్కడ ఆలయ అర్చకులు,అలంకార గురుకుల్స్‌కు పట్టు వస్త్రాలను అందించారు. తరువాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ ధర్మారెడ్డి విజయస్థంభం వద్ద మాట్లా డుతూ శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు అం దించటం పూర్వజన్మ సుకృతమన్నారు. ముల్లో కాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో ఉన్నంత సేపు ప్రశాంత అనుభూతి కల్గుతుం దన్నారు. భక్తుల సేవల్లో నిమగ్నమై సుపరిపాలన అంది స్తున్న ఛైర్మెన్ అంజూరు శ్రీనివాసులును అభినం దించారు. ఇఒతో పాటు శ్రీకాళహస్తి ఆర్‌డిఒ రామారావు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధ నరెడ్డి తనయుడు బియ్యపు అకర్ష రెడ్డి, ధర్మక ర్తల మండలి సభ్యులు హాజరయ్యారు. ఇఒ నాగేశ్వరరావు,ఛైర్మెన్ శ్రీనివాసులు వ్యక్తిగతంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏర్పాట్లను ఎఇఒ ధనపాల్ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం పర్యవేక్షించారు.వారికి స్వాగతం పలికిన వారిలో స్థానిక ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత,రమాప్రభ, రాము గుప్తా తదితరులు స్వాగతం పలికారు.

వార్త

దేశ భక్తులెప్పుడూ దేశం కోసం తాము మరణిస్తామంటారు. కానీ ఎవరినైనా చంపుతామని మాత్రం అనరు.

-బర్ట్రండ్ రస్సెల్

# సంస్కరణల దిశగా 'భద్రతా మండలి'!

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు రావాలని కోరుతున్న దేశాల్లో భారత్ ముందునిలిచింది. వాస్తవానికి సంస్కరణలు, ప్రక్షాళన జరగాలన్న నినాదం కూడా భారత్‌నుంచే ప్రారంభం అయింది. భద్రతా మండలిలో ఈ తీర్మానం ప్రవేశపెట్టినా అధ్యక్ష స్థానంలో ఉన్న అగ్రరాజ్యాలు వీటిని వీటో చేయడం అనేది పరిపాటిగా మారుతోంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈసాంప్రదాయానికి తెరదించి సంస్కరణలు అమలుచేయడంతోపాటు కొత్త దేశాలకు శాశ్వత సభ్యత్వం అనేది కల్పించాలన్న డిమాండ్ ఎప్పటినుంచో వినిపిస్తోంది. అందుకు తగినట్లుగానే భారత్‌కు తోడుగా బ్రెజిల్, జర్మనీ, జపాన్ దేశాలు నిలిచాయి. సర్వప్రతినిధుల సభనుంచే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోవాలని సూచించింది. అంతర్‌ప్రభుత్వాల సంప్రదింపుల్లో పాల్గొన్న భారత్ భద్రతా మండలి సంస్కరణలు జరిగి తీరాల్సిందేనని పట్టుబట్టింది. సంతోషకరమైన విషయం ఏమిటంటే సమితిలోని శాశ్వత రాయబారి ప్రవేశపెట్టిన ఈ ముసాయిదా ప్రతిపాదనకు సర్వప్రతినిధులసభలో కూడా మెజార్టీ మద్దతు లభించింది. జి4 ముసాయిదానే ప్రతినిధులసభలో కూడా అందచేసారు. భద్రతా మండలిలోప్రస్తుతం ఉన్న 15నుంచి25 మంది సభ్యులు లేదా 26కి పెంచాలని, అందులోనూ ఆరుగురుశాశ్వత, ఐదుగురు తాత్కాలిక సభ్యులను చేర్చుకోవాలని సూచించింది. ఆరుగురు కొత్తసభ్యుల్లో ఇద్దరుచొప్పున ఆఫ్రికా దేశాలు, ఆసియా పసిఫిక్‌దేశాలు, ఒకరు లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాలు, మరొకరు యూరోపియన్ ఇతర దేశాల నుంచి ఉండాలని భారత్‌చేసిన ప్రతిపాదనలకు భారీ మద్దతు లభించడం గమనార్హం. రెండు కేటగిరిల్లో కూడా ఇప్పుడున్న మెజార్టీ దేశాలు భద్రతా మండలిలో సభ్యత్వాన్ని పొందలేకపోతున్నాయి. అందువల్లనే సంక్లిష్ట సమయాల్లో మండలిపరంగా ఎలాంటి సాయం నైతిక మద్దతును ఈదేశాలు ముఖ్యంగా దక్షిణాది దేశాలు అందుకోలేకపోతున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించాలంటే ఎంతో కీలకమైన భద్రతామండలిని సంస్కరించాల్సిన సంగతి వాస్తవమే. సుదీర్ఘకాలంగా వస్తున్న ఈ డిమాండ్‌కు ఆసియా అగ్రరాజ్యం చైనా మోకాలడ్డుతున్నది కూడా సభ్యదేశాలకు తెలియంది కాదు. 1945నుంచి కూడా ప్రపంచ వ్యాప్తంగా భారీ మార్పులు సంభవించాయి. ఈమార్పులప్రభావం భద్రతామండలిపరంగా లేవన్నది జగద్విదితం. ప్రత్యేకించి ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాలతోపాటు గ్లోబల్ సౌత్‌కు ప్రాతినిధ్యమే లేకుండాపోతున్నది. అందువల్లనే శాశ్వత కేటగిరిలో సభ్యత్వం కూడా పెరగాలన్నదే భారత్ ఆకాంక్ష. అదే వీటో అధికారాలపైకూడా భారత్ తన ముసాయిదాలో ప్రస్తావించింది. కీలక నిర్ణయం ప్రకటించేంతవరకూ వీటోప్రయోగించే అధికారాలకు కత్తెర వేయాలని సూచించింది. అయితే వీటోకు భద్రతా మండలిలో సంస్కరణలకు పొంతనలేదని, సంస్కరణలు కొనసాగించాలన్నదే భారత్ వాదనగా ఉంది. ఈ వీటో ప్రయోగంతో కీలకమైన తీర్మానాలు అగ్రరాజ్యాలకు రుచించకపోవడంతో పక్కకుపోతున్నాయి. ప్రస్తుతం కేవలం ఐదుదేశాలు మాత్రమే మండలిలో శాశ్వతసభ్యులుగా ఉన్నాయి. చైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్, అమెరికా దేశాలు వీటికే వీటో అధికారాలున్నాయి. ప్రత్యేకించి పాక్ విషయానికి వస్తే భారత్‌చేసిన ఏతీర్మానాన్ని అయినాసరే చైనాఅడ్డుకుంటూ వస్తోంది. ఏ ఒక్క దేశం అడ్డుచెప్పినా తీర్మానం ఆమోదం పొందడం జరగదన్నది కూడా అన్ని దేశాలకు తెలుసు. అందువల్లనే వీటో అధికారాల్లో సడలింపులు ఉండాలని భారత్ డిమాండ్‌చేస్తూ వస్తోంది. ఈఐదు దేశాలుకాకుండా మిగిలిన పదిదేశాలు తాత్కాలిక సభ్య దేశాలుగా మాత్రమే కొనసాగుతున్నాయి. రెండేళ్ల కాలంపాటు ఉంటాయి. ఎలాంటి వీటో అధికారాలు వీటికి ఉండవు. వచ్చే ఏడాది 80వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఐక్యరాజ్య సమితి ఈ దిశగా ముందు కార్యాచరణను ప్రారంభిస్తేగ్లోబల్‌సౌత్‌కు ప్రాధాన్యతను పెంచినట్లవుతుంది. జి4దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించేందుకు ఫ్రాన్స్, అమెరికా, ఎప్పటినుంచో మద్దతిస్తున్నాయి. రష్యా కూడా భారత్‌కు శాశ్వతసభ్యత్వం కల్పించే ప్రతిపాదనకు వ్యతిరేకించబోద న్నదికూడా తెలిసిందే. అదే స్థాయిలో బ్రిటన్‌కూడా కొనసాగుతుంది. ఎటొచ్చీ చైనాతో చిక్కుసమస్య వస్తోంది. భారత్‌కు శాశ్వత సభ్యత్వంకల్పిస్తే మనకు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌కు కూడా శాశ్వతసభ్యత్వం కల్పించాలన్న మడతపేచీ తీసుకు వస్తోంది. దీనికితోడు ఉగ్రవాదంపై పాకిస్థాన్‌పరంగా ఎలాంటి తీర్మానం ప్రవేశపెట్టినా మోకాలొడ్డుతూవస్తోంది. తనకున్న అసాధారణ వీటో అధికారాలతోనే చైనా ఈదుందుడుకు చర్యలకుపాల్పడుతోంది. కొంతలోకొంత రష్యాఅడ్డుకుంటున్నప్పటికీ చైనా ధోరణిఏమాత్రం మారటంలేదు. అణుకూటమిలో కూడా భారత్‌చేరికను అడ్డుకుంటూ వస్తున్నచైనా వైఖరి మారనంతకాలం భారత్‌తోపాటు ఆసియా పసిఫిక్‌దేశాలకు భద్రతా మండలిపరంగా ఎలాంటిమద్దతు లభించదన్నదిమాత్రంనిర్వివాదాంశం. ఈవైఖరి దక్షిణాది ప్రపంచానికి ఎప్పటికైనా ముప్పుతెచ్చి పెట్టేదే. ఈ ధోరణికి అడ్డుకట్టవేయకపోతే భవిష్యత్తులో దక్షిణాదిప్రపంచానికి సమితి భద్రతామండలిలో చోటుదక్కడం కూడాకష్టమే. రెండోప్రపంచ యుద్ధం కాలంనాటి సభ్యత్వమే ఇప్పటికీ కొనసాగుతూ, మారిన ప్రపంచ అవసరాలకు, భౌగోళిక స్వరూపానికి అనుగుణంగా భద్రతా మండలిని సంస్కరించుకోకపోతే అంతర్జాతీయంగా ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లకు ఎప్పటికీపరిష్కారం లభించదన్నది శాశ్వత సభ్యదేశాలు గుర్తుంచుకోవాల్సిన తరుణం వచ్చింది.

# పోషకాహార లోపమే అనారోగ్య సమస్యలకు మూలం

**బాలికల్లో పౌష్టికాహార లోపాలు ఎక్కువగాఉన్నాయి. ఇది వారిపట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. మనదేశంలో ఉన్నపరిస్థితికి భిన్నంగా చైనా, వియత్నాం, సెనగల్, థాయ్‌లాండ్, బ్రెజిల్, రష్యా, బ్రిటన్ లాంటి దేశాలు 2023 నాటికి పోషకాహార విషయంలో ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలు సాధించే దిశగా ఉన్నాయి. అయితే భారత్ మాత్రం ప్రస్తుతం సాధిస్తున్న ప్రగతితో పౌష్టికాహార రంగంలో సహస్రాబ్ది లక్ష్యాన్ని సాధించాలంటే 2040వరకూ ఆగాల్సిందేనని నిపుణులు చెబుతు న్నారు. పౌష్టికాహార లోపాలవల్ల ఏర్పడే భౌతిక, ఆర్థిక, విజ్ఞాన పరమైన నష్టం దేశస్థూల దేశీయోత్పత్తిలో మూడు శాతం ఉంటుందని అంచనా. పౌష్టికాహార లోపాలను సరిదిద్దడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయి.**



కామిడి సతీష్ రెడ్డి

భారతదేశంలో పౌష్టికాహార లోపాలున్న పిల్లలు అధికంగా ఉండటం దేశ భవిష్యత్తుకు అనారోగ్యకరంగా మారింది. దేశంలో ఆరేళ్లలోపు పిల్లలు 22 కోట్ల మంది ఉన్నారు. రాబోయే కాలంలో వివిధ రంగాల్లో సేవలు అందించే ఈతరం ఆరోగ్యంపైనే దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజ పురోభివృద్ధి ఆధారపడి ఉంది. వేగంగా మారుతున్న ప్రపంచంలోఅన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న తరుణంలో ఇప్పటికే అనేకమంది బాలలు పౌష్ఠికాహార లోపంతో బాధపడుతున్నారు. భారతదేశంలో ఆకలి, పౌష్టికాహార లోపాలపై ఇటీవల విడుదలైన నివేదిక అందరిని కూడా స్పందించేలా చేసింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, పౌరవేదిక పౌష్టికాహార లోపాలపై నివేదికను తయారు చేసింది. దేశంలోని అయిదేళ్లలోపు పిల్లల్లో ఇప్పటికీ 44.3శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారని ఈ నివేదిక పేర్కొంది. పౌష్ఠికాహార లోపాలపై ఇంతకుముందున్న సాధికారిక నివేదికలు, జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే-3 జిల్లా స్థాయిలో 2021-23లో జరిపిన గృహ సర్వేలు తెలిపాయి. వాస్తవానికి ఈ సర్వేలతో పోలిస్తే పౌష్టికాహార లోపాలతో బాధపడుతున్న పిల్లల సంఖ్య ప్రస్తుతం తగ్గింది. 2021-23లో జిల్లా స్థాయి సర్వేలో ఇలాంటి తక్కువ బరువున్న పిల్లలు53.1శాతంగా వెల్లడైంది. మూడో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలోని పిల్లల్లో 46శాతం తక్కువ బరువుతో ఉన్నారు. ఈ సర్వేను భారత ప్రభుత్వానికి చెందిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నిర్వహించింది. దేశంలోని మూడేళ్లలోపు ప్లిలల్లో 47శాతం తక్కువ బరువుతో ఉన్నారని ఐక్యరాజ్య సమితికి చెందిన యూనిసెఫ్ అంచనా వేసింది. ప్రపంచంలోని మొత్తం పౌష్ఠికాహార లోపాలతో ఉన్నపిల్లల్లో మూడోవంతు మనదేశంలోనే ఉన్నారు. అయితే అధిక వృద్ధి రేటుతో ఆర్థిక వ్యవస్థ పరుగులు తీస్తున్న కాలంలో కూడా 42శాతం మంది పిల్లలు పౌష్టికాహార లోపాలలో తక్కువ బరువుతో ఉండటం ఆందోళన కలిగించే అంశం. ఇప్పటికీ 59 శాతం పిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల లేదు. ఈ సమస్య సగం మంది పిల్లల్లో మరింత ఎక్కువగా ఉంది. దీని ఆధారంగా ఆరోగ్యం, ముఖ్యంగా పిల్లల పౌష్టికాహార సమస్యలపై విధానపరంగా ఎలాంటి ప్రాధాన్యముందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఆహార సంక్షోభం, ప్రపంచ ఆర్థిక మాంద్యం ఇప్పటికే తీవ్రంగా ఉన్న పౌష్టికాహార సవాళ్లను మరింత జటిలం చేశాయని నివేదికలు తెలుపుతున్నాయి. పిల్లల్లోనే కాదు, తల్లుల్లో కూడా తీవ్ర పౌష్టికాహారలోపాలున్నాయని వివిధ అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. దేశం సాధిస్తున్న వృద్ధి రేటుతో పోలిస్తే, భారతదేశం సాధించాల్సిన దానిలో కేవలం సగం మేరకే పౌష్టికాహార రంగంలో సాధించింది. దేశంలోని మొత్తం మహిళల్లో మూడోవంతు తక్కువ బరువుతో ఉన్నారు. సూక్ష్మ పోషకాల లోపాలుచాలాతీవ్రంగా ఉన్నాయి. దేశంలోని పిల్లల్లో 80శాతం, మహిళల్లో 56 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. పోషకాహార రంగంలో కూడా తీవ్రస్థాయిలో సామాజిక, ఆర్థిక అంతరాలున్నాయి. సామాజిక, ఆర్థిక అసమానతలు, పౌష్టికాహార లోపంకేవలం ఆరోగ్య పరమైన సమస్య మాత్రమేకాదు. వ్యవస్థలో ఉన్న లోపాలకు, ఆరోగ్యపరమైన లోపాలకు మధ్య స్పష్టమైన సంబంధం ఉందని వివిధ పరిశోధనలు తెలుపుతున్నాయి ఇతర అన్నిరంగాల్లో మాదిరిగానే పౌష్టికాహార లోపాల్లోను అణగారిన వర్గాల ప్రజలు తీవ్ర స్థాయిలో వెనుకబడి ఉన్నారు. దేశంలో ఉన్న ఇతర కులాల పిల్లలతో పోలిస్తే షెడ్యూల్డ్ కులాలు, తెగల పిల్లల్లో తక్కువ బరువున్న పిల్లులు 14 నుంచి 20శాతం వరకూ అధికంగా ఉన్నారు. అదే విధంగా పౌష్టికాహార లోపాలను తగ్గించడం కూడా ఈవర్గాలప్రజల్లో



మందకొడిగా సాగుతోంది, తక్కువ విద్యాస్థాయి ఉన్న తల్లులున్న కుటుంబాల్లోని పిల్లల్లో పౌష్టికాహార లోపాలు మరింత ఎక్కువగా ఉన్నాయి. బాలికల్లో పౌష్టికాహార లోపాలు ఎక్కువగా ఉన్నాయి. ఇది వారిపట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. మనదేశంలో ఉన్నపరిస్థితికి భిన్నంగా చైనా, వియత్నాం, సెనగల్, థాయ్‌లాండ్, బ్రెజిల్, రష్యా, బ్రిటన్ లాంటి దేశాలు 2023 నాటికి పోషకాహార విషయంలో ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలు సాధించే దిశగా ఉన్నాయి. అయితే భారత్ మాత్రం ప్రస్తుతం సాధిస్తున్న ప్రగతితో పౌష్టికాహార రంగంలో సహస్రాబ్ది లక్ష్యాన్ని సాధించాలంటే 2040వరకూ ఆగాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. పౌష్టికాహార లోపాలవల్ల ఏర్పడే భౌతిక, ఆర్థిక, విజ్ఞానపరమైన నష్టం దేశస్థూల దేశీయోత్పత్తిలో మూడు శాతం ఉంటుందని అంచనా. పౌష్టికాహార లోపాలను సరిదిద్దడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయి. సమీకృత బాలల అభివృద్ధి సేవల పథకం (ఐ.సి.డి.ఎస్), మధ్యాహ్న భోజన పథకం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్(ఎన్.ఆర్.హెచ్.ఎం), గర్భిణుల, బాలల ఆరోగ్య కార్యక్రమం మొదలైనవి. అలాగే రాష్ట్రప్రభుత్వాలు చౌక బియ్యం పథకం లాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. సమీకృత బాలల అభివృద్ధి సేవలపథకాన్ని 1975లో ప్రారంభించారు. ఈపథకం ముఖ్యఉద్దేశాలు ఆరేళ్లలోపు బాలల సమగ్ర అభివృద్ధి సాధించడం, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారాన్ని, ఆరోగ్య విద్యను అందించడం. ఇది 33 ప్రాజెక్టులు, 4,891 అంగన్‌వాడీ కేంద్రాలలో మొదలైంది. ఇప్పటివరకు 7,076 ప్రాజెక్టులను ఆమోదించారు. 19లక్షల అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచారు. ఈ పథకం కింద లబ్ధి పొందుతున్న వారి సంఖ్య 959.22 లక్షలు. ప్రజల పౌష్టికాహార స్థాయిని పెంచే విషయంలో వ్యవసాయ అభివృద్ధి కీలమైంది. ఎందుకంటే ఇప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం పాత్ర ప్రధానమైంది. దేశంలోని మొత్తం శ్రమశక్తి 52 నుంచి 58 శాతం వ్యవసాయ రంగంలోనే ఉన్నారు. ప్రజలు పౌష్టికాహార భద్రతకు, వ్యవసాయ అభివృద్ధి వ్యూహాలకు మధ్య సమన్వయాన్ని సాధించాలి. ఆహార పంటల సాగుకు అవసరమైన ప్రోత్సహకాలను ఇవ్వాలి. పోషక విలువలున్న పంటల సాగుకు ప్రోత్సాహకాలు, పెట్టుబడులను సమకూర్చాలి. ఆహార ద్రవ్యోల్బణంకూడా పౌష్టికాహార లోపాలకు కారణమవుతోంది. దేశంలోని 30 శాతం కుటుంబాలకు పెరుగుతున్న ధరలవల్ల ఆహార వినిమయాన్ని తగ్గించుకోవాల్సి వచ్చింది. దేశంలోని 29 శాతంపిల్లలు రోజంతా ఆహారం లేకుండా ఉంటున్నారని 'సేవ్ ది చిల్డ్రన్ ఇంటర్నేషనల్ అనే స్వచ్ఛంద సంస్థ జరిపిన సర్వేలో వెల్లడైంది. ప్రజల ఆహారభద్రతను రక్షించడంలో ఆహారద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం కీలకం. పౌష్టికాహారలోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్యమాత్రమే కాదు. వ్యక్తి, కుటుంబం, సమాజంపై ఇది విస్తృత దుష్ప్రభావాన్ని చూపుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ఈలోపాలు ఆర్థికాభివృద్ధిని దెబ్బతీస్తాయి. పేదరికాన్ని పెంచుతాయి. పేదరికం, పౌష్టికాహార లోపాలు అనేవి విషవలయాలుగా మారతాయి. పౌష్టికాహార సమస్య సంక్లిష్టమైంది. బహుముఖమైంది. కేవలం ఒకే రంగంపైనే దృష్టి కేంద్రీకరించడం లేదా ఒకే రకమైన కార్యక్రమాన్ని అమలు చేయడం వల్ల ఈ సమస్యను ఎదుర్కోలేం. అనేక అంశాలు ఈ సమస్యపై ప్రభావాన్ని చూపుతాయి. ఇందులో ముఖ్యమైనవి కుటుంబ స్థాయిలో ఆహార భద్రత, నిరక్షరాస్యత ముఖ్యంగా మహిళల్లో నిరక్షరాస్యత, ఆరోగ్యసేవలు చాలినంతగా, సరిగా అందుబాటులో లేకపోవడం, సురక్షిత మంచినీరు, పారిశుద్ధ్యసేవలు, పర్యావరణ పరిస్థితులు, కొనుగోలు శక్తి అందుబాటులో లేకపోవడం. అందువల్ల సంబంధిత రంగాలన్నింటినీ కలుపుకుని పౌష్టికాహార సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాన్ని రూపొందించాలి. ప్రస్తుతం గ్రామ స్థాయిలో అంగన్వాడీ సెంటర్ల ద్వారా బాలింతలకు, గర్భిణి మహిళలకు బాలమృతం లాంటి పొడి, పప్పులు, కోడిగుడ్లు, ప్రతిరోజు అందజేస్తూ వున్నారు. అంగన్వాడి పిల్లలకు రోజు గుడ్డు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారానికి మూడు గుడ్లు, పప్పులు, ఆకు కూరలు, కూరగాయలతో తయారు చేసిన వేడి ఆహారాన్ని పెడుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో అరటి పండు, గుడ్డు, రాగి లడ్డు, బిస్కెట్లు లాంటివి ఇస్తూ పిల్లలకు బలవర్ధక ఆహారం పెడుతూ వున్నారు. ముఖ్యంగా ఆదివాసీ మహిళలు, ఆదివాసి ప్రజలు ఆరోగ్యం పట్లనిర్లక్ష్యం వహిస్తూ పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. విటమిను లోపం ప్రధానంగా వుంది. దేశవ్యాప్తంగా ప్రతిఒక్కరికి ఆరోగ్యపరీక్షలు నిర్వహించి గోలీలు, మాత్రలు అందించాలి. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ నమోదు చేయాలి. ప్రజల్లో పౌష్టికాహారం పట్ల విస్తృత ప్రచారం చేయాలి. •

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

న్యాయం గెలవడానికి ఒక్క కారణం చాలు. అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.



తిరువళ్లువర్

# ప్రజావాక్కు



## నాణ్యమైన ఆహారం అందించాలి

భారతదేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ రైల్వే. కొంత కాలంనుంచి రైల్వేల్లో ప్రయాణికులు తినడానికి ఆహారాన్ని ఆర్డర్ చేసినప్పుడు అందులోని సిబ్బంది వంట చేసే క్రమంలోనాణ్యతాప్రమాణాలు పాటించకుండా ఆహారాన్ని వండడం వల్ల అందులో ఏదో ఒక క్రిమి కీటకాలు, పురుగులు, బొద్దింకలు మొదలైనవి దర్శనమిస్తున్నాయి. దీని వల్లప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైలు ప్రయాణంచేసే వారు ఎక్కువ దూరం వెళ్లడం మూలంగా ఇంటివద్ద నుంచి తీసుకొచ్చిన ఆహారం పాడవుతుందని రైళ్లల్లోనే తినడానికి మొగుచూపుతున్న క్రమంలో రైల్వేశాఖ అధికారులు మాత్రం ఇవేమి పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. నిత్యం కొన్నిలక్షల రూపాయల ఆదాయం ప్రయాణికుల వల్లే రైల్వేశాఖకి వస్తుంది. ఇకనైనా సంబంధిత అధికారులు రైళ్లల్లో ప్రయాణించే వారికి అందించేఆహారం విషయంలో నాణ్యతప్రమాణాలు పాటించి నాణ్యమైనభోజనాన్నిఅందించేలా చర్యలు తీసుకోవాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## అన్ని ఉత్త మాటలే

రైతులు, మహిళలు, పేదలు, మధ్యతరగతి, యువత వీరంతా మాపిల్లలు, మా పరివారం అంటుందిప్రభుత్వం. అయితే వారిపై దయ చూపకుండా ఎందుకు హింసిస్తున్నారు. ధరలు పెంచి వారి నడ్డి ఎందుకు విరుస్తున్నారు. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చి ఎందుకు మోసం చేశారు? ప్రతి రాజకీయ నాయకుడు చెప్పే మాట ఏమిటంటే ప్రజలే నా పిల్లలు వారే నా పరివారం , వారి సుఖ సంతోషాలే నాకు కావలసింది అని. అయితే ఈ మాటలు ఎప్పుడు నిజం కావు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## పొలాలకు సాగునీరు అందించాలి

రైతులు యాసంగి పంట కింద వేల ఎకరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నమ్ముకుని పెద్ద మొత్తంలో వరి సాగు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ వ్యవసాయానికి సాగునీరు అందించడం లేదు. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కొన్ని చోట్ల ఎండిపోయిన పంట పొలాల్లో పశువులను మేపుతున్నారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే రైతులకు సాగునీరు అందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదు

ఎడ్యుటెక్ మేకర్ ల్యాబ్స్ కృత్రిమమేధతో రూపొందించిన టీచర్ ఉపాధ్యాయులకు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదు. కేరళలోని కల్లబలం పట్టణం కెటిసిటి హయ్యర్ సెకండరీ స్కూల్ అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకంలో భాగంగా ఐరిష్ పేరుతో ఈ టీచరమ్మను తయారు చేశారు. కృత్రిమ మేధతో తయారు చేసిన ఈ టీచర్ కేరళలోనే కాక దేశంలోనే మొదటి టీచర్. స్పీకరు సాయంతో మూడు భాషల్లో మాట్లాడగల ఈ రోబో టీచర్ విద్యార్థులను ఎంతగానో ఆకర్షిస్తుంది. విద్యార్థులు అడిగే ప్రశ్నలకు స్పష్టంగా జవాబు చెప్పే ఈ టీచర్ చదువుకు సంబంధం లేని విషయాల జోలికి వెళ్లదు. ఎటువంటి ప్రశ్నలడిగినా ఇంటిపని ఇవ్వని ఈ టీచర్‌క్లాసంటే విద్యార్థులు ఉత్సాహం చూపిస్తున్నారు. కథలు చెప్పడమే కాక కోరితే కరచాలనం కూడా చేస్తుంది. బోధనలోఉపాధ్యాయులకు ఈ రోబోటీచర్‌సహాయపడుతుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## మత్తు వదిలించాలి

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నెలనెల మన్‌కి బాత్‌లో ఎన్నికల సభల్లో పార్టీ సమావేశాల్లో ఇంకా అనేక సందర్భాల్లో మాట్లాడుతుంటారు. ఆమాటలు సుతిమెత్తగా సౌమ్యంగా వినసొంపుగా ఉంటాయి. ప్రజలపై మత్తు మందులా పనిచేస్తున్నాయి. ఆ మత్తు ప్రభావంవల్ల ప్రజలు వాస్తవాలు తెలుసుకోలేకపోతున్నారు. ఆయన చెప్పే మాటలు నమ్ముతూ జై అంటున్నారు. ఎన్నికల్లో జయాన్ని అందిస్తున్నారు. అయితే ఇక ముందు ఇలా జరగడానికి వీల్లేదు. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి ప్రతి పక్షాలన్నీ ఏకమైప్రజల్లో మార్పుతీసుకురావాలి. వారిపై కేంద్రం జల్లిన మత్తును విదిలించాలి. మోడీ పాలనకు స్వస్తి పలకాలి. పేదల పాట్లను దూరం చేయాలి.

–మిథునం, హైదరాబాద్

## అడుగంటుతున్న భూగర్భజలాలు

రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. భూగర్భజలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో మళ్లీ బావుల పూడికతీత ద్వారా ఊట కుంటల నిర్మాణం ద్వారా మళ్లీ భూగర్భజలాలు పెంచేట్టు చర్యలు చేపట్టాలి. దానికి ఉపాధి హామీ మంచి స్వావలంబనగా నిలుస్తుంది. అలాగే రైతుల పొలాలకు నీటిని కూడా అందించే చర్యగా నిలుస్తుంది. కావున ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలి. 1989-90లలో వచ్చిన మిలియన్ బావుల పథకాలు మళ్లీ పునరుద్ధరించాలి.

-భారత అవినాష్, జనగామ

# ప్రజలకు స్వేచ్ఛ, స్వచ్ఛత రెండూ అవసరమే!

డి.జె.మోహన్‌రావు

బ్రిటిష్ నాటి పరిపాలనలో మన భారతీయులకు స్వేచ్ఛ లేదనే ప్రాథమిక కారణంతో ఎందరో మహనీయులు వారి జీవితాలను పణంగా పెట్టి మరణాలను కూడా లెక్క చేయక తెల్లవాడికబంధ హస్తాల నుండి దేశాన్ని విడిపించి మన చేతులలో పెట్టారు. ఆ తరువాత మన రాజ్యాంగాన్ని మనమే రాసుకుని మనకి మనమే సమర్పించుకున్నాం. అందులో కీలకమైన ప్రాథమిక హక్కులలో మొట్టమొదటిది భావ ప్రకటనా స్వేచ్ఛ. నిన్నటి సుప్రీంకోర్టు తీర్పు ఇదే విషయాన్ని నొక్కి చెప్పింది. ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం భావ వ్యక్తీకరణ అనేది ప్రతి భారతీయుని హక్కు. అలాగే తమిళనాడులోని తూత్తుకుడిలోని వేదాంత గ్రూపు సంస్థ స్టెరిలైట్ కాపర్ ఫ్యాక్టరీ మూసివేత సరైనదేనంటూ గౌరవ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ, స్వచ్ఛమైన నీరు తాగడం, కాలుష్యం లేని గాలిని పీల్చడం, అనారోగ్యం వ్యాధులు లేని జీవితం గడపడం పౌరులహక్కు అని తీర్పు ఇచ్చారు. రాబడి ఉపాధి పెరిగినా కూడా స్వచ్ఛమైన గాలి, నీరు లేకపోతే ఏం ప్రయోజనం అని తెలపడం చాలా మంచి విషయం. ఈ రెండు తీర్పులు దేశ పౌరులకు ఉండే హక్కులను తెలియచేస్తున్నాయి. మన రాజ్యాంగం ఔన్నత్యం, గొప్పతనం ఎలాంటిదో స్పష్టంగా తెలుసుకోవచ్చు. పరిశ్రమలు ప్రజలకు ఉపాధి కల్పించడం దేశానికి అవసరం. కానీ అదే సందర్భంలో ఈ పరిశ్రమలు ప్రజలకు ఎటువంటిఅనారోగ్య సమస్యలు కలిగించకూడదనేది కాదనలేని నిజం. గాలి, కాలుష్యం వలన ఎన్నోఅనారోగ్యాలు కలుగుతున్నాయి. వాయు కాలుష్యం వల్ల మనుషులకు, జంతువులకు వ్యాధులు వస్తాయి. ఇది భూమిపై, నీటిలోని సున్నితమైన పర్యావరణ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులకు కారణమవుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక నివేదిక ప్రకారం ఆరుబయట గాలి, కాలుష్యం అనేది తక్కువ. మధ్యస్థ, అధిక ఆదాయ దేశాలలో ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేసే ప్రధాన పర్యావరణ ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం 2019లో బయటి వాయు కాలుష్యం, సంబంధిత అకాలమరణాలలో 37శాతం, గుండె జబ్బులు, స్ట్రోక్ కారణంగా సంభవించాయి. 18 శాతం, 23శాతం మరణాలు వరుసగా క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, తీవ్రమైన లోయర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ల కారణంగా సంభవించాయి. 11 శాతం మరణాలు శ్వాసకోశంలో కేన్సర్ కారణంగా సంభవించాయి. ప్రతి సంవత్సరం, వాయుకాలుష్యానికి గురికావడంవల్ల ఏడుమిలియన్ల మంది అకాల మరణాలతో మరణిస్తున్నారు. కాలుష్య కారకాలలో పర్టిక్యులేట్ మ్యాటర్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, ఓజోన్ మొదలైనవి ముఖ్య కారకాలుగా ఉన్నాయి. భారతదేశంలోని కోట్లాది మంది ప్రజలు నిరంతరం విషపూరితమైన గాలికి గురవుతున్నారు. పట్టణ పరిసరాల్లోని నీటి వనరులు విపరీతంగా కలుషితమవుతున్నాయి. నీటి కాలుష్యానికి ప్రధాన కారణాలలో ఒకటి పరిశ్రమలు విడుదల చేసే విష రసాయనాలు. శుద్ధిచేయని లేదా పారిశ్రామిక వ్యర్థాలను నీటి వనరు లలోకి విడుదల చేయడం వల్ల ఉపరితల, భూగర్భజలాల కలుషితానికి దారితీస్తుంది. ప్రమాదకరమైన వ్యాధులు వచ్చేపరిశ్రమలు అవసరం లేదు. అలాగే శుద్ధి చేయకుండా నదులలోనికి, భూగర్భంలోనికి వ్యర్థాలను విడిచిపెట్టే పరిశ్రమలను నిషేధించాలి. •

# సమానత్వ ఆర్థిక వ్యవస్థకు సారథ్యం వహిస్తున్న మహిళలు



ధువరఖ శ్రీరామ్

గత దశాబ్దకాలంలో మహిళల, కార్మిక శక్తి భాగస్వామ్య రేటు (డబ్ల్యు ఎల్ఎఫ్‌పిఆర్)ను పెంచడంలో భారతదేశం గణనీయమైన పురోగతిని సాధించింది. శ్రామిక శక్తిలో మహిళల, ముఖ్యంగా యువతుల భాగస్వామ్యాన్ని పెంచే పరివర్తన సామర్థ్యం అపారమైంది. ఇది ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడమే కాకుండా సామాజికమార్పును ప్రేరేపిస్తుందని హామీ ఇస్తుంది. ఆసక్తికరంగా, గతదశాబ్దంలో డబ్ల్యూఎల్ఎఫ్‌పి పెరుగుదల గత శతాబ్దంలో గమనించిన పెరుగుదల కంటే చాలాముఖ్యమైనది కావచ్చు. ఇదివిస్తృత సామాజిక, ఆర్థిక మార్పులు, విధాన జోక్యాలు, మహిళల పనికి సంబంధించిన సామాజిక నిబంధనలలో మార్పులను ప్రతిబింబిస్తుంది. శ్రామికశక్తిలో లింగ సమతుల్యతను ప్రోత్సహించడంలో గణనీయమైన పురోగతిని ప్రతిబింబిస్తూ, మహిళల ఉపాధిని పెంచడానికి భారతదేశం అనేక కార్యక్రమాలు విధానాలను అమలు చేసింది. ఇందులో మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యమివ్వడం, చిన్న వ్యాపారాలను ప్రారంభించడానికి పూచీకత్తు అవసరం లేని రుణాలు అందించడం వంటి ప్రధాన మంత్రి ముద్ర యోజనకు సంబంధించిన కీలక చొరవలు ఉన్నాయి. ఇంకా బేటీ బచావో, బేటీ పడావో ప్రచారాలు బాలికల విద్యాస్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాయి. ఇవి వారి భవిష్యత్తు ఉపాధిఅవకాశాలను ప్రత్యక్షంగా ప్రభావితం చేసింది. పనిప్రాంత భద్రత, వైవిధ్యాన్ని నిర్ధారించడానికి కార్పొరేట్ విధానాలతో కలిపి, ఈ ప్రయత్నాలు కార్మిక మార్కెట్లో మహిళలకు అడ్డంకులను తొలగించడానికి సమగ్ర కోణాన్ని ఆవిష్కరించాయి. పీరియాడిక్ లేబర్‌ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్) ప్రకారం 2017-18లో 22 శాతంగా ఉన్న మహిళా శ్రామికశక్తి భాగస్వామ్యం 13.9శాతం పెరిగి 2022-23లో 35.9శాతానికి చేరింది. ఈ ఆశాజనక ధోరణి ఉన్నతమైన రాజకీయ, అధికార (పబ్లిక్), కార్పొరేట్ (ప్రైవేట్) ఇంకా యువ మహిళల సంకల్పానికి నిదర్శనం. ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా, ఇక్కడ భారత దేశంలో, ఆర్థిక అవకాశాల కోసం సన్నద్ధమవుతున్నందున ఈ ప్రభుత్వ, ప్రైవేట్ యువజన పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, అత్యున్నత స్థాయిలో విధానాలను తెలియచేయడానికి యువతులను సమాన భాగస్వాములుగా చేర్చడం చాలా ముఖ్యం. డబ్ల్యుఎల్ఎఫ్ పిఆర్‌ను మెరుగుపరిచిన నేపథ్యంలో ప్రభుత్వం, పౌరసమాజం, పారిశ్రామిక సంఘాలు, బహుళపక్ష సంస్థలనుండి ప్రాతినిధ్యంతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఎంఒఎల్ఇ చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయం. ఈటాస్క్ ఫోర్స్ చర్చల నుండి వచ్చిన కీలక పరిణామం 'మహిళలకు సమానత్వం' సాధికారతను నిర్ధారించడం' అనే శీర్షికతో యజమానులకు సలహాగా సంకలనం చేయబడింది. ఇది భాగస్వాములమధ్య సహకార విధానం శక్తినిబలపరుస్తుంది. శ్రామిక శక్తిలో మహిళల అవసరాలకు అనుగుణంగా అనుకూలమైన పని వాతావరణాలు, సమాన వేతన పద్ధతులు, ఆరోగ్యభద్రతా ప్రమాణాలను కల్పించడం గురించిన ప్రాముఖ్యతను ఇది వివరిస్తుంది. సౌకర్యవంతమైన పని గంటలు, శిశుసంరక్షణ సౌకర్యాలు వంటి చర్యలను సిఫారసు చేయడం ద్వారా కార్మిక మార్కెట్‌లో మహిళల భాగస్వామ్యాన్ని పరిమితం చేసే కొన్నిప్రాథమిక అడ్డంకులను పరిష్కరించాలని సలహా లక్ష్యంగా పెట్టుకుంది. నిర్మాణ కార్మికులు, వలస కార్మికులు, సూక్ష్మ, మధ్యస్థ, చిన్న సంస్థలలో పనిచేస్తున్న మహిళలకు లింగతటస్థ శిశుసంరక్షణ కేంద్రాలు, మహిళల వర్కింగ్ హబ్‌ల కోసం నిబంధనలకు సమాన ప్రాముఖ్యత ఇచ్చారు. చలనశీలత, పిల్లలను కనడం పట్ల సామాజిక అవరోధాలు యువతులు శ్రామిక శక్తిలోకి ప్రవేశించకుండా, తిరిగి ప్రవేశించకుండా నిరోధించే రెండు ముఖ్యమైన అంశాలు. అడ్వైజరీలో పేర్కొన్న విధంగా అనుబంధ శిశుసంరక్షణ కేంద్రాలు, సీనియర్ కేర్ సౌకర్యాలతో కూడిన మహిళా వర్కింగ్ హబ్‌లు, హాస్టళ్ల విజన్‌ను నెరవేర్చడానికి, ప్రభుత్వం ప్రైవేట్‌రంగం మధ్య సమష్టి ప్రయత్నాలు కీలకం. భద్రత, రక్షణ, ఆరోగ్య సంరక్షణ వంటి సదుపాయాలతో నాణ్యమైన మౌలిక సదుపాయాలను కల్పించడం, యువతులను మార్పు, ఎంపికల ఏజెంట్లుగా పెంపొందించడం, వారిలో సొంత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాలను బలోపేతం చేయడం ఇందులో ఉంటుంది. పౌర సమాజం, బహుళపక్ష సంస్థల మద్దతు, ఈకేంద్రాలను యువతులు ఆర్థిక సాధికారతవైపు తమఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ఒకప్రదేశంగా పరిగణించేలా సమూహాలు, కుటుంబాలలో ప్రవర్తనా మార్పును తెస్తుంది. కొవిడ్-19మనం పనిప్రదేశాలను చూసే విధానాన్ని మార్చడం, ఎక్కువ ఉద్యోగాలు హైబ్రిడ్, రిమోట్‌కు మారుతున్నందున, సాంప్రదాయ పనిప్రాంతం సూక్ష్మాంశాలను తొలగించడంలో సాంకేతిక గేమ్ ఛేంజర్ కాగలదు. లింగ బేధం లేకుండా అందరికీ టెలివర్కింగ్ సౌకర్యాలతో సహా సౌకర్యవంతమైన అవకాశాలను కల్పించడానికి అడ్వైజరీలో ప్రాముఖ్యం ఇచ్చారు. సంరక్షణ ఇవ్వడం అనేది సమిష్టి బాధ్యతగా ఉండాలని, సంరక్షణ బాధ్యత సమానంగా లేకపోవడం వల్ల మహిళలు ఉపాధి నుండి వైదొలగరాదనే వాస్తవాన్ని పునరుద్ఘాటించడానికి అడ్వైజరీలో లింగభేదం లేకుండా అందరికీ సమాన సౌకర్యాలకల్పన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఈ పరిణామాలు మహిళల ఆర్థిక సాధికారత దిశగా ప్రగతిశీలమైన సవాలుతోకూడిన మార్గాన్ని సూచిస్తున్నాయి. ఈ ప్రయోజనాలను కొనసాగించడానికి పెంచడానికి నిరంతర విధానదృష్టి, సామాజిక మార్పుఅవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. భారతదేశం జనాభా సామాజిక సమత్యులత అంచున ఉన్నందున దాని మహిళా శ్రామికశక్తి సామర్థ్యాన్ని తెరవడం సామాజికన్యాయం వ్యూహాత్మక ఆర్థిక అవశ్యకత. ఎంఓఎల్ఇ అడ్వైజరీ, సమాజంలోని అన్నిరంగాల నుండి సమిష్టి ప్రయత్నాలతోపాటు చర్యకోసం బ్లూప్రింట్‌ను అందిస్తుంది. ముందున్న ప్రయాణం సవాలుతో కూడుకున్నది. కానీ ప్రతిఫలాలు, ఆర్థిక స్థితిస్థాపకత, సామాజిక శ్రేయస్సు, మానవ సామర్థ్యాల నెరవేర్పు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రయత్నం ప్రపంచ వేదికపై భారతదేశం అధిరోహణకు అవసరం మాత్రమే కాదు, అనివార్యం కూడా. ఈ సిఫార్సులను స్వీకరించడం ద్వారా డబ్ల్యూ ఎల్ఎఫ్‌పిఆర్‌ను పెంచడానికి నిరంతర ప్రయత్నాలకు కట్టుబడి ఉండటం ద్వారా భారతదేశం సమ్మిళిత సామాజిక, ఆర్థిక సమానత్వం వైపు ఒక మార్గాన్ని రూపొందించగలదు. తన పౌరు లందరికీ ఉజ్వల భవిష్యత్తును నిర్దేశించగలదు. నిజానికి ఆర్థికాభివృద్ధికి నాయకత్వం వహించే 'హీరోలు' సమర్థులైన మహిళలలే. •

(రచయిత: యునిసెఫ్ ఇండియాలో యువా చీఫ్)

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## రష్యా అణుదాడికి చెక్ పెట్టడంలో

# అమెరికాకు భారత్, చైనా సాయం!

**వాషింగ్టన్, మార్చి 10:** రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైన 2022లో అణుదాడి నివారణకు భారత్, చైనా సాయం చేశాయి. ఈ విషయాన్ని అమెరికా వార్తా సంస్థ కథనంలో పేర్కొంది. అణుదాడినికి పాల్పడితే ఎలా ఎదుర్కోవాలనే అంశంపై అమెరికా 2022లోనే పూర్తిస్థాయి కసరత్తు చేసింది. ఈ క్రమంలో భారత్, చైనా అధినేతల ప్రకటనలు కూడా అణుసంక్షోభ నివారణకు సాయపడ్డాయి. ఈ విషయాన్ని బైడెన్ కార్యవర్గానికి చెందిన ఇద్దరు అధికారులు ఓ ఆంగ్ల వార్తా సంస్థకు వెల్లడించారు. వాస్తవానికి మాస్కో టాక్టికల్ అణుబాంబును ప్రయోగించే అవకాశాలున్నాయని వాషింగ్టన్ బలంగా విశ్వసించింది. ఈ విషయాన్ని జిమ్‌స్కాటో అనే జర్నలిస్టు తన పుస్తకం 'ది రిటర్న్ ఆఫ్ గ్రేట్ పవర్'లో ప్రస్తావించారు. ముఖ్యంగా కొన్ని అంచనాలు.. సమాచారం విశ్లేషించిన తర్వాత వాషింగ్టన్ ఈ నిర్ణయానికి వచ్చిందని పేర్కొన్నారు.
ఖేర్సాన్‌లో రష్యా ఎదురుదెబ్బలు తింటున్న వేళ అణుదాడి జరగవచ్చని వాషింగ్టన్ భావించింది. ఈ ప్రాంతాన్ని తమ భూభాగంలోనిదిగా అప్పటికే మాస్కో ప్రకటించడంతో పుతిన్ ఈ



దాడికి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వొచ్చనుకొన్నారు. ఆ సమయంలో తమ దాడికి అవసరమైన సాకు కూడా దానికి దొరికినట్లు భావించారు. దీనికి తగ్గట్లే ఉక్రెయిన్ డర్టీబాంబ్ కోసం యత్నిస్తోందని క్రెమ్లిన్ వర్గాలు తరచూ ఆరోపణలు చేయడం మొదలుపెట్టాయి. మరోవైపు రష్యా భారీ అణ్వాయుధాలు తరలిస్తే.. అమెరికా తేలికగా పసిగట్టేస్తుంది. అదే చిన్నసైజు టాక్టికల్ అణుబాంబులు తరలిస్తే గుర్తించడం అత్యంత కష్టం. ఈ నేపథ్యంలో వాటిని మాస్కో వాడే అవకాశాలున్నాయని ఆందోళన చెందింది. దీంతో అమెరికా వర్గాలు నేరుగా తమ భయాలను రష్యాకు తెలియజేశాయి. అదే సమయంలో తన సహచర దేశాలతో కలిసి ఈ దాడిని నివారించేందుకు ప్లాన్ సిద్ధం చేసింది. దాడి చేస్తే ఎదుర్కోవాల్సిన పరిణామాలను రష్యాకు తెలియజేసింది.
రష్యా అణుదాడికి పాల్పడకుండా నచ్చజెప్పేందుకు భారత్, చైనా సాయాన్ని అమెరికా కోరింది. ఓ పక్క నేరుగా మాస్కోను హెచ్చరిస్తూనే.. మరోవైపు ఇతర దేశాలతో కూడా దానికి చెప్పించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన ప్రకటనలు కొంత మేరకు సంక్షోభ భయాలు సద్దుమణిగేందుకు దోహదపడ్డాయి. ఆ తర్వాత యుద్ధం ప్రతిష్టంభన దశకు చేరడంతో అణుదాడి ఆందోళనలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ విషయాలను మొత్తం ఇద్దరు అమెరికా అధికారులు వెల్లడించినట్లు సిఎన్ఎన్ వార్తా సంస్థ కథనంలో పేర్కొంది.



## హర్యానాలో బిజెపికి షాక్

### పార్టీకి రాజీనామా, వెంటనే కాంగ్రెస్‌లో చేరిన ఎంపి

**ఛండీఘర్, మార్చి 10:** లోక్‌సభ ఎన్నికలముందు బిజెపికి బిగ్‌షాక్ తగిలింది. ఆ పార్టీ ఎంపి బ్రిజేందర్‌సింగ్ ఆదివారం బిజెపికి రాజీనామా ప్రకటించారు. రాజీనామా ప్రకటించిన కొన్ని గంటలకే ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. హర్యానా రాజకీయ దిగ్గజం కేంద్రమాజీ మంత్రి చౌదరి బీరేంద్రసింగ్ తనయుడే ఈ బ్రిజేందర్‌సింగ్. హర్యానాలోని హిస్సార్‌పార్లమెంటరీస్థానంనుంచి బ్రిజేందర్‌సింగ్‌ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ముందుగా తన రాజీనామాను ఎక్స్ ఖాతాద్వారా పోస్టుచేసారు. తర్వాత బ్రిజేందర్‌సింగ్ ఖర్గేతో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాజకీయ సైద్ధాంతిక విభేదాలవల్లే తాను బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు మీడియాకు బ్రిజేందర్ తెలిపారు. రైతుల ఆందోళన, రెజ్లర్ల నిరసనలు ఇలా చాలాకారణాలు ఉన్నాయన్నారు. అలాగే కాంగ్రెస్ చేరిక సంతోషాన్ని ఇస్తోందన్నారు. గతంలో 42 ఏళ్లతోపాటు కాంగ్రెస్‌తో అనుబంధం కొనసాగించిన బీరేందర్‌సింగ్ 2014లో అమిత్‌షా సమక్షంలో బిజెపిలో చేరారు. ఇక ఆయన తనయుడైన బ్రిజేందర్ 1998లో సివిల్స్ తొమ్మిదవ ర్యాంకర్. ఐఎఎస్ అధికారిగా 21 ఏళ్లపాటు సొంతరాష్ట్రానికి సేవలు అందించిన బ్రిజేందర్ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. హిసార్ ఎంపిగా పార్లమెంట్‌లో పలు కమిటీలకు సైతం బ్రిజేందర్ పనిచేసారు. జాట్ తెగకు చెందిన బ్రిజేందర్ కుటుంబానికి ముందుతరాల నుంచే హర్యానా రాజకీయాల్లో మంచి పలుకుబడి ఉంది. ఈసారి ఎన్నికల్లో ఆయనకు సీటు దక్కకపోవచ్చనే సంకేతాలు అందుతున్నాయి. ముందు గానే పసిగట్టిన బ్రిజేందర్ కాంగ్రెస్‌లో చేరి పోటీచేస్తారని నియోజకవర్గంలో బలంగా వినిపిస్తోంది.



## భద్రతా మండలిలో తక్షణమే సంస్కరణలు అవసరం: భారత్

**న్యూయార్క్, మార్చి 10:** ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో (యుఎన్ఎస్‌సి) తక్షణమే సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని భారత్ సూచించింది. లేదంటే సంస్థ విస్మరణకు గురవుతుందని హెచ్చరించింది. దాదాపు 25 యేళ్లుగా ఈ అంశంపై చర్చలు కొనసాగడంపై అసహనం వ్యక్తం చేసింది. 'మిలినియం సమ్మిట్ 2000'లోనే సంస్కరణలను ప్రతిపాదించారని ఓ సమావేశంలో ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ గుర్తు చేశారు. భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి) సంస్కరణల విషయంలో ముందుతరాలు ఇక ఏమాత్రం వేచిచూసే అవకాశం లేదని కాంబోజ్ స్పష్టం చేశారు. ఇంకా ఎంతకాలం ఓపిక పడతారని ప్రశ్నించారు. వెంటనే సంస్కరణల దిశగా నిర్మాణాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు. ఆఫ్రికా వంటి చరిత్రాత్మకంగా అన్యాయానికి గురైన ప్రాంతాలకు ప్రాముఖ్యత కల్పించాలని హితవు పలికారు. తద్వారా తప్పులను సరిదిద్దాలని సూచించారు. భద్రతా మండలిని శాశ్వత సభ్యదేశాలకు మాత్రమే పరిమితం చేయడం వల్ల దాని కూర్పులో అసమానతలను మరింత పెంచుతుందని హెచ్చరించారు. భారత ప్రతిపాదనలకు బ్రెజిల్, జర్మనీ, జపాన్ మద్దతు పలికాయి. 193 సభ్యదేశాల వైవిధ్యత ప్రతిబింబించేలా సంస్థ కూర్పు ఉండాలని నొక్కి చెప్పాయి. సంస్కరణల పథంలో అర్హత కలిగిన గ్రూపులు, దేశాలను గుర్తించి వారి అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కాంబోజ్ సూచించారు.

## వివాదాలమధ్య చేరిక..హటాత్తుగా నిష్క్రమణం

### సిఇసితో విభేదాలే గోయల్ రాజీనామాకు కారణం?



**న్యూఢిల్లీ, మార్చి 10:** ఎన్నికల కమిషనర్‌గా రావడమే వివాదాలనడుమ వచ్చారు. హడావుడిగా చట్టాలను సవరించి మరీ ఎందుకు ఆయన్ను తీసుకురావాల్సి వచ్చిందని సుప్రీంలో ఏకంగా ఆయననియామకంపై పిల్‌ను వేసారు. సుప్రీంకోర్టుసైతం గోయల్ నియామకంపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఎన్నికల సంఘంలో హటాత్తుగా రాజీనామాచేసిన అరుణ్‌గోయల్ వ్యవహారం ఇపుడు ఆసక్తికరంగా మారింది. ఎన్నికల సంఘంలో కొన్ని ఫైళ్లపరంగా గోయల్‌కు సిఇసికి మధ్య భారీ స్థాయిలో అభిప్రాయభేదాలు వచ్చాయని అంటున్నారు. కానీ గోయల్ ఇవేమీ చెప్పకుండా అనారోగ్యంవెంటాడుతోందనిచెపుతూ వ్యక్తిగత కారణాలపై రాజీనామాచేసారు. 2027వరకూ ఆయనకు పదవీకాలం ఉన్నా హటాత్తుగా తన నిర్ణయాన్ని ప్రకటించడం వెనుక బలమైన కారణం ఉండాలని అందరూ ఊహించారు. అనుకున్నట్లుగానే ఆయనకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు పొసగడంలేదన్న వార్తలు గుప్పుమన్నాయి.
ఇప్పటికే ఒక కమిషనర్ పదవీకాలం పూర్తియి దిగిపోవడంతో ఖాళీగా ఉంది. ఇపుడు గోయల్ రాజీనామాతో కేవలం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఒక్కరు మాత్రమే కొనసాగుతున్నారు. గోయల్ నిష్క్రమణం చూస్తుంటే స్వేచ్ఛాయుత నిష్పాక్షిక ఎన్నికలకు కేంద్రం సిద్ధంగా లేదని మరోపక్క కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలకు సాక్షాత్తూ ఇపుడు ప్రధాని జవాబుదారీ అవుతున్నారు. 1985 బ్యాచ్ పంజాబ్‌కేడర్ అధికారి అయిన గోయల్ స్వచ్ఛంద పదవీ విరమణచేసారు. 2022లో నియమితులయిన గోయల్ 2027 వరకూ కొనసాగాలి అయితే అంతకుముందే ఆయన విరమణ తీసుకున్నారు. గోయల్ నియామకాన్ని అప్పట్లో ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక పిల్ దాఖలుచేసింది. ఎన్నికల కమిషనర్లప్రక్రియ ఇపుడు అత్యంత వేగంగా జరుగుతుంది.
అందులోనూ నియామకాలకు సంబంధించిన చట్టాలను కూడాసవరించుకోవడంతో ఇపుడు ఎన్డీయేకు అనుకూలమైన బిజెపికి చెప్పుచేతల్లోని అధికారులను నియమించుకోవచ్చని ఎడిఆర్ ఆందోళన వ్యక్తంచేసింది. కేవలం చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో తలెత్తిన విభేదాలే అరుణ్‌గోయల్ రాజీనామాకు దారితీసాయని ఎన్నికల సంఘం వర్గాల్లో గుసగుసలు తారస్థాయిలో బయలుదేరాయి.




## ఇసుక కుంభకోణంలో లాలూ సన్నిహితుడి అరెస్టు

**పాట్నా, మార్చి 10:** బీహార్‌లో ఇసుక అక్రమ మైనింగ్‌కు సంబంధించినమనీలాండరింగ్ వ్యవహారంలో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ సన్నిహితుడు పార్టీనేత సుభాష్ యాదవ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టుచేసారు. బ్రాడ్సన్స్ కమోడిటీస్‌ప్రైవేట్ లిమిటెడ్‌కు సుభాష్ యాదవ్‌డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చలానాలను ఉపయోగించకుండా ఇసుక అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారంటూ కంపెనీతో సహా ఆతడిపై 20కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. కంపెనీ చేపట్టిన ఇసుక తవ్వకాలు పర్యావరణ నిబంధనలకు విరుద్ధమని అందులో వెల్లడించింది. సిండికేట్‌లతో ఈ దందాను నడిపిస్తున్నారని, దీనిలో సుభాష్ కీలక సూత్రధారి అని ఆరోపణలున్నాయి. వీటి ఆధారంగా పాట్నా సమీపంలోని ధన్‌పూర్‌లో ఉన్న సుభాశ్‌నివాసం సహా ఆరుచోట్ల ఈడీ సోదాలునిర్వహించింది. 14 గంటలపాటు జరిపిన సోదాల్లో రూ.2 కోట్లకు పైగా డబ్బుతోపాటు కీలకపత్రాలను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. నిందితుడైన సుభాశ్‌ను అరెస్టుచేసారు. ఇసుక అక్రమ విక్రయాలద్వారా రూ.161 కోట్ల కుంభకోణం జరిగినట్లు విచారణలో అధికారులు తేల్చారు. ఈ వ్యవహారంలోనే ఇటీవలే శాసనమండలిసభ్యులు రాధారచణ్ సాహ్, ఆతడికుమారుడిని అరెస్టుచేసారు.

## మిస్‌వరల్డ్‌గా చెక్‌రిపబ్లిక్ సుందరి



**ముంబయి:** మిస్‌వరల్డ్ 2024 కిరీటాన్ని చెక్‌రిపబ్లిక్ సుందరి క్రిస్టిని పిజ్‌కోవా గెలుచుకున్నారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఫైనల్స్‌లో విజేతగా నిలిచిన క్రిస్టినా పోలండ్‌కు చెందిన ప్రస్తుత మిస్‌వరల్డ్ కరోలినా కిరీటం ధరింపచేసారు. రన్నరప్‌గా మిస్ లెబనాన్‌యాస్మినా జెటౌన్ ఎన్నికయ్యారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ముంబై వాసి ఫెమినా మిస్ ఇండియా సినీ షెట్టి ఐదోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మిస్‌వరల్డ్‌పోటీలకు 28 ఏళ్లతర్వాత భారత్ ఆతిథ్యమిచ్చింది. తొలిమూడు స్థానాల్లో యాస్మిన్ అజైటౌన్ (లెబనాన్) ట్రినిడాడ్ అండ్ టుబాగోకు చెందిన ఆచే అబ్రహామ్స్, బోత్సావానాకు చెందిన లీసాగో చోంబోలు నిలిచారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈపోటీల్లో రన్నరప్‌గా లెబనాన్ భామ అజైటౌన్‌నిలిచింది. భారత్‌కు ఈపోటీల్లోను నిరాశేమిగిలింది. దేశానికి ప్రాతినిద్యం వహిస్తున్న కన్నడ భామ సినీశెట్టి టాప్ 8స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. చివరివరకూ ఆమె గట్టిపోటీనే ఇచ్చినా అజైటౌన్‌కు టాప్ నాలుగుస్థానంలో చోటు దక్కడంతో సినిశెట్టిఐదోస్థానానికి వెళ్లిపోయింది. మొత్తం 112 దేశాలనుంచి సుందరీమణులు ఈపోటీల్లో పాల్గొన్నారు. ఫైనల్స్ పోటీలకు ముఖ్య అతిథిగా నీతా అంబానీ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమెకు మిస్‌వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్‌వుమన్ జూలియా మోర్లీమిస్‌వరల్డ్ మ్యూమనిటేరియన్ అవార్డును ప్రధానంచేసారు.





## నుస్రత్ జహాన్ ఔట్.. మహువాకు మళ్లీ ఛాన్స్..!

**కోల్‌కత్తా, మార్చి 10:** కాంగ్రెస్‌తో ఎలాంటి పొత్తులులేవని ప్రకటిస్తూనే బెంగాల్‌లోని తృణమూల్‌కాంగ్రెస్ మొత్తం 42 స్థానాలకు అభ్యర్థులనుప్రకటించింది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బహిరంగసభ వేదికగా అందరి పేర్లనుప్రకటించారు. ప్రస్తుతం సందేశ్‌ఖాళితో దేశవ్యాప్తంగా ఈప్రాంత ఘర్షణలు మారుమోగుతున్న సంగతి తెలిసిందే. ప్రధానిమోడీ దగ్గర్నుండి బిజెపినేతలందరికీ సందేశ్‌ఖాళీ విమర్శనాస్త్రంగా దొరికింది. అయితే అభ్యర్థుల ప్రకటనలో మమతా బెనర్జీ అనుసరించిన వ్యూహం ఏమిటన్నది మాత్రం ఎవ్వరికీ అంతుబట్టడం లేదు. సందేశ్‌ఖాళీ పరిధిలోని నియోజకవర్గం బసీర్‌హట్ లోక్‌సభ స్థానంలో కొనసాగుతున్న సిట్టింగ్ ఎంపి నుస్రత్‌జహాన్‌ను మమతా పక్కనపెట్టారు.
అదే సమయంలో పార్లమెంటు బహిష్కరణకు గురయిన ఎంపి మహువా మొయిత్రాకు మాత్రం స్థానం కల్పించారు. నుస్రత్ జహాన్ స్థానంలో హరోవా స్థానంనుంచి ప్రాతినిద్యం వహిస్తున్న నూరుల్ ఇస్లామ్‌ను పోటీకి దించారు. అలాగే శతృఘ్నసిన్హాను అసంసోల్‌నుంచి, కీర్తి అజాద్‌ను దుర్గాపూర్‌నుంచి మాజీ స్టార్‌క్రికెటర్ యూసుఫ్ పఠాన్‌ను బహరంపూర్‌స్థానంనుంచి పోటీచేసేందుకు టిఎంసి అభ్యర్థులుగా మమతా బెనర్జీ ప్రకటించారు.

## సముద్ర తాబేలు మాంసంతిని తొమ్మిది మందిమృతి

### 78 మందికి తీవ్ర అస్వస్థత





**జాంజిబార్(టాంజానియా), మార్చి 10:** ఆఫ్రికా దేశం టాంజానియా ద్వీపకల్పం జాంజిబార్‌దీవుల్లో విషాదం చోటుచేసుకుంది. సముద్ర తాబేలు మాంసం తిని తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు.మరో 78 మంది ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. మరణించినవారిలో ఒక మహిళ, ఎనిమిది మంది చిన్నారులున్నారు. తాబేలు మాంసం తిన్నందువల్లే వారంతా ప్రాణాలు కోల్పోయినట్లు ల్యాబ్‌టెస్టుల్లో నిర్ధారణ అయింది. జాంజిబార్‌ప్రజలకు తాబేలు ఎంతో ఇష్టమైన ఆహారం. 2021లోనూ ఇక్కడ తాబేలు మాంసం తిని ఏడుగురు కన్నుమూసారు. తాజాగా మరోసారి అలాంటి సంఘటనే జరిగినందున తాబేలు మాంసం తినవద్దంటూ ప్రజలను అధికారులు హెచ్చరిస్తున్నారు. ల్యాబ్‌పరీక్షల్లో అందరూ తాబేలు మాసం తిన్నట్లు ధృవీకరణ వచ్చింది. తూర్పు ఆఫ్రికా దేశం టాంజానియాలో జాంజిబార్ పాక్షిక స్వయంప్రతిపత్తి ప్రాంతంగా కొనసాగుతోంది. 2021 నవంబరులో కూడా ఏడుగురు వ్యక్తులు ఇలాగే సముద్ర తాబేలు మాంసం తిని చనిపోయారు. వారిలో మూడేళ్ల చిన్నారి కూడా ఉంది. పెంబా ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది.

## వచ్చే యేడాది చివరికల్లా సముద్రయాన్: కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు

**న్యూఢిల్లీ, మార్చి 10:** సముద్ర గర్భ అన్వేషణకోసం భారత్‌చేపడుతున్న తొలి మానవ సహిత డీప్ ఓషన్‌మిషన్ సముద్రయాన్ ప్రాజెక్టును వచ్చే ఏడాది చివరికల్లా చేపడతామని కేంద్ర భూవిజ్ఞాన శాస్త్రశాఖమంత్రి కిరణ్‌రిజిజు వెల్లడించారు. శాస్త్రవేత్తల బృందం సముద్ర మట్టంనుంచి ఆరువేల మీటర్ల లోతులోకివెళ్లి పరిశోధన చేస్తారని తెలిపారు. సముద్రయాన్‌కోసం మత్స్య అనే జలాంతర్గామిని సిద్ధంచేస్తున్నారు. దీనిద్వారా ముగ్గురు శాస్త్రవేత్తల బృందం సముద్ర జలాల్లో ఆరువేల మీటర్ల లోతులోకి ప్రయాణిస్తారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించినపనులు తుదిదశలో ఉన్నాయి. 2025 చివరికల్లా ఈప్రాజెక్టును పూర్తిచేస్తాని మంత్రి తెలిపారు. సముద్రజలాల్లోని వనరులు, జీవ వైవిద్యంపై అధ్యయనంకోసం 2021లో కేంద్ర ప్రభుత్వం సముద్రయాన్‌ప్రాజెక్టును ప్రకటించింది.
మత్స్య జలాంతర్గామిని చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎషన్ టెక్నాలజీలో తయారుచేస్తున్నారు. ఇందులో ఆదునిక సెన్సార్లు, టూల్స్ అన్నీ ఉంటాయి. 12 గంటలపాటు పనిచేస్తుంది. అత్యవసర సమయాల్లో దీని సామర్థ్యాన్ని 96 గంటలకు పెంచవచ్చని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. ఇప్పటివరకూ అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్‌దేశాలు ఈప్రాజెక్టులను విజయవంతంగా చేపట్టాయి. సముద్రయాన్ విజయవంతంగా చేపట్టడం ద్వారా భారత్ ఆ దేశాల సరసనచేరనుంది.

## ఇజ్రాయెల్‌నే నష్టపరుస్తోన్న నెతన్యాహు వైఖరి

### అమెరికా అధ్యక్షుడు బైడెన్

**విల్మింగ్టన్, మార్చి 10:** హమాస్‌పై పోరు విషయంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అనుసరిస్తున్న తీరుపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. బెంజమిన్ వైఖరి ఆయన సొంత దేశాన్నే గాయపరుస్తోందని శనివారం వ్యాఖ్యానించారు. గాజాలో పౌరుల మరణాల విషయంలో ఇజ్రాయెల్ నిబంధనలకు కట్టుబడటం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఇది చాలా పెద్దపొరపాటని పేర్కొన్నారు. దాదాపు 1.3 మిలియన్ల మంది పాలస్తీనీయులు ఆశ్రయం పొందుతున్న రఫా ప్రాంతాన్నీ ఇజ్రాయెల్ ఆక్రమించే అవకాశం ఉందన్న వార్తలపై బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నెతన్యాహు అనుసరిస్తున్న కఠిన వైఖరికి దాన్ని హద్దుగా భావిస్తున్నామని తెలిపారు. అది మీరితే చర్యలు ఉంటాయని పరోక్షంగా సంకేతాలిచ్చారు. అయితే.. ఇజ్రాయెల్ ఎంత హద్దు మీరినా ఆ దేశానికి అమెరికా మద్దతు కొనసాగుతుందని చెప్పడం గమనార్హం. ఆ దేశ రక్షణ, అక్కడి పౌరుల భద్రత చాలా కీలకమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కొన్నిరకాల ఆయుధాలను అందించడం, ఐరన్ డోమ్ వ్యవస్థకు మద్దతివ్వటం వంటి విషయాల్లో రాజీ ఉండదని స్పష్టం చేశారు. తన అభిప్రాయాన్ని నేరుగా ఇజ్రాయెల్ వెళ్లి అక్కడి పార్లమెంట్‌కే తెలియజేయాలనుకుంటున్నానని బైడెన్ వెల్లడించారు. అయితే, ఆ పర్యటన ఎప్పుడు ఉంటుందనే విషయాన్ని మాత్రం స్పష్టంగా తెలియజేయలేదు రంజాన్ మాసం ప్రారంభానికి ముందే ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందని బైడెన్ ఆశిస్తున్నారు.

## బెగూసరాయ్‌లో కేంద్రమంత్రికి నిరసనసెగ

**బెగూసరాయ్, మార్చి 10:** బిజెపి ఎంపీ కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు నిరసన సెగ తగిలింది. బీహార్‌లోని తన సొంత పార్లమెంటరీ నియోజకవర్గం అయిన బెగూ సరాయ్‌లో పార్టీ కార్యకర్తలనుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనాల్సి వచ్చింది. బచ్వాడాలో ఒక కార్యక్రమానికి వెళుతుండగా సొంతపార్టీ కార్యకర్తలే ఆయనకు వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ నల్లజెండాలనుప్రదర్శించారు.
గిరిరాజ్‌సింగ్ ఇటీవలే తన బెగూసరాయ్ నియోజకవర్గంలో చురుకుగా ప్రజల్లోకవస్తున్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలోప్రజలకు నిరంతరం చేరువయ్యే ప్రయత్నంచేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలోభాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించడంతోపాటు పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఆదివారం బరౌని డెయిరీ ప్రారంభోత్సవం ముగించుకుని బచ్వాడలోని మరో కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా ఎన్‌హెచ్28 లోని రాణిగ్రామ సమీపంలో సొంతపార్టీ కార్యకర్తలే కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు నల్లచెండాలుచూపించారు. కాన్వాయ్‌ని చుట్టుముట్టిన వారు బిజెపి జెండాలతోపాటు నల్లజెండాలను పట్టుకుని ఆయన వెళ్లిపోవాలని డిమాండ్‌చేస్తూ నినాదాలుచేసారు. దీనితో కేంద్ర మంత్రి కాన్వాయ్ చాలాసేపు నిలిచిపోయింది.
సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నల్లజెండాలుచూపుతున్నవారిని చెదరగొట్టి సాధారణ స్థితికి తెచ్చారు. జిల్లాలో ఏర్పాటుచేసిన పెప్సీ ప్లాంట్‌లో బెగూసరాయ్ వాసులెవరికీ ఉపాధి కల్పించలేదని నిరసనకారులు చెపుతున్నారు. ఆయనకు డబ్బులిచ్చినవారికి మాత్రమే ఉపాధికల్పించారని ఆరోపించారు. అయితే తమ కార్యకర్తలు కేంద్ర మంత్రికి స్వాగతం పలికేందుకే వచ్చారని బిజెపి చెపుతోంది. నల్లజెండాలు ప్రదర్శించిన వారు సిపిఐ మద్దతుదారులని పేర్కొంది.

## ఇండొనేసియాలో భారీ వరదలు

### 21 మంది మృతి, 70వేల మంది నిరాశ్రయులు



**జకార్తా,. మార్చి 10:** ఇండోనేసియాలోని పశ్చిమ సుమత్రా ప్రాంతంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు జనజీవనాన్ని స్తంభింపచేసాయి. వరదలతోపాటు చాలా చోట్ల కొండచరియలు విరిగిపడుతుండటంతో దాదాపు 70వేల మందికి పైగా నిరాశ్రయులయ్యారు. 21 మంది ప్రాణాలు కోల్పోగా ఏడుగురు గల్లంతయ్యారు. ఈ సమాచారం దేశఅధికారులే వెల్లడించారు. గల్లంతయిన వారికోసం గాలింపుచర్యలు చేపట్టా మన్నారు.
పడాంగ్ సహా మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో 200 ఇళ్లు నేలమట్టం అయ్యాయి. పలుచోట్ల వంతెనలు, రోడ్లు దెబ్బతిన్నాయి. కొండచరియలు కూలడంతో చాలా మార్గాలు మూసుకుపోయాయి. మెరుపు వరదలతో సుతేరా ఉప జిల్లాలో 200 కుటుంబాలున్న గ్రామానికి ఇతరప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. వరదనీరు తగ్గినా కొండచరి యలు పడటంతో సహాయ కార్యక్రమాలు ముందుకు సాగలేదు. సుమారు 150 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటుచేసారు.
ఆహారం ఔషధాలు, మంచినీరు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం పడాంగ్‌ప్రాంతం మొత్తం ఇంకా నీటిలోనే ఉంది. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసేప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇండోనేసియాలో వర్షాకాలం జనవరిలో మొదల వుతుంది.



# సత్యదేవుని నిత్య అన్నదానానికి పలువురు విరాళం

## సత్యదేవుని నిత్య అన్నదానానికి పలువురు

**అన్నవరం/ శంఖవరం మార్చి 10 ప్రభాతవార్త**

దాతలు విరాళాలను అందజేశారు. విశాఖపట్నంకు చెందిన ఉప్పలపాటి నరేంద్రనాథ్ 1,11,116 విరాళాన్ని అందజేసి ప్రతి ఏడాది జనవరి 4న వీర వెంకట శివ సత్యనారాయణ పేరున అన్నదానం నిర్వహించాలని కోరారు. అదేవిధంగా తుని గ్రామానికి చెందిన పులవర్తి వెంకట జగన్నాథ గుప్త 1,00,100 రూపాయల విరాళాన్ని అందజేశారు. ప్రతి ఏడాది మే పదో తారీఖున శ్రీ లక్ష్మీ గణపతి జ్యువెలర్స్ పేరుని అన్నదాన నిర్వహించాలని కోరారు. విరాళ మొత్తాన్ని దేవస్థానం ఆవరణలో గల పి ఆర్ ఓ కార్యాలయంలో పి ఆర్ ఓ కృష్ణారావుకు అందజేశారు. అన్నదానానికి విరాళం చేసిన కుటుంబ సభ్యులను దేవస్థానం తరపున అభినందించారు.



# మార్చి 11 వ తేదీ సోమవారం యధాతథంగా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి స్పందన : కలెక్టర్ డా కే.మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మార్చి 10, ప్రభాతవార్త**

ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి స్పందన కార్యక్రమం మార్చి 11 వ తేదీ సోమవారం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత ఆదివారం తెలిపారు.రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని అన్నారు. అదేవిధంగా డివిజన్ స్థాయి లో ఆర్డీవో, మునిసిపల్ స్థాయి లో కమిషనర్లు, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి, గ్రామ, వార్డు సచివాలయాల నుంచి ప్రజలు నుంచి సంబంధిత సిబ్బంది ప్రజల నుంచి స్పందన అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ, మునిసిపల్, మండల, గ్రామ, వార్డు సచివాలయాలలో స్పందన ఫిర్యాదులు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. మండల స్థాయి అధికారులు అందరూ మండల ప్రధాన కేంద్రంలో ఒకే చోట హాజరై ప్రజల నుంచి స్పందన అర్జీలు స్వీకరించాలన్నారు.



# ఈనెల 15 నుంచి 19 వరకు ఆత్రేయపురం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు.

## - ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు ( రమణ రాజు )

**ఆత్రేయపురం, మార్చి 10( ప్రభాతవార్త )**

మండల కేంద్రమైన ఆత్రేయపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుంచి 19 వరకు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు ( రమణ రాజు) తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 8 నుంచి పెద్ద సంఖ్యలో గోవింద మాల దారులు దీక్షలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలను అభ్యంతం ఆగమ శాస్త్రానుసారం శ్రీమాన్ ఖండవల్లి సూర్యనారాయణ ఆచార్యులు ( రమణ బాబు ) సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్యసాయి గార్ల పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు వాడపల్లి పవన్ దీక్షితులు, వేద పండితుల బృందం సభ్యులునిర్వహిస్తారు.ఈ ప్రారంభ కార్యక్రమాలలో వెంకట సత్య రాజ్యలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్, పాతపాటి సోదరులు నాగరాజు, రామాంజనేయ రాజు, ఆలయ సిబ్బంది గోరింట వినయ్ కుమార్, వెంకట సత్యనారాయణ రాజు, శ్రీనివాసరాజు, అర్చకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న : మంత్రి వేణుగోపాల కృష్ణ

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మార్చి 10, ప్రభాతవార్త**

మహా శివరాత్రి పర్వదినాన్ని ఎంతో ఘనంగా భక్తి శ్రద్దలతో శాటిలైట్ సిటి బి బ్లాక్ నందు వెంచేసివున్న శ్రీ ఉమాపార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు.ఆదివారం రాజమండ్రి రూరల్ మండలం శాటిలైట్ సిటి బి బ్లాక్ లో గల శివాలయం లో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో మంత్రి వేణుగోపాల కృష్ణ స్థానిక నాయకులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భగా మంత్రి వేణు గోపాలకృష్ణ. మాట్లాడుతూ శివరాత్రి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త శక్తిని తీసుకువచ్చి. వారు అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని కోరుకుంటున్నానన్నారు. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేయుటలో ఎల్లవేళలా మహా శివుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగమోహన్ రెడ్డి గారికి విజయాన్ని చేకూర్చాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణు గోపాలకృష్ణ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని పలువురు భక్తులకు స్వామి వారి ప్రసాదాన్ని స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నక్కా రాజబాబు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సనాతన ధర్మాన్ని పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## -డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు

**గండేపల్లి మార్చి 10 (ప్రభాతవార్త):**

పుట్టిన ప్రతి ఒక్కరూ తమ యొక్క సనాతన ధర్మాన్ని పాటించడం దాని అభివృద్ధికి కృషి చేయడం వారి బాధ్యత అని ప్రవచన ప్రకాశిత వాచస్పతి పూజ్య గురువర్యులు డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు సూచించారు. గండేపల్లి మండలం కొత్త సూరంపాలెంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయము వద్ద పురాతన వైభవం సనాతన ధర్మం అనే అంశంపై ఆయన ఇచ్చిన ప్రవచనం సబికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రముఖులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# నరసింహాను గెలిపించండి.. అభివృద్ధికి పట్టం కట్టండి..

## -మాజీ మంత్రి తోట నరసింహం సతీమణి వాణి కోడలు శ్రీనిధి





**గండేపల్లి మార్చి 10 (ప్రభాతవార్త):**

జగ్గంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త తోట నరసింహ ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆయన సతీమణి వాణి కోడలు శ్రీనిధి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.గండేపల్లి మండలం రామయ్య పాలెం లో రౌతు సత్తిబాబు, మైలవరపు బుజ్జి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి జగనన్న ప్రభుత్వంలో వారి కుటుంబానికి జరిగిన లబ్ధి ఇచ్చిన చేయూత వివరిస్తూ మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగల దొరబాబు,పరిమి వెంకటేశ్వరరావు, తాళ్లూరి మధుకుమార్, మద్దిపట్ల రామకృష్ణ చౌదరి,కోర్పు దుర్గాప్రసాద్ తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14 నా ముద్రగడ వైఎస్ఆర్ పార్టీ లో చేరిక

## -వైఎస్ ఆర్ పార్టీ లో సేవ చేసేందుకే చేరుతున్నా

## -ఎటువంటి పదవులు హామీలు కోరలేదు

## -కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం వెల్లడి

**కిర్లంపూడి/గండేపల్లి మార్చి 10 (ప్రభాతవార్త):**




కాపు ఉద్యమ నేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఈనెల 14వ తేదీన వైసీపీ పార్టీలోకి సీఎం జగన్ సమక్షంలో చేరనున్నట్లు తెలిపారు.ఆదివారం కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలంలోని ఆయన నివాసంలో ముద్రగడ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ తేదీన తాను,తన కుమారుడు,తన అనుచరులతో తాడేపల్లి వెళ్లి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.సీఎం జగన్ తరపున ఎన్నికలలో ప్రచారం నిర్వహిస్తానన్నారు.తాను ఎటువంటి పదవి కాంక్ష కోరుకోవడం లేదన్నారు.స్వచ్చందంగా పార్టీ లో సేవ చేసేందుకే కేవలం పార్టీ తరపున ప్రచారం చేయడానికి మాత్రమే వెళుతున్నానన్నారు.ఎటువంటి హామీలు పదవులు కోరలేదనిరేపు పార్టీ అధికారంలోకి వస్తే వాళ్ల ఏ పదవి ఇచ్చినా స్వీకరిస్తానన్నారు.తనను అభిమానించే ప్రతీ ఒక్కరూ తనతో ప్రయాణించాలని కోరుకునేవారు 14 వ తేదీ ఉదయం కిర్లంపూడి తన స్వగృహం వద్దకు తరలి రావాలని ముద్రగడ పిలుపునిచ్చారు.

# ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరం కళాశాల పరిసరాలను శుభ్రం చేసిన వలంటీర్లు

**యానాం, మార్చి10, ప్రభాత వార్త:**

యానాం నియోజకవర్గం యానాం లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేపట్టిన ఎన్.ఎస్.ఎస్.ప్రత్యేక శిబిరం మూడవ రోజైన ఆదివారం కూడా కొనసాగింది.ఈ శిబిరంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్.వలంటీర్లు, విద్యార్థులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్వచ్ఛభారత్, పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ఆవరణ, పరిసర ప్రాంతాలలో చెత్తా చెదారాన్ని, తుప్పలను తొలగించి శుభ్రం చేశారు. అలాగే కళాశాలలో గల వివిధ రకాల మొక్కలకు నీరు పోశారు.



ఇన్ చార్జి ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్,సిఈసీ హెచ్ఓడి ఎ. కరుణాకరన్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్తదితరులు మూడు రోజులుగా శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్న వలంటీర్లను అభినందించారు. దైనందిన జీవితంలో కూడా వలంటీర్లు పచ్చదనం, పరిశుభ్రతకు అలాగే పర్యావరణ పరిరక్షణకు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు.

# బై...బై... వైసిపి

## : గంగనాపల్లి గ్రామంలో

## జనసేన పార్టీలో భారీ చేరికలు

**కాకినాడ రూరల్, మార్చి 10(ప్రభాతవార్త):**

రూరల్ మండలం గంగనాపల్లి గ్రామం లో బై...బై.. వైసీపీ అంటూ సుమారు 300 మంది కార్యకర్తలు జనసేన పార్టీ లోకి చేరారు. గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కుర్ర నాగబాబు , జిల్లా ప్రధాన కార్యదర్శి శిరంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైసీపీ కాకినాడ పార్లమెంట్ ఎస్ సి సెల్ సంయుక్త కార్యదర్శి, పాండ్రంకి రాజు , గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తడల అబ్బు,పెంటపాటి సతీష్ , గంధం వెంకటరావు, గంట వీరబాబు ,ముమ్మిడి రాధ కృష్ణ , రుద్ర వరపు గోవింద్, నాగరాజు నాయకత్వం లో జనసేన - టీడీపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ టీడీపీ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.వారందరికీ నానాజీ పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోనికి వచ్చామని , 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి నానాజీ విజయానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ వీర మహిళలు, అధిక సంఖ్యలోజనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తా ఎన్నికల ఇన్చార్జి మల్లాడి..

**యానం మార్చి 10, ప్రభాతవార్త:**



యానం నియోజకవర్గం యానాం లో త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలకు ఇన్చార్జిగా పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ తనను నియమించినందుకు మల్లాడి సత్యనారాయణ(సత్తిబాబు) పార్టీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈమేరకు ఆదివారం ఉదయం స్థానిక పెర్రి రోడ్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో మాట్లాడుతూ వచ్చే ఎంపీ ఎలక్షన్లో యానం నుండి కాంగ్రెస్, కు అత్యధిక ఓట్ల శాతం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. తనపై అధిష్టానం నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తానన్నారు. తన రాజకీయ ప్రయాణం కాంగ్రెస్ పార్టీ తో కొనసాగుతుందన్నారు.యానం అభివృద్ధికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అబిమానులతో కలిసి రానున్న రోజుల్లో తన వంతు పాటుపడతానన్నారు.

# విమెన్ ఐకాన్ అవార్డుకు జ్యోతి ఎంపిక..

**అల్లవరం, మార్చి 10, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరబాద్‌కు చెందిన ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అల్లవరం మండలం ఓడలరేవుకు చెందిన గ్రామ వాలంటీర్ కట్టా జ్యోతికు విమెన్ ఐకాన్-2024 అవార్డు అందజేసి ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీలో పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆయా రంగాల్లో సేవలందించిన 30 మంది మహిళలకు ఈ పురస్కారాలు అందించగా ఇటీవలే తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి సంచలనం సృష్టించిన బర్రెలక్కతోపాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన కట్టా జ్యోతికి ఈ అవార్డు వరించింది. కార్యక్రమ నిర్వహకులతోపాటు ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, బాల్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ కత్తిమంట ప్రతాప్, ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు అద్దంకి రాజాయోనా తదితరుల చేతుల మీదుగా జ్యోతి ఈ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్ష, కార్యవర్గం తోపాటు బోర్డు మెంబరు జల్లి విక్టర్‌కు జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.




# నిరాడంబరంగా యువ నేత పుల్ల చందు పుట్టినరోజు వేడుకలు

## : జనావళి ఆశ్రమం లో

## వృద్ధులకు పండ్లు ,రొట్టెలు పంపిణీ

**కాకినాడ రూరల్, మార్చి 10(ప్రభాతవార్త):**



సర్పవరం గ్రామ అభివృద్ధి ప్రదాత, పుల్ల చందర్రావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు , వైసిపి నాయకులు పుల్ల చందు పుట్టినరోజు వేడుక లు సర్పవరం గ్రామంలో ట్రస్ట్ కార్యాలయం నందు నిరాడంబరంగా చందు యూత్ సభ్యులు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కురసాల కన్నబాబు చేతుల మీదుగా పుట్టినరోజు కేకు కట్ చేసి ట్రస్టు సభ్యులకు, వైసీపీ అభిమానులకు మిఠాయిలు పంచి పెట్టారు. చందు యూత్ సభ్యులు ఆధ్వర్యంలో రమణయ్యపేట జనావళి వృద్ధాశ్రమం వృద్ధులకు భోజన వితరణ చేసి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, అనుసూరి ప్రభాకర్, నేమాం చిన్న, ట్రస్ట్ సభ్యులు పుల్ల ధర్మరాజు,మంగరాజు, వార్డు సభ్యులు చక్రధర్, నూక రత్నం స్వాములు , మానెపల్లి సుధీర్,పుల్ల సురేంద్ర పాల్గొని ట్రస్ట్ అధ్యక్షుడు చందు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేటి సమాజంలో మహిళల పాత్ర కీలకం

## -ఐద్వా రాష్ట్ర కార్యదర్శి ప్రభావతి

**గండేపల్లి మార్చి 10 (ప్రభాతవార్త):**

నేటి సమాజంలో మహిళల పాత్ర కీలకమని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి ప్రభావతి అన్నారు.యుటిఎఫ్ కాకినాడ జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గండేపల్లి మండలంఉ మురారి హైస్కూల్ లో గండేపల్లి యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.యుటిఎఫ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి ప్రభావతి ముఖ్య అతిథిగా హాజరై మహిళా సాధికారత కోసం సమాజంలో మహిళ పాత్ర అనే అంశంపై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అన్నరాము,జిల్లా కమిటీ నగేష్, చక్రవర్తి, సాయి రామ్,పివివి సత్యనారాయణ, సతీష్ బాబు, నాగేశ్వరరావు, సుభాష్, రాజబాబు,లక్ష్మి దేవి పాల్గొన్నారు.ఓట్ ఫర్ ఓపిఎస్ సిపిఎస్ రద్దు ప్రధాన అంశంగా చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపిపి చలగళ్ళ దొరబాబు, ఉప సర్పంచ్ జాస్తి వసంత్ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.



# చేయూత స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహకారం

**యానాం మార్చ్ 10, ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గ%శీ% యానాంలో రోడ్డుప్రమాదంలో భర్తనుకోల్పోయిన బాధితురాలి కి ఆదివారం కాకినాడకు చెందిన చేయూత స్వచ్ఛందసంస్థ ఆద్వర్యంలో ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పరిపాలనాధికారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కురసాంపేటకు చెందిన బాధితురాలు వాడ్రేవు నూకరత్నంకు రూ.20వేల ఫిక్సి?డిపాజిట్ చేసి వాటి పత్రాలను, నెలకు సరిపడా నిత్యావసరవస్తువులను పరిపాలనాధికారి మునిస్వామి ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా చేయూత ప్రతినిధులు మాట్లాడుతూ సంస్థ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ఎమ్ రవికుమార్, కార్యదర్శి ఎమ్ఎ అలీమ్. వైస్ ప్రెసిడెంట్ ఎస్. వలీ భాషా, పవన్, ప్రవీణ్, జిలానీ, సుభహాన్, కామరాజు పాల్గొన్నారు.




# జనసేనకు బండి రాధమ్మ రాజీనామా

## - కొత్తపేట నుంచి ఇండిపెండెంట్ గా బరిలోకి

**కొత్తపేట మార్చి 10 (ప్రభాతవార్త)**



జనసేన పార్టీ నాయకురాలు కొత్తపేట కి చెందిన డాక్టర్ బండి సత్య రాధ (రాధమ్మ) ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం తన పార్టీ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2018లో జనసేన పార్టీలో చేరినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ పై నమ్మకంతో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన తనకు నేడు ఎలాంటి గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు.గత ఎన్నికల్లో కొత్తపేట అసెంబ్లీ టిక్కెట్ తనకే ఇస్తానని జనసేన పార్టీ పెద్దలు హామీ ఇచ్చారని, అయితే వివిధ సమీకరణాల నేపథ్యంలో ఇవ్వలేదని చెప్పారన్నారు. అయితే ఈ ఎన్నికల్లో కూడా తనకు ఎలాంటి గుర్తింపు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. మహిళల విభాగంలో అయినా తనకు అవకాశం ఇవ్వకపోవడం ఆవేదన కలిగించిందన్నారు. జనసేన పార్టీకి గుర్తింపు తెచ్చేందుకు, పార్టీని బలోపేతం చేసేందుకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. అయినప్పటికీ ఎలాంటి విలువ ఇవ్వకపోవడం మనస్థాపానికి గురి చేసిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని వెల్లడించారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు పంపినట్టు తెలిపారు.

# రంజాన్ ఉపవాస ప్రార్ధనలు..

**అంబాజీపేట, మార్చి 10, ప్రభాతవార్త..**

పవిత్ర రంజాన్ ఉపవాస ప్రార్ధనలను మంగళవారం నుండి నిర్వహించనున్నట్లు అంజుమాన్ ఇందాదుల్ ముస్లిమీన్ మసీదుకమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అంబాజీపేటలో మసీదును విద్యుత్తు దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రత్యేకంగా ప్రార్ధనలు చేసుకునేందుకు మసీదును తీర్చిదిద్ది,వసతులు, సౌకర్యాలను కల్పించారు. మసీదు కమిటీ అధ్యక్షుడుమహ్మద్ రఫీ, కార్యదర్శి గౌస్ మోహిద్దీన్ షరీఫ్, గౌరవ అధ్యక్షుడు మహ్మద్ యిస్మాయిల్, ఉపాధ్యక్షుడు సయ్యద్ యూనాస్,ఎంపీ కరీమ్, షేక్ కరీముల్లా తదితరులురంజాన్ ప్రార్ధనల ఏర్పాటును పర్యవేక్షిస్తున్నారు.



# ఘనంగా శ్రీశ్రీశ్రీ వేణు దత్త సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రతం

## -సుఖ సంతోషాలు కోరికలు ప్రాప్తి -నాగ కాలభైరవ బాబా









**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో మార్చి 10 (ప్రభాతవార్త):**

శ్రీశ్రీశ్రీ వేణు దత్త సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రతాన్ని ఆచరించడం ద్వారా ఆయా కుటుంబాలకు దీర్ఘాయుష్ తో పాటు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కోరికలు సిద్ధిస్తాయని దత్త అవధూత విశ్వ గురువు హిమాలయ వాసి దేవదేవుడు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ రామదూత స్వామి దివ్య అనుగ్రహంతో ప్రథమ శిష్యులు నాగ కాలవ భైరవ బాబా కుమారస్వామి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మోడేకుర్రు లో వార్త జాతీయ దినపత్రిక బ్యూరో ఇంచార్జ్ వట్టికూటి లలితా గోవిందరావు పెళ్లిరోజు పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ వేణు దత్త సువర్ణ లక్ష్మీ దాంపత్య వ్రతాన్ని, రామదూత స్వామి అభిషేకం, హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామదూత స్వామి ప్రథమ శిష్యులు నాగ కాల భైరవ బాబా కుమారస్వామి, పవిత్రమ్మ అమ్మవారు, అపర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజలకు అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు రామదూత స్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రామదూత స్వామి భక్తులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ముకరం హుస్సేన్ కు ఘన సన్మానం.

**మామిడికుదురు. మార్చి10 ప్రభాతవార్త.**

తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా హాజీ ముకర్రం హుస్సేన్ ను పార్టీ అధిష్టానం నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు ముస్లింలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాలెం సుబ్బారావు ఇంటి వద్ద నగరం గ్రామ ముస్లిం లు ఆదివారం సన్మానసభ ఏర్పాటు చేశారు.ఈ సభలో హాజీ ముకరం హుస్సేన్ ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు జాలెం శ్రీనివాస్ రాజా ,గ్రామ సర్పంచ్ జాలెం రమణకుమారి, షేక్ సుభాన్, అబ్రార్ హుస్సేన్, ఎంకే అబ్బాస్, సర్కిల్ రజా అలీ, రాజక్ అలీ, మొహమ్మద్ మీరా, కోళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మామిడికుదురులో ఉచిత మెగా వైద్య శిబిరం.

**మామిడికుదురు.మార్చి10 ప్రభాతవార్త.**

మానవత్వం స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో మానవతా వాదుల సహాయ సహకారంతో మామిడికుదురు డా.బిఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది.ఈ వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ ప్రారంభించారు.వైద్యులు159 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు.వైద్యులు, డా.ఎం.శివ అశీష్, డా.అంజలి,డా.కోట నితీశ్వర్,డా.సలాది శర్వాణి లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈలి శ్రీనివాస్,వాసంశెట్టి శంకర్రావు, సేవాసంస్థ సభ్యులు బత్తుల శ్రీనివాస్,ఇంటి గణపతి,గెద్దం రాంబాబు,విజయ్,బి.సాగర్, బి.శ్రీరామ్,కె.మురళి,బి.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిస్తే ఆశయం సిద్దిస్తుంది - దుర్గా బాయ్

**అమలాపురం టౌన్, మార్చి 10 ప్రభాతవార్త.**

అమలాపురం పట్టణ మహిళా అధ్యక్షురాలు, పట్టణ 10వ వార్డు కౌన్సిలర్ కొల్లాటి దుర్గాబాయ్ అధ్యక్షతన మీనాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్మన్ కల్వకొలను ఛాయా దేవి, దివంగత మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టిబ్బాయి సతీమణి అరుణ, అమలాపురం మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి రెడ్డి సత్య నాగేంద్ర మణి విచ్చేశారు. ఈ సందర్భంగా దుర్గా బాయ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసి ఉన్నత స్థాయి కి ఎదగాలన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళల ఉన్నతి పై ప్రసంగించారు .అనంతరం సందర్భంగా పట్టణంలో వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దిట్టకవి అమ్మాజి, రాష్ట్ర కార్యదర్శి పెయ్యల సంధ్య, చిట్టూరి లక్ష్మి, మాజీ కౌన్సిలర్లు మట్టపర్తి పార్వతి,సంసాని శ్యామల దేవి, గొవ్వాల శ్రీదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు పడాల శ్రీదేవి, తిక్కా లక్ష్మి, వాసర్ల లక్ష్మీ, దొంగ నాగ సుధా రాణీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేరీ, కో ఆప్షన్ సభ్యురాలు షేక్ సుల్తానా,మెప్మా సిఎంఎం రామ లక్ష్మి, సిఓ దేవకీ రాజేశ్వరి, కృష్ణవేణి, ఆర్ పి లు, తదితరులు హాజరయ్యారు.



# ఘనంగా కుడుపూడి జన్మదిన వేడుకలు

**అమలాపురం,మార్చి10, ప్రభాతవార్త.**

అమలాపురం శెట్టి బలిజి గ్రంథాలయంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నిజాయితీగా నిబద్ధత కలిగిన నేతగా కుడుపూడి భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని పలువురు పుష్పగుచ్ఛం లను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి.వైస్ చైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్.వైసిపి పార్టీ బీసీ జిల్లా సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, నాగారపు వెంకటేశ్వర్లు,కుడుపూడి త్రినాధ రావు,చిట్టూరి పెదబాబు తదితరులు ఉన్నారు. అలాగే జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు తాళాబత్తుల అప్లాచార్యులు, కోశాధికారి కోసూరి చిదంబరాచారి, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి ఆవుపాటి వేణుగోపాల్ సభ్యులు పాల్గొని సూర్యనారాయణ రావుకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.



# ఓ ఎన్ జి సి పై అఖిలపక్షం ఉమ్మడి ఉద్యమ పోరాటానికి సిద్ధం

## : మత్స్యకారుల శిబిరానికి సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి సంఘీభావం

**కాకినాడ రూరల్, మార్చి 10(ప్రభాతవార్త):**

ఓఎన్జిసి చమురు వెలికితీతలో నష్టపోతున్న మత్స్యకారులకు మద్దతుగా అఖిలపక్ష నేతలు ఉద్యమ పోరాటానికి సిద్ధమయ్యారు.కేజీ బేసిన్ లో ఆయిల్ నిక్షేపాల అన్వేషణ కారణంగా నష్టపోతున్న మత్స్యకారులకు నష్టపరిహారం అందించే విషయంలో రాజకీయాలకు అతీతంగా ఉమ్మడి ఉద్యమ కార్యాచరణకు సమయత్వం కావాలని అఖిలపక్ష నేతలు పిలుపునిచ్చారు. చమురు సంస్థల నిర్వాకాల వల్ల నష్టపోతున్న మత్స్యకారులందరికీ న్యాయం జరగాలన్న ఒకే ఒక్క ఎజెండాతో ముందుకు సాగాలని నిర్ణయించారు. స్థానిక లంగరు రేవు వద్ద ఓ ఎన్ జి సి కి వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న నిరసన శిబిరాన్ని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు ఆదివారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. తొలుత సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ మత్స్యకారులకు న్యాయం చేసే విషయంలో ఓఎన్జిసి సంస్థ మీనమేషాలు లెక్కించకుండా వెంటనే పరిహారంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే కాకినాడ సత్తా ఏమిటో చూపిస్తామనిహెచ్చరించారు. మత్స్యకారులకు పరిహారం అందించాలన్న ఒకే ఒక్క అజెండాతో రాజకీయ పార్టీలన్నీ ఏకమై ఉమ్మడి కార్యాచరణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే కేజీ బేసిన్ లో వెలికి తీసిన నిక్షేపాల్లో రాష్ట్ర వాటా కోసం అసెంబ్లీ వేదికగా గట్టిగా డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్, మత్స్యకార ప్రతినిధులు ఓ.ఎన్.జి.సి అధికారులకు తో సోమవారం జరిగే సమావేశంలో స్పష్టమైన సమాధానం రాకపోతే భవిష్యత్ కార్యాచరణను ఆ వెంటనే ప్రకటిస్తామని స్పష్టం చేశారు.. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే సిసిమిక్ సర్వే ను నిలుపుదల చేశామని, ఓ ఎన్ జి సి దిగి రాకపోతే సముద్రంలోకి వెళ్లి మరీ కార్యకలాపాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. జిల్లాస్థాయిలో కలెక్టర్ సమక్షంలో జరిగే చర్చలు ఫలప్రదం కాగలవని ఆశిస్తున్నామని, అలా కాని పక్షంలో సీఎంఓ స్థాయిలో కూడా సమావేశం ఏర్పాటు చేసి మత్స్యకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.రాజకీయాలకు అతీతంగా కలసి వచ్చే ప్రతి ఒక్కరిని ఉద్యమంలో భాగస్వాములను చేసి మత్స్యకారులకు న్యాయం జరిగేందుకు శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఈ ఉద్యమం రానున్న ఎన్నికలతో కానీ, రాజకీయాలతో కానీ



సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ ప్రాంత మత్స్యకారులకు న్యాయం జరగాలన్నదే ఏకైక ఎజెండా అని పేర్కొన్నారు.కేజీ బేసిన్ నుంచి లక్షల కోట్ల సంపద తరలించుకు వెళుతున్న సంస్థలు సముద్ర వేటనే జీవనాధారంగా చేసుకున్న మత్స్యకారులకు న్యాయం చేసే విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నాయని ప్రశ్నించారు. ఉప్పాడ నుంచి ఉప్పలంక వరకు దాదాపు 40 వేల మత్స్యకార కుటుంబాలు నిక్షేపాల వెలికితీత వల్ల నష్టపోతాయని ప్రాథమికంగా అంచనా వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, అఖిలపక్ష పార్టీ నాయకులు తాటిపాక మధు, కే బోడకొండ, తోకల ప్రసాద్, కాటాడి జానకిరామ్,చక్రవర్తి , నరాల శివ, జాషువ,పిట్టా వరప్రసాద్, సంపత్ కుమార్ , చెక్కా నూకరాజు, కుక్కల పోతురాజు , పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేము ఎప్పుడూ ప్రజాసేవకులమే

## - ఎమ్మెల్యే జక్కంపూడి.

**సీతానగరం మార్చి 10 ప్రభాతవార్త.**

ప్రజలకు నిరంతరం మేలు చేయాలనే సంకల్పంతో ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు అమలు చేస్తూ ప్రజా సేవకులుగానే ఉన్నామని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. రఘుదేవపురం గ్రామంలో డ్వాక్రా మహిళలకు నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వైయస్సార్ ఆసరా కింద 13 కోట్ల 97 లక్షలు, వైయస్సార్ చేయూత పథకం క్రింద 6 కోట్ల 43 లక్షలు విలువైన చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో చరిత్రలో ఇప్పుడు చూడలేనంత అభివృద్ధి గత ఐదు సంవత్సరాల కాలంలో చేశామని ప్రజల సంక్షేమం కోసం 1158 కోట్ల రూపాయలు, అభివృద్ధి కింద మరో 1158 కోట్ల రూపాయలను ఖర్చు చేశామన్నారు. నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ప్రతి మహిళకు లబ్ధి చేకూర్చిన ప్రభుత్వం వైఎస్సార్ ప్రభుత్వమని మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్దపీట వేశామని, యాభై శాతం పదవులు మహిళలకి కేటాయించామని, నియోజకవర్గంలో 20వేల 172 మందికి ఇళ్ల పట్టాలు అందించామని అన్నారు. రైతు సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతూ వారి అవసరానికి రెండు పంటలకు నీరు అందిస్తూ విత్తనాల నుంచి విక్రయాల వరకు రైతాంగానికి సహకరించామని అన్నారు. గత ఐదేళ్లలో ప్రజల సంక్షేమం కోసం



వారి వారి ఖాతాలలో 2 లక్షల కోట్లకు పైగా నిధులు జమ చేస్తూ 137 సార్లు ముఖ్యమంత్రి బటన్ నొక్కారని ఇదే సంక్షేమం సుపరిపాలన కొనసాగేందుకు మహిళలంతా రెండుసార్లు బటన్ నొక్కి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని అన్నారు. ముందుగా చిన కొండేపూడి, కాటవరం గ్రామాల్లో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి విజయలక్ష్మి, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, సర్పంచ్ చంద్ర లీల, ఏరియా కోఆర్డినేటర్ జనార్ధన్, ఏపీఎం మహాలక్ష్మి, ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ టీవీఎస్ ఎన్ మూర్తి, డ్వాక్రా మహిళలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి, శ్రేయస్సే సీఎం లక్ష్యం

## ఎంపీ గీత - సమస్యలు పరిష్కరించండన్న ప్రజలు

**యు.కొత్తపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పరిపాలన జరుగుతుందని కాకినాడ ఎంపీ, పిఠాపురం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్చార్జి వంగా గీతా విశ్వనాథ్ అన్నారు. మండలంలోని కొమరగిరిలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కామన్న గారి పాకలు, నాగం పేట, వెంకటరాయపురం, చిన్న కలవలదొడ్డి, శొంఠివారి పాకలలో జల్ జీవన్ మిషన్ కార్యక్రమములో భాగంగా ప్రతి ఇంటికి కుళాయి పథకానికి రూ.1.26 కోట్లతో త్రాగునీటి ట్యాంకులు, పైపులైన్ల నిర్మాణానికి, ఆనంద నగర్ లో రూ. 5 లక్షల ఎంపీ నిధులతో నిర్మించబోయే కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొమరగిరికి గతంలో రూ.75 లక్షలు, ప్రస్తుతం రూ. 1.26 కోట్లతో ఇంటింటికి తాగునీటి పథకానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగానే సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన అందుతుందన్నారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. అయితే కామన్న గారి పాకలలో ప్రజలు పలు సమస్యలు ఎంపీ ముందు ఏకరువు పెట్టారు. డ్రైనేజీలు లేవని, త్రాగునీరు సక్రమంగా అందడం లేదని, స్మశానానికి సక్రమమైన దారి లేదని, విద్యుత్తు స్తంభాలు పొలాలలో ఉండడంతో విద్యుత్తుకు అంతరాయం కలిగితే మరమ్మత్తులకు రోజు పడుతుందని ఆమె ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నాగంపేటలో డ్రైనేజీలు నిర్మించాలని, స్మశానమే లేదని, పిఠాపురం- గోర్స రోడ్డు పరిస్థితి చూడండి అని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఇళ్ల స్థలాల విషయంలో తమ గ్రామా లలోని లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని సర్పంచి కండేపల్లి సత్యశ్రీతో సహా పలువురు లబ్ధిదారులు వాపోయారు. దీంతో ఆమె సంబంధిత అధికారులతో చర్చించి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో



చెట్టుబత్తిని సురేష్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి పెద్దకాపు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కరరి చంటిబాబు, గోరిసే కాపురెడ్డి, గుల్లపల్లి సత్యనారాయణ, నరుకుర్తి వెంకట లక్ష్మి, వైయస్సార్ సిపి జిల్లా యువజన అధ్యక్షుడు కొప్పన శివనాథ్, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర డైరెక్టర్ బత్తుల సాయి, ఆర్.డబ్ల్యు. ఎస్ డిఈ శ్రీదేవి, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు టిడిపి తోనే సాధ్యం మండల పార్టీ అధ్యక్షులు అప్పారావు

## ముసలయ్య పేటలో సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

**తొండంగి/ శంకవరం మార్చి 10 ప్రభాతవార్త**



తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చొక్కా అప్పారావు పేర్కొన్నారు. తొండంగి మండలం వి.ముసలై పేట గ్రామంలో. టిడిపి జనసేన. ప్రవేశపెట్టిన మేనిఫెస్టివల్. బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటింటికి తెలియజేయడం జరిగింది. తెలుగుదేశం జనసేన పార్టీ లు అధికారంలోకి వస్తే యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు. లేదా నెలకు రూ. 3.000నిరుద్యోగ భృతి, స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ..15.000. ప్రతి రైతుకు ఏటారూ..20.000ఆర్థిక సాయం. ప్రతి ఇంటికి ఉచితంగ ఏడాదికి 3. గ్యాస్ సిలిండర్లు. ప్రతి మహిళకు నెలకు రూ..1500. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 50. సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి. రూ.4000. పింఛన్ అందించడం జరుగుతుందని తెలిపారు నియోజకవర్గంలో నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీ అభ్యర్థి యనమల దివ్య గ్రామాల్లో విస్తృతంగా పర్యటించడం జరుగుతుందని, రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే పథకాలను ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో .రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి. పేకేటి హరికృష్ణ జిల్లా మత్స్యకారుల అధ్యక్షులు. కోడా వెంకటరమణ ధనవైపేట మాజీ జెడ్పిటిసి చొక్కా కాశీ ముసలయ్య పేట సర్పంచ్ తాడిపర్తి శ్రీనివాసరావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ దానవైపేట ఎరి పిల్లి కాశీ ,మాజీ జడ్పిటిసి ఎర్రయ్యపేట బడే మంగ ఒంటిమామిడి టిడిపి యూత్ లీడర్ రాజాన రామకృష్ణ అధిక సంఖ్యలో గ్రామస్తులు కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ పాలిట శనేశ్వరం



శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లకు పవిత్ర కృష్ణానది జలాల్లో అవభృథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## వేదోక్తంగా అవభృథోత్సవం

### స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, లోక సంక్షేమార్థం సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, మార్చి 10, ప్రభాతవార్త:** శ్రీ గంగా భవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లకు ఆదివారం నాడు వేదోక్తంగా అవభృథోత్సవాన్ని పండితులు నిర్వహించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నుండి శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకీలో జయ జయ ధ్వనుల నడుమ పవిత్ర కృష్ణ నదీ తీరానికి తీసుకెళ్లిన తదుపరి శ్రీ స్వామి అమ్మవార్లకు పవిత్ర కృష్ణాజలాలతో అవభృథ స్నానాలు గావించిన అర్చకస్వాములు అనంతరం దుర్గమ్మ ఆలయంలో పూర్ణాహుతిని నిర్వహించి పవిత్ర శివరాత్రి ఉత్సవాలకు వేదస్వస్తి పలికారు. అంతకుముందు ఆలయంలో ధాన్యకోట్నోత్సవం, వసంతోత్సవం నిర్వహించిన అనంతరం అవభృథస్నానాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను మేళతాళాలుమంగళవాయిద్యాల నడుమ సమర్పించారు.

**లోకసంక్షేమార్థం సూర్యోపాసన:** సకల లోకాలకు వెలుగులు అందించే సూర్యభగవానునికి ఆదివారం మాఘమాసం సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో సూర్యోపాసన నిర్వహించారు. ఆదిత్య హృదయం, అరుణం, సూర్యాష్టకం లను పఠిస్తూ అర్చకస్వాములు సూర్యనమస్కారాలతో సూర్యోపాసనను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, వేదపండితులు, అర్చకస్వాములు, ఆలయ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

### ఆర్థిక నేరస్తులు కెసిఆర్, హరీశ్‌రావును శిక్షించాలి

### 'బిఆర్ఎస్ అబద్ధాలు-కాగ్ చెప్పిన వాస్తవాలు' చర్చాగోష్టిలో కోదండరామ్

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబ స్వార్థానికి సజీవసాక్ష్యమైన కాళేశ్వరం ప్రాజెక్టు సాగు నీరు, తాగునీరు అవసరాలు తీర్చకపోగా రాష్ట్ర ఆర్థిక సంక్షోభానికి అదొక శనేశ్వరంగా దాపురించిందని టిజెఎస్ అధ్యక్షుడు కోదండ రామ్ విమర్శించారు. ఆదివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు బిఆర్ఎస్ అబద్ధాలు-కాగ్ చెప్పి వాస్తవాలు అంశంపై చర్చలో ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో కాళేశ్వరం రీతిలో కూలిపోయిన ప్రాజెక్టులేదని అన్నారు. ఇంజినీరింగ్ వ్యవస్థ అభాసుపాలైందని, 87,4440 కోట్లకు వడ్డీలు కూడా అడ్డగోలుగా పెరిగి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే మారిందని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు కాళేశ్వరం నిర్మాణాన్ని తప్పు పట్టారని కాగ్ అందులో ఆర్థిక దుర్వినియోగం కూడా కళ్లకు కట్టినట్లు చూపినా ఇంకా బిఆర్ఎస్ బుకాయిస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నదని ఆరోపించారు. దీనివల్ల సాగునీటి రంగం సంక్షోభంలో పడిందని కృష్ణా, గోదావరి నదుల్లో మనకు రావాల్సిన వాటాను దక్కకుండా కెసిఆర్ చేశారని ఆరోపించారు. కాళేశ్వరం కుంగుబాటు బాధ్యులను రాష్ట్రప్రభుత్వం గుర్తించి శిక్షించాలని కోరారు.

మల్లన్నసాగర్‌లో 20 టిఎంసిల కంటే ఎక్కువ నీరు నింపితే అది తెగిపోయే ప్రమాదం ఉందని, కనీసం ఐదులక్షల మంది ప్రజలకు ముప్పు ఉంటుందని కోదండరామ్ ఆందోళన చెందారు. డ్యామ్ పేరుతో డబ్బులు దోచుకున్నారని, సరైన విచారణ చేసి ఆర్థిక నేరస్తులు కెసిఆర్, హరీశ్‌రావులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మేడిగడ్డ సందర్శనకు ఇటీవల బిఆర్ఎస్ నేతలు వెళ్లారు అంతకుమందు మేం వెళితే.. కెసిఆర్ ఏం పీకటానికి వెళ్లారని ప్రశ్నించారని గుర్తు చేశారు. మరి బిఆర్ఎస్ ఎందుకు వెళ్లిందని ఆయన ప్రశ్నించారు.

మేడిగడ్డ పగుళ్లు కావు అవి తెలంగాణ ప్రజల గుండెపగుళ్ళు అని ఆయన ఆవేదన చెందారు. మేడిగడ్డపై నాలుగునెలలో విచారణపూర్తి చేసి నివేదిక ఇవ్వగానే ప్రభుత్వం కూడా ఆ నివేదిక ఆధారంగా అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి నిర్ణం తీసుకోవాలన్నారు.




ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు బిఆర్ఎస్ అబద్ధాలు-కాగ్ చెప్పి వాస్తవాలు అంశంపై చర్చలో మాట్లాడుతున్న టిజెఎస్ చీఫ్ కోదండరామ్

రిటైర్డు ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి, ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, పాశం యాదగిరి మాట్లాడుతూ పెద్దపెద్ద ప్రాజెక్టులు పర్యావరణానికి హితం కావని అమెరికాలో 2119 ప్రాజెక్టులు కూల్చివేస్తున్నారని, ఇక్కడ కూడా చెరువులు కుంటలు బాగు చేసుకొని నీటి నిల్వ సామర్థ్యం పెంచు కోవాలని వారు అన్నారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పశ్య పద్మ, కె.వి ప్రతాప్, ఇంజినీర్లు లక్ష్మీనారాయణ విఠల్‌రావు తదితరులు మాట్లాడుతూ కాళేశ్వరం నేరస్తులను కఠినంగా శిక్షించాలన్నారు.

### పేదల నుంచి సేకరించిన భూములను

## మళ్లీ వారికే ఇచ్చేయాలి

### పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తే ప్రజాకోర్టులో శిక్ష తప్పదు: సిపిఐ మావోయిస్టు పార్టీ

**తొగుట, మార్చి 10, ప్రభాతవార్త :** తొగుట మండల పరిధిలోని పెద్ద మాసాన్‌పల్లిలో పేదల నుంచి సేకరించిన భూమిని వెంటనే వారికి ఇచ్చేయాలని లేదా సంబంధిత వ్యక్తులకు ప్రజాకోర్టులో శిక్ష తప్పదని సిపిఐ మావోయిస్టు పార్టీ నేతలు హెచ్చరించారు. హెటిరో ఫార్మా కంపెనీ నిర్మాణం కోసం తొగుట మండల పెద్దమాసాన్‌పల్లి, కొండపాక మండలం సిరిసినగండ్లల్లో 8 యేళ్ల క్రితం కంపెనీ యాజమాన్యం 400 ఎకరాలు రైతుల వద్ద నుంచి సేకరించింది.



హెటిరో ఫార్మా కంపెనీ కోసం యాజమాన్యం సేకరించిన భూముల్లో వెలిసిన పోస్టర్లు

ఫార్మా కంపెనీ నిర్మాణానికి భూమి కొనుగోలు చేస్తున్నామనే విషయం గ్రామస్తులకు తెలియకుండా మధ్యవర్తుల ద్వారా రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసినా.. ఈ విషయం గ్రామస్తులకు తెలియడంతో ఆ భూముల్లో టెంట్లు వేసి పెద్ద యెత్తున ఉద్యమం చేసి నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అయితే శనివారం రాత్రి సిపిఐ మావోయిస్టుల పేరిట కంపెనీ భూముల వద్ద ఉన్న గోడలపై పోస్టర్లు వెలిశాయి. పెట్టుబడిదారులకు కొమ్ము కాయాలని చూస్తే ప్రజాకోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. పేదల భూములను తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేయడం చేశారు.

### నీట్ దరఖాస్తుల పొడిగింపు.. 16 చివరి తేదీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 10:** నీట్ అండర్ గ్రాడ్యుయేట్ పరీక్ష ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును ఈనెల 16 వరకు పొడిగిస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) ప్రకటించింది. దరఖాస్తులో భారీ సంఖ్యలో వస్తున్నందున గడువు పొడిగిస్తున్నట్లు ఎన్‌టిఏ వెల్లడించింది. నీట్ యూజీ పరీక్షను ఎన్‌టిఏ మే 5న నిర్వహిస్తోంది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం గం.5.20 వరకు పరీక్ష నిర్వహించనున్నారు. నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వెబ్ సైట్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఎన్‌టిఏ సూచించింది.

### బిటి పత్తి విత్తన ధర ఖరారు చేసిన కేంద్రం

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** బీటీ పత్తి విత్తన ధరను ఖరారుచేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. పత్తిపంటలో ప్రధానమైన బీటీ-1, బీటీ-2 రకాలకు చెందిన విత్తనాల ధరలను ప్రకటించింది. 450 గ్రాముల బీటీ-1 రకం పత్తి విత్తన ధర రూ. 635, బీటీ-2 రకానికి చెందిన విత్తనం ధరను రూ.864లుగా నిర్ణయించినట్లు వెల్లడించింది.

## రూ.300 కోట్ల లాభంతో ఆర్ఎఫ్‌సిఎల్

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) లాభాల్లో పయనిస్తోంది. డిసెంబరు 31తో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికానికి సంబంధించి 300 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని ఆర్జించింది. ఈ మేరకు రామగుండం ఎరువుల కర్మాగారం అధికారులు వీటి వివరాలను వెల్లడించారు. అత్యాధునిక సాంకేతక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ కర్మాగారం విజయవంతంగా యూరియాను ఉత్పత్తి చేస్తోంది.

డిసెంబరు 31తో ముగిసిన త్రైమాసికంలో 3,523 కోట్ల రూపాయల నిర్వహణతో ఉంది. అయితే అంతకుముందు 2022-23 సంవత్సరంలో 4,586 కోట్ల రూపాయల లావాదేవీలతో కేవలం 8.53 కోట్ల రూపాయల మేర మాత్రమే లాభాలు సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సాంకేతిక అవరోధాలు, బ్రేక్ డౌన్లను అధిగమించడంతో లాభాల బాట పట్టింది.

సెప్టెంబరు నాటికి 2,488 కోట్ల రూపాయల వ్యాపారంతో 186.53 కోట్ల రూపాయల మేర లాభాలను ఆర్జించిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ డిసెంబరు నాటికి 300 కోట్ల రూపాయల లాభాల్లోకి చేరుకోవడం విశేషం. ఇది మరింత పెరిగి ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 400 కోట్ల రూపాయలకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## తరుణ్‌చుగ్ సమక్షంలో బిజెపిలో చేరిన నలుగురు నేతలు

### బిఆర్ఎస్ పని ఖతం: ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల సమయంలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన నలుగురు కీలక నేతలు బిజెపిలో చేరారు. ఆదివారం ఢిల్లీలో బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్, ఎంపి డా.లక్ష్మణ్ సమక్షంలో వారు పార్టీ కండువా కప్పుకున్నారు. బిఆర్ఎస్‌కు చెందిన నలుగురు కీలక నేతలైన మాజీ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, జలగం వెంకటరావు, మాజీ ఎంపిలు గొడెం నగేష్, సీతారాం నాయక్‌లు బిజెపి కండువా కప్పుకున్నారు. హుజుర్‌నగర్ ఉప ఎన్నికల్లో గెలిచిన సైదిరెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారు. కాగా సైదిరెడ్డి మాజీ మంత్రి కెటిఆర్‌కు అత్యంత సన్నిహితుడు, ఇక జలగం వెంకట్రావ్ ఖమ్మంలో జిల్లాలో కీలక నేత, 2018 జరిగిన ఎన్నికల్లో ఆయన ఒక్కడే గెలుపొందగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయనకు సీటు ఇవ్వలేదు. దీంతో గత కొంత కాలంగా అసంతృప్తితో ఉన్న ఆయన బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పని ఖతం**

బిఆర్ఎస్ నేతలు బిజెపిలో చేరిన సందర్భంగా ఎంపి డా.లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ పని ఖతం అయిందన్నారు. తెలంగాణలో గతంలో కంటే ఎక్కువ పార్లమెంటు స్థానాలు గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. ఎలాంటి ఆరోపణలు లేకుండా మోడి ప్రభుత్వం దేశం కోసంన పనిచేస్తుందన్నారు.

## అన్ని రంగాల్లో మధిర నియోజకవర్గం అభివృద్ధి

### రూ.4,318.70 లక్షల వ్యయంతో 44.10 కి.మీ మేర రహదారుల నిర్మాణం

### ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**బోనకల్, మార్చి 10, ప్రభాతవార్త:** మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో పర్యటించిన ఆయన రూ.4,318.70 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చింతకాని మండలం పొద్దుటూరు నుంచి పాతర్లపాడు వరకు రూ. 700.00 లక్షలతో 5.30 కి.మీ మేర నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు రాఘవాపురం నుంచి అల్లీపురం వరకు రూ. 200 లక్షలతో, 1.70 కి.మీ రోడ్డు విస్తరణ పనులకు, రాఘవాపురం, నుంచి లచ్చగూడెం వరకు రూ. 280 లక్షలతో 3 కి.మీ మేర నిర్మించనున్న బిడి రోడ్డుకు రాఘవాపురం నుంచి లచ్చగూడెం వరకు రూ. 320.00 లక్షలతో 2.50కి.మీ మేర నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, బోనల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో రూ. 20.00 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆళ్లపాడు నుంచి గోవిందాపురం వరకు రూ. 289.80 లక్షలతో 3.20 కి.మీ మేర నిర్మించనున్న నూతన బిటి రోడ్డుకు, లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు వరకు రూ. 277. 25 లక్షలతో 3.00 కి.మీ మేర నిర్మించనున్న బిటి రోడ్డుకు, కలకోట నుంచి నారాయణపురం వరకు రూ. 85.00 లక్షలతో 5.00 కి.మీటర్ల మేర నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. రూ.422. 15 లక్షలతో గోవిందాపురం నుంచి మోటమర్రి వరకు 4.60 కి.మీ మేర నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు రూ.539.50 లక్షలతో ఆళ్లపాడు నుంచి నారాయణపురం 5.00 కి.మీ మేర నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు, అనంతరం ముదిగొండ మండలం వనంవారి కృష్ణాపురం గ్రామానికి చేరుకుని గోకినపల్లి, వెంకటాపురం, చిరుమర్రి, వనంవారి కిష్టాపురం, జగన్నాథపురం ఆర్అండ్‌బి రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.



ఆదివారం చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన తర్వాత మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గం అన్ని మారుమూల ప్రాంతాలకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి రవాణ వ్యవస్థను మెరుగు పర్చడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, అర్హులైన పేదలకు అభయ హస్తం, సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. అనంతరం చింతకాని మండలంలో పాత్రికేయుల సమావేశంలో భట్టి మాట్లాడుతూ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల కార్య క్రమాన్ని సహచర మంత్రులతో కలిసి ప్రారంభిస్తారని తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున ప్రతి నియోజకవర్గానికి ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు చొప్పున మంజూరు చేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యాం ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రమౌళీశ్వరరావు, ఖమ్మం ఆర్‌డిఓ జి. గణేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో అమానుషం

### విషం కలిపిన పాలుతాగి చిన్నారుల మృతి

### పరారీలో తల్లిదండ్రులు

**గార్ల, మార్చి 10, ప్రభాతవార్త:** విషం కలిపి ఉన్న పాలుతాగి అభంశుభం తెలియని ఇద్దరు చిన్నారులు అనుమానాస్పద స్థితిలో కన్నుమూసిన విషాద సంఘటన ఆదివారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి సీతంపేట పంచాయితీ అంకన్నగూడెం గ్రామానికి చెందిన పెండగట్ల అనిల్ బయ్యారం మండలం నామాలపాడు గ్రామానికి చెందిన దేవితో ప్రేమవివాహం జరిగిందని, కూలీపనులు చేసుకుంటు నామాలపాడు గ్రామంలో ఉంటు అప్పుడప్పుడు అంకన్నగూడెం గ్రామంలోని తన తండ్రి వెంకన్న వద్దకు వస్తుపోతు సుఖంగా జీవనం గడుపుతున్నారని తెలిపారు. వీరికి ఇద్దరు పాపలు లోహిత(3సం.), జస్విత(11నెలలు) బంగారు బొమ్మలు లాంటి సంతానం. గతవారం రోజుల క్రితం నామాలపాడు నుండి పిల్లలతో కలిసి అంకన్నగూడెం గ్రామానికి వచ్చారని దంపతులు పిల్లలతో బాగానే ఉంటున్నారని, ఏంజరిగిందో తెలియదు, స్థానికంగా కిరాణం నడుపుకుంటున్న అనిల్ తండ్రి ఎప్పటిలాగే ఆదివారం ఉదయం లేచి ఇంటి నుండి కిరాణం షాపుకు వెళ్ళి తిరిగి 10గంటల సమయంలో ఇంటికి వచ్చేసరికే కొడుకు, కోడలు లేకపోవడం, ఇంటి తలుపులు తెరిచి చూసేసరికే చిన్నారులు విగతజీవుల్లా పడిఉండటం, పాలడబ్బా, మందుడబ్బా ఉండటం చూసి భయంవేసి చుట్టుపక్కల వారిని పిలవడం జరిగింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి, గార్ల బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై జీనత్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

మృతి చెందిన చిన్నారుల తాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్‌కుమార్ తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు అనిల్ దేవి పరారిలో ఉండటాన్ని పలు అనుమానాలకు తావిస్తుందని పోస్ట్‌మార్టం నిమిత్తం చిన్నారులను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి సభకు పటిష్ట భద్రత

### మణుగూరు డిఎస్పీ వి.రవీందర్‌రెడ్డి



మణుగూరులోని సభ ప్రాంగణం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిఎస్పీ రవీందర్‌రెడ్డి

**మణుగూరు,మార్చి 10, ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన సభకు భద్రత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన సభకు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనలో భాగంగా ప్రజాదీవెన సభలో ఎలాంటి అంవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా సభ ప్రాంగణంతోపాటు రెండు హెలిప్యాడ్‌లు, వాహన పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అడిషనల్ ఎస్పీతోపాటు డిఎస్పీలు ఆరుగురు, సీఐలు 21మంది, ఎస్సైలు 32 మంది, 500 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

### మణుగూరుకు సిఎం రేవంత్‌రెడ్డి

### ప్రజాదీవెన సభకు ఏర్పాట్లు పూర్తి

### సభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## నేడు ప్రజాదీవెన సభ

**మణుగూరు, మార్చి 10, ప్రభాతవార్త :** నేడు మణుగూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారు. మణుగూరులోని ప్రభుత్వ ఐటీఐ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ప్రజాదీవెన బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. అన్ని శాఖల సమన్వయంతో జిల్లా యంత్రాగం ఏర్పాట్లును పూర్తి చేసేందుకు నిరంతరం శ్రమించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగిచబోయే సభావేదిక ఏర్పాట్లకు సభాస్థలి వద్ద పనులు పూర్తయ్యాయి. సభకు హాజరయ్యే ప్రజలు, అభిమానుల కోసం ప్రత్యేకంగా అధికారులు గ్యాలరీలు ఏర్పాటు చేశారు. సభకు వచ్చే వీఐపీల కోసం ప్రత్యేకంగా వాహన పార్కింగ్ తదితర అంశాలపై పోలీస్ శాఖ సూచనల మేరకు భద్రతా ఏర్పాట్లు నిర్వహించారు. ప్రజాదీవెన విజయవంతం కావాలనే లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు సభాస్థలి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ద కనబరిచారు. ప్రత్యేకంగా సభ ప్రాంగణంతోపాటు రెండు హెలిప్యాడ్‌లు, పార్కింగ్ స్థలాల్లో ఏర్పాట్లు పూర్తి చేసి అంతా సిద్ధం చేశారు. బహిరంగ సభ స్థలి వద్ద వేదికను సిద్ధం చేశారు. సభ స్థలి వద్దకు చేరుకునే స్థలాలను చదునుచేసి బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ఆదివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మణుగూరులో పర్యటించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన సభ ఏర్పాట్లను పరిశీలించి స్థానికంగా ఏర్పాట్లలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. ఏజెన్సీ ప్రాంతం లోని పినపాక నియోజకవర్గంలో తొలి సభ కావడంతో హస్తం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించనున్నారు. ప్రజాదీవెన సభకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ప్రజాదీవెన సభకు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి, డీసీసీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య వీరితో కాటిబోయిన నాగేశ్వరరావు, చందా సంతోష్‌కుమార్, బట్టా విజయ్‌గాంధీ, పోలెబోయిన శ్రీవాణి, పీరినాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, గణేష్‌రెడ్డి, కేవీ రావు, పుచ్చకాయల శంకర్, వి.కృష్ణంరాజు, తిరుమలేష్, తరుణ్‌రెడ్డి, బల్లెం సురేష్, నిట్టా జీవరత్నం, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు.



ఆదివారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మణుగూరులో సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

# నారీశక్తి ఏమిటో నిరూపించాలి



అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మహిళామోర్చా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**

**రాష్ట్ర కార్యాలయంలో మహిళా మోర్చా కార్యవర్గ సమావేశం**

పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళా నేతలకు దిశా నిర్దేశం

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మహిళలు అంతా నారీశక్తిని నిరూపించాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పిలుపునిచ్చారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మహిళా మోర్చా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని, వచ్చే పార్లమెంటు ఎన్నికలే లక్ష్యంగా మహిళా మోర్చా కార్యచరణను వివరించారు.
మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలను ఘనంగా సత్కరించి, మెమోంటోలు అందించారు. ఆయా రంగాలలో వారు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ బిజెపి గెలుపులో నారీ శక్తిని నిరూపించాలన్నారు. మహిళలు ఆర్థిక స్వాతంత్రం సాధించే దిశలో దేశంలో మోడీ పాలన సాగుతుందన్నారు. 33శాతం రిజర్వేషన్‌తో భవిష్యత్తులో మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం రాబోతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే మహిళలు ఇప్పటి నుంచి గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపుఖాయం అన్నారు. తెలంగాణలో 12 సీట్లు గెలవబోతున్నామన్నారు. మహిళలను మునుపెన్నడూ లేని విధంగా కేంద్రంలోని మోడి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.
మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించినప్పుడే దేశం పురోభివృద్ధి సాధ్యం అవుతుందని మోడి నమ్ముతున్నారన్నారు. అందుకే కేంద్రంలోని మోడి కేబినెట్‌లో 11 మంది మహిళలకు మంత్రులుగా అవకాశం కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మగవాళ్ల కంటే ఎక్కువగా మహిళలు కుటుంబ పోషణలో కష్టపడుతున్నారన్నారు. ప్రతి ఒక్క ఆడబిడ్డ చదువుకోవాలి అనే మోడి ప్రభుత్వం బేటీ పడావో భేటి బచావో కార్యక్రమం తీసుకుని వచ్చిందన్నారు. ముద్ర లోన్ ఇచ్చి డ్వాక్రా మహిళలలను ప్రోత్సహిస్తున్నది బిజెపి ప్రభుత్వం అన్నారు.
గ్రామీణ ప్రాంత మహిళల గురించి ఆలోచించి కట్టెల పొయ్యి కష్టాలు తీసుకుని వచ్చి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఇచ్చి ప్రోత్సహించింది మోడి ప్రభుత్వమే అన్నారు. దేశ అత్యున్నత పదవిలో రాష్ట్రపతిగా గిరిజన వర్గానికి చెందిన ద్రౌపతి ముర్ముకు అవకాశం ఇచ్చారంటే మోడి ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న గౌరవం ఏ మాత్రం ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు.
ఇచ్చిన మాట ప్రకారం 500 సంవత్సరాలుగా హిందువులు ఎదురు చూస్తున్న అయోధ్యలో భవ్య రామమందిరం నిర్మించిన ఘనత మోడి అన్నారు. రామరాజ్య స్థాపనలో ముందడుగు వేసిన మోడికి మహిలలు అంతా అండగా నిలవాలన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మహిళా మోర్చా నేతలు అంకిత భావంతో పనిచేసి పార్టీ గెలుపులో భాగస్వామ్యం కావాలంటూ డికె అరుణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రాంచంద్రారెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి బి-ఫామ్ అందజేత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 10:** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు హస్తం పార్టీ అభ్యర్థిగా పారిశ్రామికవేత్త మన్నె జీవన్‌రెడ్డి పేరును కాంగ్రెస్ ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగం గా ఆదివారం హైదరాబాద్‌లో టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు పార్టీ బిఫామ్‌ను అందించారు. జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలి పించుకోవాలని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను రేవంత్‌రెడ్డి కోరారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని ఆయన పేర్కొన్నారు. అనేకమంది ప్రజాప్రతి నిధులు చేసిన పనులకు బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే పార్టీలకు అతీతంగా వారు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉండాలని ముఖ్య మంత్రి వివరించారు. తనకు బీఫామ్ అందజేసిన సిఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ అభ్యర్థి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో తాను ఘన విజయం సాధిస్తామనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి కృషి చేసేందుకు తనకు అకాశం కల్పించాలని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కోరారు. సోమ వారం ఉదయం 11 గంటలకు జిల్లాకేంద్రంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు జీవన్‌రెడ్డి వెల్లడించారు.

**నేడు నామినేషన్ దాఖలు చేయనున్న బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి**

బిఆర్ఎస్ తరఫున నవీన్‌కుమార్‌రెడ్డి పోటీ చేయనున్నారు. ఆయనకు శనివారం ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బిఫామ్ అందజేశారు. నవీన్‌కుమార్‌రెడ్డి ఈనెల 11(సోమవారం) నామినేషన్ దాఖలు చేయనున్నారు.ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నామినేషన్లు సమర్పిం చడానికి ఈ నెల 11 ఆఖరి రోజు. శని,ఆదివారాలు సెలవుకావడంతో సోమవారం ఒక్కరోజే నామి నేషన్లకు అవకాశం ఉంది. 12న నామినేషన్ల పరిశీలన, 14న ఉపసంహరణకు గడువు ఉంది. ఈనెల 28న పోలింగ్ ఉండగా, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనానియమావళి అమల్లో ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు.

## యేటా 2 కోట్ల ఉద్యోగాలంటూ మోసం.. బిజెపికి ఓట్లు అడిగే హక్కులేదు

**టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీసతీష్**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే హుస్సేన్‌సాగర్‌లో వేసినట్లేనని కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపిసిసి) అధికారప్రతినిధి గౌరీసతీష్ పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పై విధంగా స్పందించారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, విదేశాలలో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి పేదల ఎకౌంట్లలో రూ.15లక్షలు వేస్తామని మోసపూరితమైన వాగ్దానాలను చేసిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓట్లు వేయవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి జాతీయ అధికారప్రతినిధిగా, ఎంపిగా కొనసాగుతున్న బండి సంజయ్ తన స్థాయిని మరిచి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మతం పేరుతో ప్రజలలో విద్వేషాలు రెచ్చగొడుతూ ఓట్లు దండుకోవాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. లౌకిక దేశంలో ప్రధానీ మోదీ మత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. బిజెపి పదేళ్ళ పాలనలో జరిగిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మెజారిటీ ఎంపి స్థానాలు గెలుపొందడం తథ్యమని, కరీంనగర్‌లో బండి సంజయ్‌కి ఓటమి తప్పదన్నారు.

## భారత జాగృతి అన్ని కమిటీలు రద్దు

**ఎమ్మెల్సీ కవిత**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 10:** భారత్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. విదేశీ,జాతీయ, రాష్ట్ర,జిల్లా,మండల, గ్రామ స్థాయిల్లో భారత్ జాగృతికి సంబంధించిన కమిటీలన్నింటినీ రద్దు చేస్తూ ఆదివారం ప్రకటన విడుదల చేశారు. కమిటీల రద్దు తక్షణం అమలులోకి వస్తుందని తెలిపారు. అయితే కమిటీల రద్దుకు సంబంధించి కారణాలు తెలియరాలేదు. గతేడాది ఆగస్టులో భారత జాగృతి సంస్థ కార్యకలాపాల కోసం వివిధ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశారు. కాగా, భారత్ జాగృతి సంస్థలోని అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు.

## 317 జిఒ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయండి

**మంత్రి దామోదర రాజనర్సింహకు బాధితుల వినతి**

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :** 317 జీవో కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు న్యాయం చేయాలని వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఉద్యోగులు మంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బాధితులు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆదివారం మంత్రి దామోదరకు ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా 317 జీవో బాధితులు రాపోలు శేఖర్, నిరీక్షణ, దీపిక, అనిత, గుగులోత్ మధు, రాథోడ్ కిరణ్, మంజుల, పల్లవి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరంకుశంగా, అసంబద్ధ నిర్ణయాలతో ఉద్యోగుల స్థానికతను గుర్తించకుండా జోనల్ వ్యవస్థను తీసుకొచ్చి తమ జీవితాలతో ఆటలాడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. 317 జీవోపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్‌గా మంత్రి దామోదరను నియమించినందుకు తమకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా బాధితులు ఆశాభావం వ్యక్తం చేశారు. 317 జీవో బాధితులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలనీ, విజ్ఞప్తి చేశారు. క్యాబినెట్ సబ్ కమిటీ తీసుకునే నిర్ణయం వల్ల రాష్ట్రంలోని ఉద్యోగులు వారి కుటుంబాలతో పాటు తమ స్థానికత, పదోన్నతులు, బదిలీలు, స్పౌజ్ కేసుల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. 317 జీవో బాధితుల విజ్ఞప్తిపై మంత్రి దామోదర స్పందిస్తూ ఉద్యోగుల సమస్యలను క్యాబినెట్ సబ్ కమిటీలో అధ్యయనం చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పున:సమీక్షించి చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉద్యోగుల పక్షాన నిలుస్తుందని ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు.

## ఇక రూ.2,500 మహిళా సాయం

**వయో నిబంధనలు తప్పనిసరి**

**వ్యయ అంచనాలు, మార్గదర్శకాలపై కసరత్తు**

**ఈ వారంలో అమలుకు సన్నాహాలు**

**నేటి మంత్రివర్గ సమావేశంలో చర్చ**

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :** ఆరు గ్యారంటీ హామీల్లో ఇప్పటికే ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్ సిలెండర్‌ను అందుబాటులోకి తెచ్చిన కాంగ్రెస్ సర్కార్ తాజాగా మరో హామీని అమలు చేసేందుకు సిద్ధమైంది. మహిళలకు నెలకు 2,500 రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా రానున్న లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే అర్హులైన మహిళలకు ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ వారంలో ఈ పథకాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించి ఈ నెల 11న జరిగే మంత్రివర్గ సమావేశంలో సైతం చర్చ జరగనుంది. ఇప్పటికే మహిళలకు ఫ్రీ బస్ జర్నీ, ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ పథకాలు కాంగ్రెస్ సర్కార్‌కు మంచి మైలేజీ వచ్చేలా చేసింది. దీంతో 2,500 రూపాయల ఆర్థిక సహాయం పథకాన్ని అమలు చేసినట్లయితే వచ్చే లోక్ సభ ఎన్నికల నాటికి రాష్ట్రంలో పురుషుల కంటే అధికంగా ఉన్న మహిళా ఓటర్ల ఆదరాభిమానాలు పొందవచ్చని భావిస్తోంది. ఈ నేపధ్యంలో ఇప్పటికే ఆర్థిక శాఖ అధికారులు ఈ పథకానికి సంబంధించి కసరత్తును యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు. ఈ పథకం అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఖజానాపై ఏ మేరకు భారం పడుతుందనేదానిపై అంచనాలు కడుతున్నారు. వివిధ పథకాల అమలుకు ఆదాయ పరిమితిని పరిగణనలోకి తీసుకుంటున్న సర్కార్ దీంతో పాటుగా, ప్రధానంగా రాష్ట్రంలోని మహిళలందరికీ కాకుండా వయోపరిమితిని ఆధారంగా చేసుకుని ఈ పథకాన్ని వర్తింప చేసే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం మహిళలు ఆసరా పెన్షన్లు అందుకుంటున్న అవి 57 సంవత్సరాల పైబడిన వృద్ధులకు మాత్రమే అమలు చేస్తోంది. అయితే అంతకన్నా తక్కువ వయసు ఉన్న మహిళలకు పెన్షన్ పొందే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఈ పథకం అమలులో 57 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి కాకుండా, ఈ లోపు వయస్సు ఉన్న వారికి అది కూడా ఎంత ఉండాలనేదాన్ని ప్రాతిపదికన తీసుకునే వీలుందని అధికారులు అంటున్నారు. ఏ ప్రాతిపదికన అమలు చేస్తే ప్రభుత్వంపై ఎంత భారం పడుతుందనేదానిపై లెక్కలు కడుతున్నారు. ఈ పథకం అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో ఎంత మంది మహిళలకు లబ్ది చేకూరుతుంది, ఖజానాపై ఎంత భారం పడుతుంది, మార్గదర్శకాలు ఎలా ఉండాలి, అర్హులను గుర్తించడంలో అనుసరించాల్సిన విధి విధానాలపై మంత్రివర్గ సమావేశంలో ప్రస్తావించనున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

## వేతన సవరణతో మరింత పెరిగిన ఉద్యోగుల బాధ్యత

**రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలి: టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్**

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :** టీఎస్ఆర్టీసీ కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పీఆర్సీ కల సాకారం కావడం చారిత్రాత్మకమని ఆ సంస్థ ఎండి విసి సజ్జన్నార్ అన్నారు. గత మూడు నెలలుగా ఆర్టీసీ ఉద్యోగుల వేతన సవరణ కోసం ఉన్నతాధికారులు ఎంతో కసరత్తు చేశారని పేర్కొన్నారు. 2017 వేతన సవరణలో భాగంగా 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించిన నేపథ్యంలో హైదరాబాద్ బస్ భవన్ నుంచి క్షేత్ర స్థాయి సిబ్బందితో సజ్జనార్ వర్చువల్‌గా ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బంది సంక్షేమానికి యాజమాన్యం పెద్ద పీట వేస్తోందనీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో పెండింగ్‌లో ఉన్న ప్రతీ అంశాన్ని సంస్థ పరిష్కరిస్తుందని చెప్పారు.
వేతన సవరణతో ఆర్టీసీ ఉద్యోగుల బాధ్యత మరింతగా పెరిగింది, ప్రజా రవాణా వ్యవస్థను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి మెరుగైన నాణ్యమైన సేవలు అందించేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. జాతీయ స్థాయిలో సంస్థకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలనీ, ప్రభుత్వం సంస్థపై పెట్టుకున్న నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని దిశానిర్దేశం చేశారు. టీఎస్ఆర్టీసీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ సిబ్బంది సంక్షేమం విషయంలో యాజమాన్యం ఏమాత్రం రాజీపడటం లేదని స్పష్టం చేశారు. గతంలో కోవిడ్ ప్రభావం, డీజిల్ భారం సంస్థపై పడింది, ఉద్యోగులకు సమయానికి వేతనాలు చెల్లించకపోవడంతో వారిలో తీవ్రమైన నిరాశ, నిస్పృహలు ఉండేవన్నారు. రుణాలిచ్చేందుకు బ్యాంకులు ముందుకు వచ్చేవి కావనీ, ఉద్యోగులలో ఉన్న నిరాశ, నిస్పృహలను తొలగిస్తే దాదాపు 50 శాతం కష్టాలను అధిగమించవచ్చని నమ్మి బ్యాంకుల సహకారంతో అక్టోబర్ 2022 నుంచి ఒక్కటో తేదీన అందేలా సంస్థ చర్యలు చేపట్టిందన్నారు. బకాయిల నుంచి బయటపడాలంటే ఇంకా రెట్టించిన సామర్థ్యంతో పనిచేయాలనీ, ఆక్యుపెన్సీ రేషియో తగ్గకుండా బస్సులను నడపాలన్నారు. ఏ ఒక్క ప్రయాణికుడు అసౌకర్యానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందనీ, యాజమాన్యం తరఫున పూర్తి సహకారం, మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా సజ్జన్నార్ స్పష్టం చేశారు.

## ఐక్యంగా బిజెపిని, ఫాసిజాన్ని ఓడిద్దాం

**టిఎస్‌డిఎఫ్ సదస్సులో వక్తల పిలుపు**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో 'బిజెపి ప్రభుత్వ ఫాసిస్టు, ప్రజావ్యతిరేక విధానాలపై' రాష్ట్ర సదస్సు ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టిఎస్‌డిఎఫ్ కన్వీనర్ ప్రొఫెస్ వినాయకరెడ్డి అధ్యక్షతన జరి గింది. టిఎస్‌డిఎఫ్ చైర్మన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) కెజి.రాం చందర్, న్యూడెమోక్రసీ జెవి. చలపతిరావు, న్యూడెమోక్రసి గోవర్ధన్, సిపిఐ నేత బాలమల్లేష్, ఎంసిపిఐ(యు) నేత గాదగోని రవి, భారత జాతియోధ్యమం కృష్ణప్రసాద్, మురహరి




రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో 'బిజెపి ప్రభుత్వ ఫాసిస్టు, ప్రజావ్యతిరేక విధానాలపై' రాష్ట్ర సదస్సు నిర్వహించిన దృశ్యం

(ఎసయుసిఐ(సి), ప్రసాదన్న(సిపిఐ(ఎంఎల్), నైనాల గోవర్ధన్(టిఎస్‌డిఎఫ్)ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో నరేంద్రమోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని అస్థిరత్వం చేస్తోందని, ఆర్థిక విధానాల్లో పూర్తిగా కార్పొరేట్ల వశం చేస్తోందని, ప్రభుత్వరంగాన్ని ప్రైవేట్‌కరిస్తుందన్నారు. బడాపెట్టుబడిదారులకు అప్పనంగా, కారుచౌకగా అప్పగిస్తున్నారని, ప్రభుత్వంలో శాశ్వత ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్ట్, క్యాజువల్, ఒప్పంద కార్మికులను, ఉద్యోగులను నియమిస్తున్నారని, చివరికి సైన్యంలో కూడా 4 సంవత్సరాల కాలపరిమితితో అగ్నిపథ్‌ను తీసుకొచ్చారన్నారు. ఒక ఎన్నికలు, ఒక చట్టం, ఒకే పన్ను, ఒకే ఆచార్య వ్యవహారాలు అంటోందని, దాంతో మైనారిటీ మతస్థులపై దాడులకు పూనుకుంటున్నదని, వారి ఆచారం, ఆహార్యంపై నిబంధనలను ప్రయోగిస్తున్నదని, వ్యతిరేకిస్తున్న వారిపై దేశద్రోహం చట్టాలను ప్రయోగిస్తోందన్నారు. 400 రోజులు ఢిల్లీ సరిహద్దుల్లో కూర్చుని మూడు చట్టాలను తిప్పికొట్టిన రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాలను తుంగలోతొక్కిందని, మళ్లీ ఉద్యమించిన రైతాంగంపైకి తూటాలు, గ్యాస్‌ను ప్రయోగిస్తోందన్నారు. ఈ రకంగా ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా మెజారిటీ వాదాన్ని గుప్పిస్తోందన్నారు. ఈ సందర్భంగా సోషలిజంపై విద్యపై ఎంఎస్‌పి చట్టంపైకి దేశ అప్పులు తదితర వాటిపై సదస్సు తీర్మాణాలను ఆమోదించింది. ఎం.హన్మేష్, విజయ, గోవర్ధన్, నయనాలలు తీర్మానాలను ప్రవేశపెట్టారు.

## రేవంత్ పక్కనే ఖమ్మం, నల్గొండ బాంబులు

**అవి ఎప్పుడు పేలతాయో తెలియదు**

**93 రోజులవుతున్నా అమలుకాని హామీలు**

**ఐదేళ్లలో ఒక్క పనిచేయని బండి సంజయ్**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 10, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఎన్నెన్నో హామీ లిచ్చిండు.. అడ్డగోలుగా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన నిజాయితీ గల మోసగాడు రేవంత్ రెడ్డని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అనేక హామీలిచ్చాడని యూత్, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీల డిక్లరేషన్, మేనిఫెస్టో, ఆరు గ్యారంటీలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాడని తెలిపారు. అధికారంలోకి వచ్చి 93 రోజులవుతున్న హామీలు ఇంకా అమలు చేయడం లేదని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి బాష, హావబావాలు అర్థం కావడం లేదని ఆయన మాత్రం ఎవడో కుర్చీ గుంజుకుంటున్నట్లు లొల్లిలొల్లీ చేస్తున్నాడని ఆరోపించారు. మెడల పేగులు వేసుకొని తిరుగుతానని అంటుండు రేవంత్ రెడ్డి బోటి కొట్టేటోడా అని కెటిఆర్ ప్రశ్నించారు. లాగుల తొండలు ఇడుస్తనంటడు సిఎం స్థాయి వ్యక్తి మాట్లాడే మాటలేనా అని విరుచుకుపడ్డారు. ఇప్పటి నుంచి రేవంత్ రెడ్డి కాదని ఆయన పేరు పొంకనాల రేవంత్ రెడ్డని పెర్కోన్నారు. ఆడబిడ్డలందరికి 2500 రూపాయలు, రైతుభరోసా, రైతులకు 500 రూపాయల బోనస్, 46 లక్షల మందికి నెలకు నాలుగు వేల రూపాయలు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏమైందని దమ్ముంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే రైతులకు ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే బోనస్ జిఒ జారీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొడుతారని ఎవరన్నారని..? మానవబాంబులు అయితామని రేవంత్ అంటున్నారని ఆయన పక్కనే నల్గొండ, ఖమ్మం బాంబులున్నాయని అవి ఎప్పుడు పేలుతాయో తెలువదని కెటిఆర్ అన్నారు. ప్రజలకు కూడ తాము కాంగ్రెస్‌ను గెలిపించి మోసపోయమని గ్రహిం చారని తెలిపారు. వంద రోజుల తరువాత ఇచ్చిన హామీలు అమలు కాకపోతే మిమ్మల్ని బొంద పెట్టేది కూడ ప్రజలేనని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి బిజెపిలో చేరుతాడని ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాదని బిజెపికి రేవంత్ రెడ్డి వత్తాసు పలుకుతున్నడని విమర్శిం చారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వ్యవహరించడం లేదని రాహుల్‌గాంధీకి వెన్నుపోటు పొడుస్తాడని రాసిపెట్టుకుండంటూ తెలిపాడు. మళ్లీ పిఎం మోడీ అవుతారని సిఎం రేవంత్‌రెడ్డి అంటున్న డంటే ప్రజలు ఆలోచించాలని కోరారు. రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల తరువాత పక్కా జంపవుతాడని తాను ఆరోపిస్తే సమాదానం రావడం లేదన్నారు. ఇలాంటి పార్టీలకు ప్రజలు ఓట్లు వేయవద్దని కోరారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ను ఐదు సంవత్సరాల పాటు ఎలా భరించారో తెలువదని ఆయన గుడిబండగా మారిండని ఆరోపించారు. ఎన్నడన్న నియోజకవర్గ ప్రజల గురించి పార్లమెంట్‌లో మాట్లా డిండా అని ప్రశ్నించారు. విద్యా, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో సాదించామని తెలిపారు. కెసిఆర్‌కు ఓటు వేయాలంటే వంద కారణాలు చెబుతానని బండి సంజయ్ ఒక్కటన్న చెబుతాడ అని కెటిఆర్ ప్రశ్నించారు. మతాన్ని అడ్డుపెట్టుకుని ఓట్ల రాజకీయం చేస్తాడని ఆరోపించారు. ఎగువమానేర్ ప్రాజెక్ట్‌లో నిత్యం నీళ్లు ఉండేవని ఇపుడు అందులో నీళ్లు లేకుండ పోయాయని అన్నారు. ఎర్రటి ఎండల్లో కూడ కాళేశ్వరంలో రోజుకు ఐదే వేల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నాయని కెసిఆర్ సిఎంగా ఉంటే ఎత్తిపోథల ద్వారా నీటిని తరలించేవారని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం మరమ్మతులు చేసి నీటిని సరఫరా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కరీంనగర్ కధనబేరి సభపై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో వినోద్ కుమార్‌కు ఓటు వేసి గెలింపించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ కధనబేరి సభకు బారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కెటిఆర్

# వేసవిలో బార్లీ నీళ్లు..

బార్లీ నీరు వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ తగ్గించడంలో సాయపడుతుంది. గట్ బాక్టీరియాను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. మన



ఆరోగ్యంలో బ్యాక్టీరియా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బార్లీ ఆధారిత ఆహారాన్ని తీసుకోవడం వల్ల బాక్టీరాయిడ్స్ అనే గట్ బ్యాక్టీరియా తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

★ రక్తపోటును అదుపులో ఉంచుతాయి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచి, టైప్ డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాపడుతుంది. మధుమేహం ఉన్నవారు తమ రక్తంలో స్థాయిలను నియంత్రించేందుకు బార్లీ వాటర్ తాగవచ్చు.

★. ఎండల ప్రభావం పడకుండా ఉండాలన్న, వడదెబ్బ తగలకుండా ఉండాలన్న ఈ నీళ్లు తాగాల్సిందే.

★ బార్లీ నీళ్లు తాగితే జీర్ణాశయం కూడా చాలా శుభ్రపడుతుంది. అజీర్తి దూరమవుతుంది.

★. పిల్లలకు బార్లీ నీళ్లు తాగిస్తే మంచి ఫలితం ఉంటుంది. మలబద్ధకం వంటి సమస్యలు దరి చేరవు.

★. గర్భిణులు రోజూ బార్లీనీళ్లు తాగితే మరీ మంచిది. కాళ్ల వాపు సమస్య వారి దరిచేరదు. రోజులో ఉదయం, సాయంత్రం బార్లీ నీళ్లు తాగితే బిడ్డ ఆరోగ్యం కూడా బాగుంటుంది. అలసట కూడా త్వరగా రాదు.

★ బరువు తగ్గాలనుకునే వారికి కూడా బార్లీ నీళ్లు బాగా ఉపయోగపడతాయి. రక్తంలో కొలెస్ట్రాల్ శాతాన్ని తగ్గిస్తాయి. దీని ద్వారా గుండె సంబంధిత వ్యాధులు దూరంగా ఉంటాయి.

★. మహిళలను తరచూ బాధించే ప్రధాన సమస్య మూత్రనాళ ఇన్ఫెక్షన్. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ఉదయాన రోజూ గ్లాసుడు బార్లీ నీళ్లు తాగితే మంచి ఫలితం ఉంటుంది. మూత్రంలో ఇన్ఫెక్షన్లు కలిగే కారకాలు, వ్యర్థాలు బయటికి పోతాయి. సూక్ష్మమైన రాళ్లు కూడా కరిగిపోతాయి.

# పెదవులు గులాబీ రేకుల్లా ..

ముఖం అందంగా ఉండాలంటే పార్లర్‌ల వద్దకే వెళ్లాల్సిన పనిలేదు. మన ఇంట్లో దొరికే వాటితోనే చక్కటి నిగారింపును సొంతం చేసుకోవచ్చు. పైగా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అందుకోసం ముఖంపై కాస్త శ్రద్ధ పెట్టి ఇంట్లో ఉంటే సహజసిద్ధమైన వాటిని అప్లై చేసి మచ్చలేని చందమామలా ఉండే ముఖాన్ని సొంతం చేసుకుండి. అందకు ఈ సింపుల్ రెమిడీస్‌ని ఫాలోకండి.

◆ రోజూ పెదవులకు కాస్తంత మీగడ రాసిన సున్నితంగా మర్దన



చేస్తే పదవులు పగడలకుండా గులాబీ రేకుల్లా మెరుస్తాయి.

◆ ముఖాన్ని రోజుకు రెండు మూడుసార్లు గోరువెచ్చటి నీటితో కడుక్కుని పొడి టబల్‌తో చక్కగా తుడిచేస్తే మొటిమల వంటివిరావు.

◆ లేత కొబ్బరిని మెత్తగా మెదిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుని, ఆరిన తర్వాత కడిగేసుకుంటూ ఉండాలి. ఇలా చేస్తుంటే ముఖం చక్కగా అందంగా కనబడుతుంది.

◆. రకరకాల షాంపూల బదులు కుంకుడు కాయ రసం లేదా సీకాయ పొడితో తలస్నానం చేయడం వల్ల చుండ్రు, కేశ సంబంధమైన సమస్యలు రాకుండా జుట్టు ఆరోగ్యంగా నిగనిలాడుతుంది.

◆. తల స్నానం పూర్తయిన తర్వాత, చివరి మగ్గు నీటిలో కొంచెం నిమ్మరసం కలిపి తలమీద పోసుకుంటే జుట్టు, చర్మ సమస్యలు రావు.

# నిరాడంబరత నింపుకొన్న సేవామూర్తి



ప్రపంచంలోనే దిగ్గజ ఐటి సంస్థ వ్యవస్థాపకుడికి భార్య ఆమె. దేశంలోనే సంపన్న మహిళల్లో ఒకరిగా ఆమె స్థానం ఎప్పటికీ పదిలమే! అయినా ఓ సామాన్య మహిళలాగే సాదాసీదాగా ఉండడానికే ఇష్టపడతారు. డబ్బు, హోదా, పలుకుబడి ఉన్నాయన్న అహంకారం, గర్వం ఇసుమంతైనా ఆమెలో కనిపించవు. అది ఎంత గొప్ప సందర్భమైనా, మహామహులు పాల్గొనే కార్యక్రమమైనా.. సంప్రదాయ చీరకట్టులో సింపుల్‌గా కనిపించడానికే ఇష్టపడతారామె.

ఇలా ఎన్నో సద్గుణాల్ని, నిలువెల్లా నిరాడంబరతను నింపుకొన్న స్నేవామూర్తి సుధామూర్తికి తాజాగా మరో ఘనత దక్కింది. భారత పార్లమెంట్‌లో ఎగువ సభ అయిన రాజ్యసభకు ఆమెకు నామినేట్ అయ్యారు. ప్రజా సేవే పరమావధిగా భావించే సుధ. సేవ, ప్రజా సేవ చేసేందుకు దీన్నో వారధిగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో మిసెస్ మూర్తి వివిధ సందర్భాల్లో తన గురించి తెలుసుకుందాం.

**ఇది నాకు డబుల్ సర్‌ప్రైజ్ !....** ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణిగానే కాకుండా.. ప్రముఖ విద్యావేత్తగా, సమాజ సేవకురాలిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు సుధామూర్తి. ప్రస్తుతం మూర్తి ట్రస్ట్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తోన్న ఆమె. ఈ వేదికగా గ్రామీణాభివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. అంతేకాదు. ఈ ఎన్జీవో వేదికగా పలు అనాథాశ్రమాల్ని నెలకొల్పిన ఆమె. కర్ణాటకలోని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్, గ్రంథాలయ వసతులు కల్పించారు. ఇలా సమాజ సేవలో తనదైన ముద్ర వేసిన మిసెస్ మూర్తిని భారత ప్రభుత్వం 2006లో పద్మశ్రీ, 2023లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది. ఇక తాజాగా రాజ్యసభకూ నామినేట్ చేసింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమెను ఎగువ సభకు నామినేట్ చేశారు. ప్రధాని ఆమె సేవల్ని కొనయాడుతూ, ఆమె పార్లమెంటరీ పదవీకాలం ఫలప్రదమవ్వాలని ఆకాంక్షించారు. మహిళా దినోత్సవం రోజున ఈ ప్రకటన రావడం నాకు డబుల్ సర్‌ప్రైజ్. చాలా ఆనందంగా ఉంది. ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిజానికి నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. నేను ఏనాడు పదవులు కోరుకోలేదు. ప్రభుత్వం నన్ను ఎందుకు ఎంపిక చేసిందో తెలియదు. అయితే, దేశానికి సేవ చేసేందుకు ఇదో కొత్త బాధ్యత అని నేను నమ్ముతున్నా.. అంటూ తన నిరాడంబరతను మరోసారి చాటుకున్నారీ సేవామూర్తి!

**సేవ వైపు అడుగులు ..** చిన్నతనం నుంచీ భగవంతుడి సేవలోనే తరించిన తనకు తన కూతురి ద్వారానే మానవ సేవే మాధవ సేవ అనే సిద్ధాంతం అవగతమైందని ఓ సందర్భంలో పంచుకున్నారు సుధ. ప్రజలకు సేవ చేయడంలో నాకు ప్రశాంతత దొరుకుతుంది. ఆ సంతృప్తి ముందు అన్నీ దిగదుడుపే అనిపిస్తుంది. నిజానికి ఈ విషయం నా కూతురే నాకు తెలయజేసింది. నీకు జీవితంవలో ఎన్నో విషయాలు తెలుసు. నువ్వెంతో అనుభవజ్ఞురాలివి అయితే అంతిమంగా నువ్వు ఏం సాధించాలనుకుంటున్నావ్? నీ జీవితానికంటూ సార్థకత ఉండాలంటే ఏం చేయానుకుంటున్నావ్? అని ఓసారి నా కూతురు నన్ను ప్రశ్నించింది. ఆ ప్రశ్నే నన్ను ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ప్రారంభించేలా చేసింది. ప్రస్తుతం ఎన్నో సేవా కార్యక్రమాల్లో తరించేలా చేస్తోంది. అంటూ సేవ వైపు తన అడుగులు పడిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటారు సుధ. 1996లో తాను స్థాపించిన ఇన్ఫోసీస్ ఫౌండేషన్ ద్వారా తన సేవా కార్యక్రమాలను రోజురోజుకీ విస్తరింపజేస్తున్నారామె. ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, పరిశుభ్రత, కళలు, సంప్రదాయం.. వంటి అంశాలను ప్రోత్సహిస్తూ.. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముందుకు సాగుతోందీ సంస్థ. ఈ సేవా కార్యనరకమాలతో పాటు విపత్తు సమయంలోనూ ప్రజలకు వివిధ రకాలుగా సేవలందిస్తోందీ ఎన్జీవో.

**అలిగా.. ఇల్లాలిగా..** పురుషుడి విజయం వెనుక మహిళ పాత్ర ఉంటుందంటారు. ఇందుకు సుధామూర్తే ప్రత్యక్ష నిదర్శనం. తన భర్త నారాయణ మూర్తి ఇన్ఫోసిస్ సంస్థ పెట్టాలన్న ఆలోచన చేసినప్పుడు ఆయనపై ఉన్న నమ్మకంతో మారు మాట్లాడకుండా ముంబయికి మకాం మార్చారామె. అంతేకాదు.. ఆ సమయంలో తన భర్త చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా తాను దాచుకున్న పదివేల రూపాయలు పెట్టుబడిగా అందించి గృహలక్ష్మి అనిపించుకున్నారు. మూడేళ్ల పాటు ఇంటి ఖర్చులు, అవసరాలన్నీ తానే చూసుకుంటానని, మీరు మాత్రం సంస్థ అభివృద్ధి పైనే పూర్తి ధ్యాస పెట్టాలంటూ ఆయనకు వెన్నుదనుననగా నిలిచారు మిసెస్ మూర్తి. 1960లో పురషాధిపత్యం ఎక్కువగా ఉన్న సమయంలోనే ఇంజినీరింగ్ విద్యనభ్యసించి చదువుపై తనకున్న మక్కువను చాటుకున్నారామె. ఇలా తన చదువును వృథా కానీయకుండా. ఇంట ఆర్థిక అవసరాల కోసం వాల్‌చంద్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌లో సీనియర్ సిస్టమ్ అనలిస్ట్‌గా ఉద్యోగంలో చేరారు. మరోవైపు ఇంటి పనుల్నీ బ్యాలన్స్ చేసుకుంటూ ముందుకు సాగారామె. అంతటితో ఆగకుండా ఇన్ఫోసిస్ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రోగ్రామర్‌గా కూడా మారారు సుధ. ఇలా భర్తకు చేదోడువాదోడుగా నిలిచే భారనయగా, ఇంటిని నడిపించే ఇల్లాలిగా.. రెండు విధాలుగా సక్సెసయ్యారు మిసెస్ మూర్తి.

**సంప్రదాయ చీరకట్టుతో..** పుట్టుకతోనే సింప్లిసిటీని పుణికిపుచ్చుకున్నారేమో అనిపిస్తుంది సుధామూరినతని చూస్తే! కాలేజీలో చదివే రోజుల నుంచే సంప్రదాయ చీరకట్టుకే విలువనిస్తూ వస్తోన్న సుధ.. నేటికీ అదే ఆహార్యాన్ని కొనసాగిస్తున్నారు. ఎంత ఎదిగినా మనం పాటించే విలువలే మనమేంటో చెబుతాయన్నట్లుగా.. తాను ప్రస్తుతం కోట్లకు పడగెత్తినా, దేశంలోనే అత్యంత సంపన్న మహిళల్లో ఒకరిగా నిలిచినా.. సాదాసీదాగా ఉండడానికే ప్రాధాన్యమిస్తారామె. ఏ సందర్భమైనా, మహామహులు పాల్గొనే వేడుకైనా చక్కటి చీరకట్టు, నుదుటన బోట్టు, మెడలో నల్లపూసలు, సిగ.. ఇలా భారతీయత తొణికి సలాడే ఆహార్యం ఆమెకు మాత్రమే సాధ్యమేమో అనిపించక మానదు!



**కాశీలో షాపింగ్‌ని వదిలేశా..** కాశీలో పుణ్యస్నానం ఆచరించి.. మనకు నచ్చిన వస్తువులు వదిలేయడం సంప్రదాయం. అలా నా విషయంలో నేను షాపింగ్‌ని వదిలేశా.. అందులోనూ ముఖ్యంగా చీరల్ని! అలా అప్పట్నుంచి ఇప్పటిదాకా చీరలు కొనలేదు. ఉన్న వాటినే రిపీట్ చేస్తుంటా.. మరీ ముఖ్యమైన వస్తువుల్ని మాత్రమే కొంటుంటా.. చీరకట్టులోనే నాకు ఎంతో సౌకర్యవంతంగా అనిపిస్తుంటుంది. అందుకే ఇతరుల మాటలు, మన గురించి వారు ఏం ఆలోచిస్తున్నారన్న విషయాల గురించి నేను పట్టించుకోను.. నాకు కంఫర్టబుల్‌గా ఉండే వాటినే ఎంచుకుంటా.. అంటూ తన సింప్లిసిటీని చాటుకుంటారు సుధ.

**365 రోజులు.. 265 సినిమాలు !** ఓ సోషల్ వర్కర్‌గా, రచయిత్రిగానే నేను మీకు తెలుసు. కానీ నా గురించి మీలో చాలామందికి తెలియని విషయం ఏంటంటే..నేనో పెద్ద సినిమా లవర్‌ని! నా హోమ్ థియేటర్ 500లకు పైగా సినిమా డివిడిలుంటాయి. సినిమా అంటే చాలామంది కథ, హీరో, హీరోయిన్.. వీటినే గమనిస్తారు. కానీ నేను అలా కాదు. వాటితో పాటు డైరెక్షన్, ఎడిటింగ్.. వంటి అన్ని కోణాల్ని పరిశీలిస్తూ సినిమాను ఎంజాయ్ చేస్తా. నిజానికి నేను సినిమా జర్నలిస్ట్ కావాల్సింది! సినిమాలంటే నాకు అంత పిచ్చి మరి ! సంవత్సరం మొత్తమ్మీద 265 సినిమాలు చూస్తా. అంటూ సినిమాలపై తనకున్న మక్కువను ఓ సందర్భంలో పంచుకున్నారామె.

**అబ్బాయిలతో మాట్లాడకూడదన్నారు...** హుబ్లీ ఇంజినీరింగ్ కాలేజీలో చదివిన మొట్టమొదటి మహిళగా గుర్తింపు పొందిన సుధ తన కళాశాల జీవితంలోని పలు ఆసక్తికర విషయాలను ఓ సందర్భంలో పంచుకున్నారు. నేను ఇంజినీరింగ్ చదవాలని నిర్ణయించుకున్నప్పుడు మా అమ్మమ్మతో పాటు ఇతర కుటుంబ సభ్యులు నా నిర్ణయాన్ని వ్యతిరేకించారు. అలా చేస్తే మా కమ్యూనిటీలో నన్నెవరూ పెళ్లిచేసు కోరని భయపెట్టారు. కానీ నేను నా నిర్ణయానికే కట్టుబడి హుబ్లీ ఇంజినీరింగ్ కాలేజీలో చేరాను. ఈ నేపథ్యంలో కేవలం నా మెరిట్ మాత్రమే చూసి నాకు సీటిచ్చిన ఆ కళాశాల ప్రిన్సిపల్ నాకు మూడు షరతులు విధించారు. అప్పుడు ఆ కళాశాలలో 599 మంది అబ్బాయిలు ఉండేవారు. నేను మాత్రమే అమ్మాయిని. నేను శారీలోనే కాలేజీకి రావాలని, క్యాంటీన్ వైపు అసలు వెల్లకూడదని, ఇక కళాశాలలోని అబ్బాయిలతో మాట్లాడకూడదని నిబంధనలు విధించారు. చీర కట్టుకోవడంలో నాకు ఎటువంటి ఇబ్బంది లేదు.కాబట్టి మొదటి షరతు ప్రకారం రోజూ నేను చీరలోనే కాలేజీకి వెళ్లేద్దాన్ని. ఇక కళాశాలలోని క్యాంటీన్ ఫుడ్ ఏ మాత్రం బాగుండదు. కాబట్టి రెండో నిబంధన ప్రకారం అటువైపు వెళ్లాల్సి అవసరమే రాలేదు. ఇక మూడోది అబ్బాయిలతో మాట్లాడడం.. కాలేజీలో చేరిన ఏడాది వరకు నేను అబ్బాయలతో మాట్లాడలేదు. కానీ నాకు ఫస్టియర్‌లో టాప్ ర్యాంక్ రావడంతో రెండో సంవత్సరం నుంచి వాళ్లే నా దగ్గరకు వచ్చి మాట్లాడేవారు అని తెలిపారు.

# ఆచితూచి అడుగేయాలి..

జీవితంలో ప్రతి దశా ప్రత్యేకమైనదే! ముఖ్యంగా 20-29 ఏళ్ల వయసులో కొన్ని కీలక సంఘటనలు జరుగుతుంటాయి. చదువు, ఉద్యోగం, వివాహం.. మరికొందరైతే పిల్లల్ని కూడా కంటుంటారు. అయితే ఇరవైల్లో ఉన్న వారు కొన్ని అంశాల్లో మాత్రం ఆచితూచి అడుగేయాలంటున్నారు నిపుణులు.



**..పొదుపు తప్పనిసరి...** ప్రస్తుతం ఇరవైల్లో ఎన్నప్పుడే చాలామందికి ఉద్యోగాలు వస్తున్నాయి. దీంతో చిన్న వయసులోనే జీవితంలో స్థిరపడుతున్నారు. అయితే కొంతమంది ఇప్పట్నుంచే డబ్బు పొదుపేంటి? కొన్నాళ్లు ఎంజాయ్ చేద్దాం. అన్న ఆలోచనతో పొదుపును పక్కన పెట్టేస్తుంటారు. ఈ నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో పలు ఇబ్బందుల ఎదుర్కోవాల్సి రావచ్చంటున్నారు నిపుణులు. అందుకే ఇరవైల్లో ఉన్నప్పుడే డబ్బు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. అప్పుడే జీవితంపై పూర్తి అవగాహన వస్తుంది. భవిష్యత్తులో ఆర్థికపరంగా ఎలాంటి సమస్యల్లేకుండా జాగ్రత్తపడచ్చు.

**ఇలాంటి స్నేహితులు !** ఉద్యోగాల పేరుతో ఇరవైల్లోనే జీవితంలో స్థిరపడే సరికి కొత్త అనుభూతి పొందుతుంటారు చాఆమంది. ఈ క్రమంలో ఆఫీస్‌లో, కెరీర్ పరంగా కొత్త వ్యక్తులు పరిచయమవుతుంటారు. వారితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఈ స్నేహాలు మనల్ని సానుకూలంగా ముందుకు నడిపించేవైతే పర్లేదు. కానీ మనల్ని తప్పుదోవ పటి ఒచేవైతే ఆదిలోనే జాగ్రత్తపడాలంటున్నారు నిపుణులు. అదేవిధంగా మీ బలాబలాలు, బలహీనతలు, మంచి చెడ్డలు.. తదితర విషయాల గురించి ఆలోచించే వారితో స్నేహబంధాన్ని ఏర్పరచుకుంటే వ్యక్తిగతంగా, కెరీర్ పరంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

**ప్రేమా? ఆకర్షణా ? ...** ఇరవైల్లోనే చాలామంది ప్రేమలో పడుతుంటారు. అది ప్రేమో, ఆకర్షణో తెలియక తప్పటడుగు వేసేవారూ లేకపోలేదు. కాబట్టి ఈ విషయంలో అవగాహన పెంచుకోవడం ముఖ్యం. అలాగే కొంతమంది ప్రేమ విషయంలో పలు సమస్యలు ఎదురైనా.. వారితోనే జీవితం కొనసాగించడానికి ఆసక్తి చూపుతుంటారు. పెళ్లయ్యాక వాళ్లే మారుతారులే అన్న ఆలోచనతో వివాహ బంధంలోకి అడుగుపెడుతుంటారు. ఇలాంటి తప్పటడుగులే వేయద్దంటున్నారు నిపుణులు. ఇలాంటి చెడు నిర్ణయాల వల్ల జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందంటున్నారు. అందుకే ఇలాంటి చేటు చేసే బంధాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఇలాంటి వాళ్లనే కాదు. వాళ్ల జ్ఞాపకాల్నీ మదిలో నుంచి తొలగిస్తే జీవితంలో పాజిటివిటీతో ముందుకెళ్లచ్చు.


**ఆసక్తికి ప్రాధాన్యం ...** కొంతమందికి ఇరవైల్లో ఉన్నప్పుడు తమకు ఆసక్తి ఉన్న రంగంలోకి అడుగు పెట్టాలా? లేక డబ్బు ఎక్కువగా సంపాదించగలిగే రంగంలోకి వెళ్లాలా? అన్న సందేహం కలుగుతుంటుంది. ఈ క్రమంలో డబ్బుకు ఓటేసేవారే ఎక్కువ మంది ఉండచ్చు. కానీ డబ్బు వస్తుంది కదా.. అని ప్రస్తుతం ఆ కెరీర్‌ని ఎంచుకున్నా.. భవిష్యత్తులో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు. చేసే ఉద్యోగంపై ఆసక్తీ తగ్గచ్చు. కాబట్టి అత్యాశకు పోకుండా, ఆర్జనతో సంబంధం లేకుండా.. ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుంటే కెరీర్‌లో దూసుకుపోవచ్చు.

# ఉంగరం బ్రేస్‌లెట్ జోడీ..






ఎన్ని నగలున్నా 'కొత్తగా ఏమున్నాయి' అని ఆలోచించే యువతరం.. ఇప్పుడు ఈ బ్రేస్‌లెట్ ఉంగరాల జోడీపై మనసు పడుతోంది. ఫ్యాన్సీవైనా, బంగారం వంటి విలువైన లోహమైనా సరే.. రెండూ ఒకేలా ఉండాలని కోరుకుంఒంది. వారిని మెప్పించేందుకు పచ్చలూ, కెంపుల, వజ్రాలను పోలి ఉండే విలువైన రాళ్లతో చేసిన ఈ ఫ్యాన్సీ నగల డిజైన్లు కూడా అలాంటివే వీటిని చూస్తే మీరూ మనసు పారేసుకుంటారు. ఓ లుక్కేయండి.













# శివకేశవులను ద్వేషిస్తే..

శివ, కేశవులు రూపంలో వేరైనా, నిజానికి అభిన్న స్వరూపులు. వారి మద్య భేదాన్ని ఎంచకూడదన్నది.



నా భక్తుడు శివుణ్ణి ద్వేషించినా.. శివభక్తుడు నన్ను ద్వేషించినా.. వారికి నరక ప్రవేశం తప్పదు. సూర్య చంద్రాదులు ఉన్నంతవరకు వారక్కడే ఉంటారన్నది విష్ణుమూర్తి వచనం. పార్వతీదేవి విష్ణువుకు సోదరి నారాయణుడే శివపార్వతుల వివాహం జరిపించాడు. మధురై నగరంలో మీనాక్షి, సందరేశ్వరుల కల్యాణాన్ని ఆ దేవదేవుడే నిర్వహించినట్లు ఆలయ శిల్పాలు తెలియజేస్తాయి. శివపూజా దురంధరుడైన నారాయణుడు ప్రదోష సమయంలో కైలాసానికి వెళ్లి శివ తాండవం చూసి ఆనందిస్తాడట. ఇక మహాశివుడి గురించి చెప్పాలంటే.. అతడు పరమోత్కృష్ట వైష్ణవోత్తముడు. ఆ ఇద్దరూ ఒకరినొకరు ధ్యానిస్తుంటారని పురాణకథనాలున్నాయి. ప్రముఖ శైవ క్షేత్రాలైన అరుణాచలం, కాంచీపురం, చిదంబరం, తిరచ్చెందూరు తదితర దేవాలయాల్లో విష్ణుమూర్తి విగ్రహాలను కూడా దర్శించవచ్చు. ఇక కాంచీపురం కుంభకోణం, తిరుచ్చిరాపల్లి, రామేశ్వరం లాంటి పుణ్యస్థలాలు శివకేశవ క్షేత్రాలుగా అలరారుతున్నాయి.

ఆధ్యాత్మికం

# ఈ సమయంలో ఫోన్ చూస్తున్నారా..

తినేటప్పుడు ఫోన్ చూస్తున్నారా.. ఈ రోజుల్లో చాలామంది తల్లులు పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తుంటారు.క్రమంగా ఈ అలవాటే వ్యసనంగా మారి, వారిలో కొన్ని రకాల మానసిక సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు నిపుణులు.



★ అదే పనిగా ఫోన్‌చూస్తుండడం వల్ల కళ్లు బలహీనంగా మారతాయి. రెటీనాపై ప్రభావం పడి, చిన్నవయసులోనే దృష్టిలోపాలు వచ్చే అవకాశం ఉంది. ఫోన్‌చూస్తూ తింటుంటేసరిగ్గా నమలకుండా తొందరగా మింగేస్తుంటారు పిల్లలు. దానివల్లఆహారం తేలిగ్గా జీర్ణమవదు. తద్వారాగ్యాస్, మలబద్ధకం, కడుపుబ్బరం వంట సమస్యలు తలెత్తుతాయి.

★. పిల్లలు ఫోన్ చూస్తూ తినడం వల్ల ప్లేట్‌లో ఏముందో కూడా అంతగా పట్టించరుకోరు. అవసరానికి మించి తింటుంటారు. దీని వల్ల ఊబకాయంవచ్చే ముప్పంది. ఎప్పుడైనా పిల్లలు ఏం తింటున్నాం. ఎంత తింటున్నా అన్న స్పృహతో తిన్నప్పుడే వారు ఆరోగ్యంగా ఎదుగుతారు. లేదంటే ఫోన్ మాయలో పడి చుట్టూ ఏం జరుగుతున్నా పట్టనట్లు ఉంటారు.ఎవరితోనూ కలవడానికి ఒప్పుకోరు. ఈ అలవాటు మంచిది కాదు. ఇదే కొనసాగితే భవిష్యత్తులోనూ ఒంటరితనాన్నే కోరుకుంటారు. అందుకే భోజనం చేసేటప్పుడు కుటుంబం మొత్తంకలిసి తినేలా చూసుకోండి.

వార్త, రాజమహేంద్రవరం, సోమవారం 11, మార్చి 2024




# ఐసిసి ర్యాంకుల్లో టీమిండియా దూకుడు

## నంబర్‌వన్ స్థానంలో భారత్

**న్యూఢిల్లీ:** యువకులతోకూడిన టీమిండియా ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్‌ను 4-1తేడాతో చిత్తుచేసింది. హైదరాబాద్ టెస్టు మినహా వైజాగ్, రాజ్‌కోట్, రాంచీ, ధర్మశాల వేదికగాజరిగిన మ్యాచ్‌ల్లో భారత్ విజయాలు నమోదుచేసింది. తాజాగా ఐసిసి ర్యాంకుల్లోకూడా భారత్ దూసుకు పోయింది. టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా అగ్రస్థానానికి చేరుకుంది. ప్రస్తుతం భారత్ 122 పాయింట్లతో టాప్ ర్యాంకులో ఉంది. ఆస్ట్రేలియా 117 పాయింట్లతో రెండోస్థానంలో ఉంది.

భారత్‌చేతిలో సిరీస్‌ను కోల్పోయి నప్పటికీ ఇంగ్లండ్ 111 పాయింట్లతో మూడోస్థానంలో ఉంది. న్యూజిలాండ్ 101 పాయింట్లతోను, దక్షిణాఫ్రికా 99 పాయింట్లతో తర్వాతస్థానాల్లో కొన సాగుతున్నాయి. ఇప్పటికే వన్డేలు, టి20ల్లో భారత్‌దే టాప్ ర్యాంక్. చప్రపం చ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలోనూ టీమిండియా 68.56 శాతం పాయింట్లతో మొదటిస్థానంలో ఉంది.

న్యూజిలాండ్60 పాయింట్లు, ఆసీస్ 59.09 పాయింట్లు ఆతర్వాత స్థానాల్లో నిలిచాయి. ఇపుడు టెస్టు రానయంక్‌తో కలిపి నాలుగింట్లోను టీమిండియా అగ్రస్థానం దక్కించుకోవడం విశేషం. వన్డేల్లో భారత్ 121 ఆస్ట్రేలియా 118, దక్షిణాఫ్రికా 110, పాకిస్థాన్ 109, న్యూజిలాండ్ 102, టాప్5లో ఉన్నాయి. టి20 ఫార్మాట్ పరంగాచూస్తే భారత్ 266, ఇంగ్లండ్ 256, ఆస్ట్రేలియా 255, న్యూజిలాండ్ 254, పాకిస్థాన్ 249 పాయింట్లతో మొదటి ఐదు ర్యాంకులను దక్కించుకున్నాయి.

# పాక్ హెడ్‌కోచ్‌గా షేన్‌వాట్సన్!




**కరాచి:** పొట్టిప్రపంచకప్ నేపథ్యంలో పాకిస్థాన్‌క్రికెట్ బోర్డు కొత్త హెడ్‌కోచ్ వేటను వేగవంతంచేసింది. తాత్కాలికంగా కాకుండా ఈసారి దీర్ఘకాలిక కోచ్‌ను నియమించేందుకు సిద్ధం అవుతోంది. కొత్త హెడ్‌కోచ్‌రేసులో ఆస్ట్రేలియా మాజీ ఆల్‌రౌండర్ షేన్‌వాట్సన్‌ను తీసుకునేందుకు పీసీబీ సంప్రదింపులు జరుపుతోంది. ఇప్పటికే పీసీబీ బృందం ఈ మాజీ క్రికెటర్‌తో చర్చలు జరిపింది. ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో క్వెట్టా గ్లాడియేట్స్‌కు వాట్సన్ కోచ్‌గా ఉన్నాడు. వాట్సన్‌తోపాటు వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ డారెన్ సమీని కూడా కోచ్‌పదవికి పోటీలో ఉన్నాడు. కెప్టెన్‌గా సక్సెస్ అయిన సమీ విండీస్‌కు రెండు టి20 ప్రపంచకప్ ట్రోఫీలు తెచ్చాడు పెషావర్ జల్మీ జట్టుకు సారథిగా కూడా కొనసాగాడు. దాంతో ఈ ఇద్దరిలో ఒకరిని హెడ్‌కోచ్‌గా నియమించేందుకు పీసీబీ ఆసక్తిచూపిస్తోంది. న్యూజిలాండ్ జట్టు వన్డే సిరీస్‌కోసం పాక్‌కు ఏప్రిల్‌లో వస్తుంది. ఆలోపే కొత్త హెడ్‌కోచ్‌ను ఖరారుచేయాలనిచూస్తోంది. వన్డే వరల్డ్‌కప్‌లో దారుణ వైఫల్యం తర్వాత పాక్ జట్టులో భారీ మార్పులుజరిగాయి కెప్టెన్‌గా బాబర్ ఆజంను తప్పించడంతోపాటు కోచ్‌లు మికీ ఆర్థర్, బ్రాడ్‌బర్న్‌లపై వేటుపడింది. తర్వాత పాక్ తాత్కాలిక కోచ్‌గా మాజీ ఆటగాడు హఫీజ్ ఎంపికయ్యాడు. కానీ కోచ్‌గా ఏమాత్రం అనుభవంలేని ఆతడి ఆధ్వర్యంలో పాకిస్థాన్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది. దాంతో పీసీబీ విదేశీ కోచ్‌లవైపు ఫోకస్‌పెంచింది.

# సౌదీ గ్రాండ్‌ప్రిక్స్‌లో దుమ్మురేపిన వెర్‌స్టాపెన్



**దుబాయి:** ఫార్ములా వన్ దిగ్గజం వరల్డ్‌ఛాంపియన్ వెర్‌స్టాపెన్ సౌదీ అరేబియన్ గ్రాండ్‌ప్రిక్స్‌లో దుమ్మురేపాడు. జెడ్డాలో జరిగిన పోరులో ఈ రెడ్‌బుల్‌డ్రైవర్ తన వేగానికి తిరుగులేదని చాటాడు. రేసింగ్‌కారును ఒరేంజ్‌లో పరుగులు పెట్టించి వరుసగా రెండో విజయం నమోదుచేసాడు. తన జట్టుకే చెందిన మరో డ్రైవర్ షెర్గియో పెరేజ్‌కంటే 13 సెకన్లముందే ఫినిషింగ్ లైన్‌చేరాడు. మరోవైపు ఫెరారి డ్రైవర్ ఓలీవర్ బీర్‌మన్ అరంగేట్రం రేసులోనే ఆకట్టుకున్నాడు. కార్లోస్‌సైన్జ్ స్థానంలో బరిలోకి దిగిన ఓలీవర్ తన సూపర్‌డ్రైవింగ్ స్కిల్స్‌తో ఆరుపాయింట్లు సాధించాడు. లాండో నోరిస్ (మెక్‌లారెన్)తో కలిసిబ్రిటన్‌జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆతడు 8వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మాజీ ఛాంపియన్ లెవిస్ హామిల్టన్ 9వ స్థానంతో నిరాశపరిచాడు.



# కెకెఆర్‌లోకి విధ్వంసకర బ్యాటర్!

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2024 సీజన్‌ప్రారంభానికి ముందు కోల్‌కత్తానైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ విధ్వంసకర ఆటగాడిని తీసుకువచ్చింది. వ్యక్తిగత కారణాలతో ఇంగ్లండ్ క్రికెటర్ జేసన్‌రాయ్ స్థానాన్ని అదే దేశానికిచెందిన ఫిల్ సాల్ట్‌తో భర్తీచేసింది. గడచిన సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఆడిన సాల్ట్‌ను కెకెఆర్‌మేనేజ్‌మెంట్ 1.5 కోట్ల రిజర్వుధరకు కొనుగోలుచేసింది. 2024 సీజన్ వేలంలో సాల్ట్ అన్‌సోల్డ్‌గా మిగిలాడు. రాబోయే సీజన్‌కు సంబంధించి కెకయోర్‌లో ఇది రెండో మార్పు. ఇంగ్లండ్ బౌలర్ గస్ ఆట్కిన్సన్ జాతీయ జట్టుకు ఆడాల్సి ఉండటంతో ఆతడు ఐపిఎల్ 2024 నుంచి తప్పుకున్నాడు. ఆతని స్థానం శ్రీలంక పేసర్ దుష్మంత చమీరాతో భర్తీచేసింది. 27 ఏళ్ల ఫిల్ సాల్ట్‌కు విధ్వంసకర ఆటగాడిగాపేరుంది. ఇంగ్లండ్ తరపున లీగ్‌క్రికెట్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సాల్ట్‌కు ఐపిఎల్‌లోనూ ఒకమోస్తరు రికార్డు ఉంది. క్యాష్ రిచ్‌లీగ్‌లో ఆతడు 09 మ్యాచ్‌లు ఆడి రెండు అర్ధశతకాలుచేసాడు. ఐపిఎల్‌లో సాల్ట్‌స్ట్రైక్‌రేట్ 163.9గా ఉంది. ఇంగ్లండ్ తరపున 19 వన్డేలు, 21 టి20లూడిన సాల్ట్ మూడు సెంచరీలు ఐదు అర్ధసెంచరీలతో 1258 పరుగులుచేసాడు. ఈ ఫార్మాట్‌లోకూడా సాల్ట్ ప్రమాదకరంగా మారే ఛాన్స్ ఉంది.

# లక్నో క్రికెటర్లకు డబ్ల్యుపిఎల్ షాక్!





**లక్నో:** ఉమన్స్ ప్రీమియర్‌లీగ్‌లో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో మూడు గెలిచి నాలుగింట్లో ఓడి ప్లేఆఫ్స్ రేసులో ఉన్న యూపి వారియర్స్‌కు భారీ షాక్ తగిలింది. ఆ జట్టులో ఉన్న స్టార్ ప్లేయర్లు సోఫీ ఎకిల్‌స్టోన్, కిరణ్ నవిగిరేలు డబ్ల్యుపిఎల్ నిబంధనలు అతిక్రమించారని వాళ్ల మ్యాచ్‌ఫీజులో కోత పడింది. డబ్ల్యుపిఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ప్రకారం నిబంధనలు ఉల్లంఘించారని ఇద్దరికి వాళ్ల మ్యాచ్‌ఫీజులో పదిశాతం కోత విధించారు. రెండురోజులక్రితంయూపివారియర్స్ ఢిల్లీ కేపిటల్స్‌తోజ రిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరూ ఆర్టికల్ 2.2లోని లెవల్‌వన్ నేరానికి పాల్పడ్డారని డబ్ల్యుపిఎల్ వెల్లడించింది. మ్యాచ్‌షమయంలో సహచర క్రికెటర్లను దూషించడం కానీ, క్రికెట్‌సామగ్రిని ధ్వంసంచేయడంకానీ ఏదైనా నేరమే. ఢిల్లీతో రెండురోజులక్రితం జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత 20 ఓ వర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోఇయ 138 పరుగులుచేసింది. ఆ తర్వాత ఢిల్లీ 19.5 ఓవర్లలో 137 పరుగులవద్దనే ఆగిపోయింది. 19వ ఓవర్‌ప్రారంభానికి ముందువరకూ 128/7గా ఉన్న ఢిల్లీ రెండు రూమ్‌లు వచ్చేసరికి 137 రన్స్‌కు ఆలౌట్ అయింది. దీనితోయూపి ఒక్కపరుగుతేడాతో విజయం సాధించింది.

# ఫైనల్స్‌కు దూసుకువెళ్లిన సాత్విక్‌చిరాగ్‌జోడీ



**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ సూర్ 750 టోర్నీ పురుషుల డబుల్స్ సెమీఫైనల్‌లో భారత జోడీ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి చిరాగ్‌శెట్టిలు ఫైనల్స్‌కు దూసుకువెళ్లి అదరగొట్టారు. ఈ క్రమంలో పారిస్‌లో జరిగిన మ్యాచ్‌లో కొరియాకు చెందిన కాంగ్‌మిన్ హ్యూక్, సెయింగ్‌ఖ జే జంటపై 21-13, 21-16 తేడాతో విజయం సాధించారు. అయితేఈ ఏడాదిలో వీరిద్దరికీ ఇది వరుసగా మూడో ఫైనల్‌కాగా ఈ టోర్నీలో ఇదిమూడోసారి కావడం విశేషం. దీనితో ఈజోడీ తమ పతకాలను ఖాయంచేసుకున్నారు. మరోవైపు ఈ టోర్నీ పురుషుల సింగిల్స్ సెమీఫైనల్‌లో భారత ఆటగాడులక్ష్యసేన్ థాయిలాండ్‌కు చెందిన కున్లావుట్ వితిద్స ర్న్‌చేతిలో ఓటమి చవిచూసాడు. గంటా 18 నిమిషాలపాటు సాగిన మ్యాచ్‌లో 20-22, 21-13, 21-11 తేడాతో లక్ష్యసేన్ ఓటమి పాలయ్యాడు.




AUTHORISED DEALERS: NORTH ANDHRA: SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.